RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 268, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, శుక్రవారం - 02 - జనవరి - 2026 , వెల రూ.5/-

నేటి శుభోదయ దినపత్రిక




గోంగూర శ్రీనివాసరావు
నేటి శుభోదయ దినపత్రిక ఎడిటర్
9696571571

## ఇది మంచిది కాదు

పారిశ్రామిక అవసరాలకు వెండి చాలా కీలకమని వ్యాఖ్య

ఈ ఏడాది ఏకంగా 158 శాతం మేర పెరిగిన వెండి ధరలు

స్పెక్యులేటివ్ ట్రేడింగ్, పెరిగిన డిమాండ్ వల్లే ధరల పెరుగుదల



ప్రపంచ మార్కెట్లలో వెండి ధరలు రికార్డు స్థాయిలో పరుగులు పెట్టడంపై టెస్లా, స్పేస్ఎక్స్ సీఈఓ ఎలాన్ మస్క్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పారిశ్రామిక అవసరాలకు మిగతా 2లో

## నూర్ ఖాన్ బేస్‌పై భారత్ దాడులను బహిరంగంగా అంగీకరించిన పాక్

మే నెలలో ఆపరేషన్ సిందూర్ పేరుతో పాక్ పై భారత్ దాడులు

భారత్ 80కి పైగా డ్రోన్లను ప్రయోగించిందన్న పాక్ ఉప ప్రధాని ఇషాక్ దార్

నూర్ ఖాన్ వైమానిక స్థావరాన్ని ఒక డ్రోన్ తాకిందని వెల్లడి



ఈ ఏడాది మే నెలలో పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన సైనిక చర్యలు పాక్ సైన్యాన్ని తీవ్రంగా కుదిపేశాయని ఇప్పుడు స్పష్టమవుతోంది. మిగతా 2లో

## యుద్ధాన్ని ప్రస్తుత సరిహద్దుల వద్ద నిలిపివేయాలన్నది కొత్త ప్రణాళిక

శాంతికి చేరువయ్యాం.. ఉక్రెయిన్ యుద్ధం ముగింపుపై ట్రంప్ కీలక ప్రకటన

జెలెన్ స్కీతో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక భేటీ

డాన్‌బాస్ ప్రాంత భవిష్యత్తుపైనే ప్రధానంగా ప్రతిష్ఠంభన

భూభాగాల అప్పగింతపై ప్రజాభిప్రాయ సేకరణకు జెలెన్ స్కీ సుముఖత



రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించే దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. శాంతి చర్చలు మునుపెన్నడూ లేనంతగా పురోగమించాయని, త్వరలోనే ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. మిగతా 2లో

## బంగ్లాదేశ్‌లో మైనారిటీల రక్షణ ముఖ్యం



- మైనార్టీల భద్రత అత్యంత కీలకమన్న ఒవైసీ
- భారత్- బంగ్లా మధ్య సానుకూల చర్చలకు కేంద్రం తీసుకుంటున్న చర్యలకు మద్దతిస్తామని వ్యాఖ్య
- సెక్యులర్, జాతీయవాద పునాదులపై బంగ్లాదేశ్ ఏర్పడిందన్న ఒవైసీ

బంగ్లాదేశ్‌లో దీపు చంద్ర దాస్, అమృత్ మండల్‌పై జరిగిన దాడులను ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా ఖండించారు. భారత్-బంగ్లాదేశ్ మధ్య సంబంధాలు బలంగా ఉండాలని కోరుకుంటూ, మైనారిటీల రక్షణ కోసం భారత ప్రభుత్వం తీసుకునే చర్యలకు తాము మద్దతు ఇస్తామని ప్రకటించారు. బంగ్లాదేశ్ రాజ్యాంగ విరుద్ధంగా అక్కడ హింస జరుగుతోందని, మహమ్మద్ యూనస్ మిగతా 2లో

# మిడిల్ ఈస్ట్ దేశాల్లో అయితే వీళ్లిద్దరినీ రాళ్లతో కొట్టి చంపుతారు

- ★ రాజకీయ ప్రయోజనాల కోసమే కేసీఆర్ జలవివాదాన్ని రెచ్చగొడుతున్నారన్న రేవంత్
- ★ గత ప్రభుత్వం తెలంగాణకు 34 శాతం వాటాకే అంగీకరించి అన్యాయం చేసిందని ఆరోపణ
- ★ కేసీఆర్, హరీశ్‌ల సంతకాలు తెలంగాణ పాలిట మరణ శాసనం అన్న రేవంత్
- ★ 'నీళ్లు-నిజాలు' పేరుతో ప్రజాభవన్‌లో కాంగ్రెస్ నేతలకు అవగాహన కార్యక్రమం
- ★ జలవివాదాల అంశంపై కాంగ్రెస్ ముఖ్య నేతలతో సీఎం ఉన్నత స్థాయి సమావేశం



హైదరాబాద్: తెలంగాణ నీటి హక్కుల విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన వైఖరిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాజకీయ ఉనికిని కాపాడుకోవడం కోసమే మాజీ సీఎం కేసీఆర్ ఇప్పుడు జల వివాదాలను మళ్లీ తెరపైకి తెచ్చి, రెండు రాష్ట్రాల మధ్య భావోద్వేగాలను రెచ్చగొడుతున్నారని ఆయన తీవ్రంగా ఆరోపించారు. గురువారం ప్రజాభవన్‌లో ప్రభుత్వం నిర్వహించిన 'నీళ్లు-నిజాలు' కార్యక్రమంలో భాగంగా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఏర్పాటు చేసిన అవగాహన మిగతా 2లో



## నన్ను అంటే పడతా.. కానీ మా నాన్నను అంటే ఊరుకునేది లేదు

నేను ఆంధ్రాలో చదువుకుంటే తప్పు.. నీవు అల్లుడిని తెచ్చుకుంటే తప్పు కాదా.

కాలంతో పోటీపడి మరీ కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారని కేటీఆర్ తెలిపారు.

కాళేశ్వరంలో రంధ్రాన్వేషణ చేస్తే రాష్ట్రానికి నష్టమని అన్నారు. రాజకీయంగా తమకేమీ నష్టం రాదని స్పష్టం చేశారు.

45 టీఎంసీలకు ఒప్పుకుంటే పాలమూరు

కాలంతో పోటీపడి మరీ కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారని కేటీఆర్ తెలిపారు. కాళేశ్వరంలో రంధ్రాన్వేషణ చేస్తే రాష్ట్రానికి నష్టమని అన్నారు. రాజకీయంగా తమకేమీ నష్టం రాదని స్పష్టం చేశారు. నీళ్లు తీసుకొచ్చింది ఎవరో ప్రజలకు తెలుసనని అన్నారు. మిగతా 2లో

## 2025లో ఏపీ ప్రస్థానంపై జాతీయ మీడియాలో ప్రత్యేక కథనం

### తిరిగి ప్రారంభమైన అమరావతి రాజధాని నిర్మాణ పనులు

ఏపీలో కూటమి ప్రభుత్వ పాలన

విశాఖలో గూగుల్ భారీ డేటా సెంటర్ ఏర్పాటు ప్రకటన

రాష్ట్రానికి లక్షల కోట్ల రూపాయల పెట్టుబడుల ఆకర్షణ

ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ దిశగా ప్రభుత్వ ప్రణాళికలు

'సూపర్ సిక్స్' హామీల అమలుతో పరుగులు తీస్తున్న సంక్షేమం




అమరావతి: 2025 సంవత్సరం ఆంధ్రప్రదేశ్‌కు ఒక కొత్త అధ్యాయాన్ని లిఖించింది. రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం... అమరావతి రాజధాని నిర్మాణ పనులను పునఃప్రారంభించడం, భారీ పెట్టుబడులను ఆకర్షించడం, ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ దిశగా ప్రయాణం వంటి కీలక పరిణామాలకు ఈ ఏడాది సాక్ష్యంగా నిలిచింది. ఎన్నికల హామీకి అనుగుణంగా మిగతా 2లో

## త్వరలోనే భారత్ నుంచి మలేరియాను పూర్తిగా తొలగిస్తాం




ప్రజలు కోరింది ఇవ్వకుంటే ఓట్లెలా వేస్తారు?

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి అమిత్ షా ప్రశ్న

అహ్మదాబాద్: కేంద్ర హోం మంత్రి అమిత్ షా కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీని ఉద్దేశిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజలకు కావాల్సింది ఇవ్వలేనప్పుడు ఓట్లెలా వేస్తారని రాహుల్‌ను ప్రశ్నించారు. ఇంత చిన్న లాజిక్‌ను రాహుల్‌కు అర్థమయ్యేలా చెప్పడం తనవల్ల మిగతా 2లో

## ఆ విషయం నేను చాలా సీరియస్‌గా తీసుకుంటున్నా

### పేద రైతులకు అన్యాయం జరిగితే సహించేది లేదు

తెలంగాణ రాష్ట్రంలోని ట్రిబుల్ ఆర్ సర్వే అలైన్మెంట్ మార్చడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లోని పేద రైతులకు తీరని అన్యాయం జరుగుతుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు.

జనం బాట కార్యక్రమంలో భాగంగా తలకొండపల్లి మండలంలోని జంగారెడ్డిపల్లి గ్రామాన్ని సందర్శించి రైతులతో పాటు మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ తో మాట్లాడారు.



తెలంగాణ రాష్ట్రంలోని ట్రిబుల్ ఆర్ సర్వే అలైన్మెంట్ మార్చడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లోని మిగతా 2లో

## పల్లెపండగ 2.0లో అభివృద్ధి పనులకు రూ. 6,700 కోట్లు



గ్రామాల్లో 8వేల కిలోమీటర్ల రహదారులు

25వేల మినీ గోకులాలు, 58 కిలోమీటర్ల మ్యాజిక్ డ్రెయిన్లు

రూ.1,005 కోట్లతో గిరిజన గ్రామాలకు రహదారులు

ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ వెల్లడి

అమరావతి: పల్లెపండగ 1.0 ద్వారా గ్రామాల్లో 4,300 కిలోమీటర్ల రహదారుల పనులు పూర్తిచేశామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. 22,500 మినీ గోకులాలు, 15 వేలకు పైగా నీటితొట్లెలు, లక్షకు పైగా నీటికుంటల పనులు చేపట్టామని ఆయన వివరించారు. పల్లెపండగ 2.0లో రూ.6,700 కోట్లతో 53,382 అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. 8వేల కిలోమీటర్ల మేర రోడ్లు, మరో 25వేల మినీ గోకులాలు, 58 కిలోమీటర్ల మ్యాజిక్ డ్రెయిన్లు నిర్మించనున్నామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. సాస్కీ పథకం ద్వారా కేంద్రప్రభుత్వం రూ.2వేల కోట్ల నిధులు సమకూర్చిందని గురువారం ఒక ప్రకటనలో ఆయన వివరించారు. "పీఎం జన్‌మన్, ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో పాటు

# ప్రాజెక్టులపై సీఎం దృష్టి

### ఈ నెలలోనే పోలవరం, వెలిగొండతో పాటు ఉత్తరాంధ్రకు చంద్రబాబు

### నీటివిధానం ముసాయిదా విడుదలకు ఏర్పాట్లు

### సిద్ధమవుతున్న జలవనరులశాఖ

పోలవరం, వెలిగొండ ప్రాజెక్టులతో పాటు ఉత్తరాంధ్ర ప్రాజెక్టులనూ క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారు. గడువులోగా ప్రాజెక్టుల నిర్మాణం పూర్తిచేయడంపై సమీక్షిస్తారు



అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నెలలో సాగునీటి ప్రాజెక్టుల బాట పట్టబోతున్నారు. పోలవరం, వెలిగొండ ప్రాజెక్టులతో పాటు ఉత్తరాంధ్ర ప్రాజెక్టులనూ క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారు. గడువులోగా ప్రాజెక్టుల నిర్మాణం పూర్తిచేయడంపై సమీక్షిస్తారు. మిగతా 2లో



## ఆపరేషన్ సిందూర్ తో డీఆర్డీవో ఆయుధాల సత్తా ఏంటో అందరికీ తెలిసింది: రాజ్ నాథ్ సింగ్

- డీఆర్డీవో 68వ ఆవిరావే దినోత్సవంలో పాల్గొన్న రాజ్‌నాథ్ సింగ్
- ఆపరేషన్ సిందూర్‌లో డీఆర్డీవో ఆయుధ వ్యవస్థలది కీలక పాత్ర అని ప్రశంస
- 'సుదర్శన చక్ర' రూపకల్పన బాధ్యత డీఆర్డీవోదేనని వెల్లడి
- రక్షణ రంగంలో ఆత్మనిర్భర్ భారత్‌ను సంస్థ బలోపేతం చేస్తోందని వ్యాఖ్య
- ప్రైవేట్ రంగ భాగస్వామ్యాన్ని మరింత ప్రోత్సహించాలని సూచన

## నూర్ ఖాన్ బేస్‌పై భారత్ దాడులను బహిరంగంగా అంగీకరించిన పాక్

ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తున్న శిబిరాలే లక్ష్యంగా ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత్ చేపట్టిన దాడులు పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్ర నెట్‌వర్క్‌ను భారత్ ధ్వంసం చేసింది.ఈ ఆపరేషన్‌కు సంబంధించిన ఒక కీలక అంశాన్ని పాకిస్థాన్ ప్రభుత్వం తాజాగా అధికారికంగా అంగీకరించడం అంతర్జాతీయంగా చర్చనీయాంశంగా మారింది. భారత దళాలు తమ నూర్ ఖాన్ వైమానిక స్థావరంపై డ్రోన్ దాడులు చేశాయని, ఆ దాడిలో స్థావరం దెబ్బతిన్నదని పాక్ స్వయంగా ఒప్పుకుంది. ఆ దేశ ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ ఈ విషయాన్ని వెల్లడించారు.36 గంటల వ్యవధిలో భారత్ దాదాపు 80కి పైగా డ్రోన్లను ప్రయోగించిందని ఆయన వెల్లడించారు. వాటిలో 79 డ్రోన్లను తమ రక్షణ వ్యవస్థలు అడ్డుకున్నప్పటికీ, ఒక డ్రోన్ మాత్రం నూర్ ఖాన్ వైమానిక స్థావరాన్ని తాకిందని తెలిపారు. ఆ దాడిలో సైనిక స్థావరానికి నష్టం వాటిల్లడంతో పాటు, అక్కడి సిబ్బందికి గాయాలు కూడా అయ్యాయని ఆయన అంగీకరించారు. భారత్ డ్రోన్ టెక్నాలజీ వినియోగం ఎంత ప్రభావవంతంగా ఉందో ఈ అంగీకారంతో మరోసారి రుజువైందని నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు.రావల్పిండి సమీపంలోని చక్లాలా ప్రాంతంలో ఉన్న నూర్ ఖాన్ వైమానిక స్థావరం పాకిస్థాన్‌కు వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైనది. ఇది పాక్ సైనిక ప్రధాన కార్యాలయానికి, రాజధాని ఇస్లామాబాద్‌కు అతి సమీపంలో ఉంది. అలాంటి కీలక స్థావరాన్ని భారత్ లక్ష్యంగా చేసుకోవడం పాక్ భద్రతా వ్యవస్థలపై గట్టి ప్రభావం చూపిందని భావిస్తున్నారు.మొత్తానికి, పాక్ అధికారికంగా చేసిన ఈ ప్రకటన 'ఆపరేషన్ సిందూర్' విజయాన్ని మరోసారి ప్రపంచానికి చాటిచెప్పినట్లయింది. ఉగ్రవాదానికి గట్టి సందేశం ఇవ్వడంలో భారత్ ఏమాత్రం వెనుకడుగు వేయదన్న విషయాన్ని ఈ దాడులు స్పష్టంగా నిరూపించాయని రక్షణ రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## యుద్ధాన్ని ప్రస్తుత సరిహద్దుల వద్ద నిలిపివేయాలన్నది కొత్త ప్రణాళిక

ఫ్లోరిడాలోని తన మార్-ఎ-లాగో నివాసంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్ స్కీతో జరిగిన సమావేశం అనంతరం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు."మేం చాలా బాగా చర్చించుకున్నాం. దాదాపు అన్ని అంశాలపై మాట్లాడుకున్నాం. ఇరు పక్షాలు శాంతికి ఎంతో దగ్గరగా ఉన్నాయి. యుద్ధం ముగియాలని అందరూ కోరుకుంటున్నారు" అని ట్రంప్ విలేకరులకు తెలిపారు. జెలెన్ స్కీతో సమావేశానికి ముందు, తర్వాత రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో కూడా ట్రంప్ ఫోన్‌లో మాట్లాడటం గమనార్హం.ప్రస్తుతం తూర్పు డాన్‌బాస్ ప్రాంతంలో యుద్ధాన్ని ఉన్న సరిహద్దుల వద్ద నిలిపివేసి, అక్కడ సైనిక రహిత జోన్‌ను ఏర్పాటు చేయాలన్నది తాజా ప్రణాళిక. అయితే, డాన్‌బాస్ ప్రాంత భవిష్యత్తుపైనే ప్రధానంగా ప్రతిష్టంభన కొనసాగుతోంది. ఇది చాలా కఠినమైన సమస్య అయినా, త్వరలోనే పరిష్కారం లభిస్తుందని ట్రంప్ ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ ప్రణాళికకు 90 శాతం అంగీకారం కుదిరిందని జెలెన్ స్కీ తెలిపారు. భూభాగాల విషయంలో ఉక్రెయిన్ ప్రజల అభిప్రాయం మేరకు ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా తుది నిర్ణయం తీసుకుంటామని ఆయన సంకేతాలు ఇచ్చారు.అయితే, ఈ చర్చలపై రష్యా మాత్రం భిన్నంగా స్పందించింది. డాన్‌బాస్ నుంచి ఉక్రెయిన్ దళాలు వెంటనే వైదొలగాలని డిమాండ్ చేసింది. శాంతికి యూరప్ దేశాలే అడ్డంకిగా ఉన్నాయని ఆరోపించింది. శాంతియుతంగా సమస్య పరిష్కారం కాకపోతే, సైనిక చర్య ద్వారానే ముందుకు వెళతామని పుతిన్ హెచ్చరించారు. ట్రంప్, జెలెన్ స్కీ మధ్య చర్చలు ఆశాజనకంగా ఉన్నప్పటికీ, రష్యా కఠిన వైఖరి కారణంగా శాంతి ఒప్పందం ఎంతవరకు కార్యరూపం దాలుస్తుందనేది రాబోయే కొద్ది వారాల్లో తేలిపోనుంది.

# బంగ్లాదేశ్‌లో మైనారిటీల రక్షణ ముఖ్యం

నేతృత్వంలోని ప్రభుత్వం మైనారిటీలందరినీ రక్షించాలని ఆయన కోరారు. బంగ్లాదేశ్‌లో స్థిరత్వం ఉండటం భారతదేశానికి, ముఖ్యంగా ఈశాన్య రాష్ట్రాల భద్రతకు అత్యంత కీలకమని, అక్కడ ఐఎస్ఐ , చైనా వంటి శక్తులు చురుగ్గా ఉన్నాయని ఒవైసీ హెచ్చరించారు.అదే సమయంలో, భారతదేశంలో పెరుగుతున్న మూక దాడుల పట్ల ఒవైసీ ఆందోళన వ్యక్తం చేశారు. డిసెంబర్ 24న ఒడిశాలోని సంబల్‌పూర్‌లో పశ్చిమ బెంగాల్‌కు చెందిన కార్మికుడిని కొట్టి చంపడం, ఉత్తరాఖండ్‌లో ఎంబా చదువుతున్న గిరిజన విద్యార్థి ఏంజెల్ చక్మా పై దాడి వంటి ఘటనలను ఆయన ప్రస్తావించారు. చట్టబద్ధమైన పాలన దెబ్బతిని, మెజారిటీ రాజకీయాలు పెచ్చరిల్లినప్పుడు ఇలాంటి అమానవీయ ఘటనలు జరుగుతాయని ఆయన విమర్శించారు. పొరుగు దేశాల్లో మైనారిటీల గురించి మాట్లాడుతున్న మనం, మన దేశంలో జరుగుతున్న ఇలాంటి దాడులను కూడా ఖండించి, అరికట్టాల్సిన బాధ్యత ఉందని ఒవైసీ స్పష్టం చేశారు.బంగ్లాదేశ్‌లో పరిస్థితులు నానాటికీ క్షీణిస్తున్న సంగతి తెలిసిందే. హింసాత్మక ఘటనలతో ఆ దేశం అట్టుడుకుతోంది. ఈ పరిణామాలపై ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఆందోళన వ్యక్తం చేశారు. మైనారిటీల భద్రత, ప్రాంతీయ శాంతి నిలకడగా ఉండటం అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు. బంగ్లాదేశ్‌లో దీపు చంద్ర దాస్, అమృత్ మండల్ హత్యలు అత్యంత దురదృష్టకరమని పేర్కొన్న ఒవైసీ, ఈ ఘటనలను ఎంఐఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు.

## నన్ను అంటే పడతా..
## కానీ మా నాన్నను అంటే ఊరుకునేది లేదు

45 టీఎంసీలకు ఒప్పుకుంటే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు నష్టం చేసినట్లే అని స్పష్టం చేశారు. 299 టీఎంసీలకు ఒప్పుకుంంది అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వమేనని గుర్తుచేశారు. దానిపైనే తమ ప్రభుత్వం మరిన్ని కేటాయింపు అడిగిందని తెలిపారు. పాలమూరు ప్రాజెక్టును సీఎం రేవంత్ రెడ్డి కావాలనే పండబెట్టించడని మండిపడ్డారు. పాలమూరు ప్రాజెక్టు కడితే కేసీఆర్‌కు పేరు వస్తుంది.. అప్పుడు ఆయన బాస్ చంద్రబాబుకు కోపం వస్తుందని అన్నారు. కృష్ణా నది నుంచి నీళ్లు తీసుకుంటే బాబుకు కోపం వస్తుందని అన్నారు. అందుకే ప్రాజెక్టును పండబెటబ్టి.. కాల్వలు కూడా తవ్వడం లేదని విమర్శించారు.రేవంత్ రెడ్డి అవినీతి అక్రమాలను ఆపినందుకే బూతులు మాట్లాడుతున్నాడని కేటీఆర్ తెలిపారు. నన్ను అంటే రెస్పాండ్ కాను.. కానీ మా నాన్నను అంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి బూతులకు నేను రెస్పాండ్ అవుతుంటే.. అతనిలా దిగజారవద్దని చెబుతున్నారని పేర్కొన్నారు. నీళ్ల గురించి అడిగితే నికృష్టపు మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ ప్రెస్‌మీట్‌కే అల్లాడిపోతున్నారని.. అలాంటిది కేసీఆర్‌ను అసెంబ్లీకి రమ్మని డిమాండ్ చేస్తున్నారని వ్యాఖ్యానించారు. నీళ్ల సబ్జెక్టు చదివితే రాదని.. రాష్ట్రంపై ప్రేమ ఉంటే వస్తుందని చెప్పారు. పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గొప్ప ఫలితాలు వచ్చాయని తెలిపారు.కృష్ణానది ఏ బేసిన్, ఎక్కడ ఉన్నదని ముఖ్యమంత్రి అడిగాడని కేటీఆర్ తెలిపారు. భాక్రనంగల్ ఏ రాష్ట్రంలో ఉన్నదో కూడా ఈ ముఖ్యమంత్రికి తెల్వదని ఎద్దేవా చేశారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును అడ్డుకున్న వ్యక్తి ఇవాళ నీటిపారుదల శాఖ సలహాదారుడిగా ఉన్నాడని మండిపడ్డారు. వీళ్లు ఇప్పుడు అసెంబ్లీలో నీటిపారుదల శాఖపై చర్చ అంటున్నారని అన్నారు.

## పల్లెపండగ 2.0లో అభివృద్ధి
# పనులకు రూ. 6,700 కోట్లు

రాష్ట్రప్రభుత్వ సహకారంతో 635 గిరిజన గ్రామాలను అనుసంధానిస్తూ రూ.1,005 కోట్లతో 1,069 కిలోమీటర్ల రహదారుల నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. అడవితల్లి బాటతో కొండలపై ఉన్న గిరిజన గ్రామాలకు రోడ్లు వచ్చాయి. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన జలజీవన్ మిషన్ కార్యక్రమం ద్వారా చిత్తూరు, ప్రకాశం, పల్నాడు, ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల్లో రూ.7,910 కోట్లతో ఐదు ప్రాజెక్టుల పనులు చేపట్టాం. 2027 నాటికి వీటిని పూర్తిచేయాలన్నది లక్ష్యం. వచ్చే 30 ఏళ్లలో 1.20 కోట్ల మందికి దాహార్తి తీర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. జలజీవన్ మిషన్‌కు పొట్టి శ్రీరాములు పేరిట అమరజీవి జలధారగా నామకరణం చేశాం' అని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. 'ఏడు జిల్లాల్లో ఉన్న 28 స్వఛ్ఛరథాల సంఖ్యను మరింత పెంచనున్నాం. వీటిద్వారా ఇప్పటివరకు 2 లక్షల కిలోలకు పైగా పొడివ్యర్థాలు సేకరించాం. గతంలో ఎన్నడూ లేని విధంగా పంచాయతీలకు స్వయం ప్రతిపత్తితో పాటు పదివేల మంది ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాం. 77 డీడీవో కార్యాలయాలు ప్రారంభించాం. రికార్డుస్థాయిలో ఉద్యోగులు, ప్రజాప్రతినిధులకు శిక్షణ ఇప్పించి దేశంలో నంబర్ వన్ స్థానంలో నిలిచాం. గ్రామీణాభివృద్ధి, అటవీ, పర్యాటక, దేవాదాయశాఖల సమన్వయంతో ఎకో, టెంపుల్ టూరిజం అభివృద్ధికి చర్యలు చేపడుతున్నాం. తెలంగాణలోని కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధిలో భాగంగా తితిదే సహకారంతో రూ.35.19 కోట్లతో దీక్షవిరమణ మండపం, 96 గదుల సత్రం నిర్మాణాలకు ఈ నెల 3న శంకుస్థాపన చేయనున్నాం' అని పవన్‌కల్యాణ్ వివరించారు. 'చిత్తూరు, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో ఏనుగుల బెడదను అరికట్టేందుకు తీసుకొచ్చిన కుంకీ ఏనుగులకు రాష్ట్ర పరిస్థితులకు తగిన విధంగా శిక్షణ ఇప్పించడంతో పాటు కృత్రిమమేధతో ఆధునిక సాంకేతిక వ్యవస్థను అటవీశాఖకు పరిచయం చేశాం. వన మహోత్సవంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాం. తీరప్రాంత సంరక్షణకు 'గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఏపీ'కి శ్రీకారం చుట్టాం. 33%గా ఉన్న గ్రీన్‌కవర్‌ని 2047 నాటికి 50%కి పెంచాలని లక్ష్యంగా నిర?యించాం. ఎర్రచందనం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయడంతో పాటు రాష్ట్రం నుంచి అక్రమంగా తరలిపోయిన ఎర్రచందనాన్ని వెనక్కి తెస్తాం. మానవ, వన్యప్రాణి సంఘర్షణను నిలువరించడం, గాయపడిన అటవీ జంతువుల సంరక్షణ, చికిత్స లక్ష్యంగా హనుమాన్ ఫౌండేషన్ ప్రారంభించాం. అటవీ అమరవీరుల కుటుంబాల సంక్షేమనిధికి రూ.5కోట్లు ప్రభుత్వం జమచేసింది. అటవీ సిబ్బందిపై దాడులకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నాం' అని ఉప ముఖ్యమంత్రి వివరించారు.

# ఇది మంచిది కాదు

వెండి చాలా కీలకమైందని, అయితే ఈ స్థాయిలో ధరలు పెరగడం మంచిది కాదని ఆయన హెచ్చరించారు. "ఇది మంచిది కాదు. అనేక పారిశ్రామిక ప్రక్రియలకు వెండి అవసరం" అని ఆయన తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' లో పోస్ట్ చేశారు.ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) తయారీలో వెండిని ఎక్కువగా వినియోగిస్తారు. టెస్లా అధినేత అయిన మస్క్ ఆందోళన వెనుక ఇదే ప్రధాన కారణంగా కనిపిస్తోంది. సోమవారం అంతర్జాతీయ మార్కెట్లో వెండి ధర ఔన్సుకు 79 డాలర్ల వద్ద ట్రేడ్ అయింది. అంతకుముందు స్పాట్ మార్కెట్లో ఏకంగా 84 డాలర్ల రికార్డు స్థాయిని తాకి, లాభాల స్వీకరణ కారణంగా 8 శాతం మేర పడిపోయింది. అయినప్పటికీ ఈ ఏడాదిలో ఇప్పటివరకు వెండి సుమారు 158 శాతం పెరిగింది.పారిశ్రామిక డిమాండ్ విపరీతంగా పెరగడం, సరఫరాలో కొరత, స్పెక్యులేటివ్ పెట్టుబడులు వెండి ధరల పెరుగుదలకు ప్రధాన కారణాలని విశ్లేషకులు చెబుతున్నారు. సోలార్ ప్యానెళ్లు, ఎలక్ట్రిక్ వాహనాలు, డేటా సెంటర్లలో వెండి వాడకం పెరగడంతో నిల్వలు తగ్గుతున్నాయి. మస్క్ ఆందోళనపై సోషల్ మీడియాలో మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది. "ఎలాన్ మస్క్ కూడా ఆందోళన చెందుతున్నారంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు" అని ఒక యూజర్ వ్యాఖ్యానించారు.ఇక, భారత మార్కెట్లోనూ వెండి ధరలు పరుగులు పెడుతున్నాయి. ఎంసీఎక్స్ లో మార్చి సిల్వర్ ఫ్యూచర్స్ కిలోకు రూ. 2,49,282 వద్ద ట్రేడ్ అవుతోంది.

# మిడిల్ ఈస్ట్ దేశాల్లో అయితే వీళ్లిద్దరినీ రాళ్లతో కొట్టి చంపుతారు



సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

కేసీఆర్ ఒక్క సంతకం.. తెలంగాణకు శాపం

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమానికి ప్రధాన పునాది అయిన 'నీళ్లు, నిధులు, నియామకాలు' అనే నినాదాన్ని కేసీఆర్ తన పదేళ్ల పాలనలో పూర్తిగా విస్మరించారని విమర్శించారు. ముఖ్యంగా కృష్ణా జలాల పంపిణీ విషయంలో కేసీఆర్ తీసుకున్న నిర?యం తెలంగాణకు 'మరణశాసనం' రాసిందని ఆవేదన వ్యక్తం చేశారు. "ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన 811 టీఎంసీల కృషా? జలాల్లో, కేవలం 299 టీఎంసీలు మాత్రమే తెలంగాణకు చాలంటూ కేసీఆర్ సంతకం చేశారు. దీనివల్ల ఏపీకి 512 టీఎంసీలు దక్కాయి. ఇది తెలంగాణ రైతుల ప్రయోజనాలను దెబ్బతీయడమే. వాస్తవానికి నదీ పరివాహక ప్రాంతం ప్రకారం తెలంగాణకు 71 శాతం వాటా దక్కాలి. కానీ కేసీఆర్ కేవలం 34 శాతానికి అంగీకరించి రాష్ట్రానికి తీరని అన్యాయం చేశారు" అని రేవంత్ రెడ్డి గణాంకాలతో వివరించారు. "ఆనాడు ముఖ్యమంత్రిగా కేసీఆర్, నీటిపారుదల శాఖ మంత్రిగా హరీశ్ రావు పెట్టిన సంతకాలే తెలంగాణ పాలిట మరణ శాసనంగా మారాయి" అని రేవంత్ రెడ్డి ఘాటుగా వ్యాఖ్యానించారు. జూరాల ప్రాజెక్టు విషయంలో వీళ్లిద్దరినీ ఉరి తీసినా తప్పులేదు... ఇలాంటి వాళ్లను మిడిల్ ఈస్ట్ దేశాల్లో అయితే రాళ్లతో కొట్టి చంపుతారని వ్యాఖ్యానించారు.

రాజకీయ మనుగడ కోసమే కొత్త డ్రామా

వరుసగా అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘోర పరాజయం పాలవడంతో ఆ పార్టీ మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. పార్టీపై పట్టు నిలుపుకోవడం కోసం, ప్రజల దృష్టిని మళ్లించడం కోసమే కేసీఆర్ ఇప్పుడు ఫామ్‌హౌస్ నుంచి బయటకు వచ్చి నీళ్ల పంచాయితీ మొదలుపెట్టారని ఆరోపించారు. ఇందుకోసం ఓ అబద్ధాల ప్రచార బృందాన్ని ఏర్పాటు చేసి కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

గత ప్రభుత్వ వైఫల్యాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్

ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి 'కృష్ణా, గోదావరి జలాల కేటాయింపులు-వినియోగం' అనే అంశంపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గత ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ముఖ్యంగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై ఆయన కీలక వివరాలు వెల్లడించారు. "గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు కోసం సుమారు రూ. 27,000 కోట్లు ఖర్చు చేసింది. కానీ ఒక్క ఎకరాకు కూడా సాగునీరు అందించలేకపోయింది. కనీస చట్టబద్ధమైన అనుమతులు కూడా లేకుండా పనులు ప్రారంభించి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారు" అని ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. గత పదేళ్లలో నీటిపారుదల రంగంపై బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 1.83 లక్షల కోట్లు ఖర్చు చేసినా, ఆశించిన స్థాయిలో కొత్త ఆయకట్టును సృష్టించలేకపోయిందని, పైగా ప్రాజెక్టుల కోసం రూ. 96,000 కోట్ల అప్పులు చేసి రాష్ట్రంపై తీవ్ర ఆర్థిక భారం మోపిందని ఆయన ఆరోపించారు. జనవరి 2న అసెంబ్లీ సమావేశాలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో, నీటిపారుదల రంగంపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రేవంత్ రెడ్డి ప్రకటించారు. "కృషా?, గోదావరి జలాలపై అసెంబ్లీలో చర్చిద్దాం. దమ్ముంటే కేసీఆర్ చర్చకు రావాలి" అని సవాల్ విసిరారు. తెలంగాణ హక్కుల కోసం ట్రిబ్యునళ్ల వద్ద, చట్టపరంగా తమ ప్రభుత్వం పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు.

బీఆర్ఎస్ మనుగడ కష్టమని కేసీఆర్ గుర్తించారు..

అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో, ఆ తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పరాజయం పాలైంది. ఎన్నికల్లో వరుస ఓటములతో భారత రాష్ట్ర సమితి మనుగడ కష్టమవుతోందని కేసీఆర్ గుర్తించారు. మళ్లీ జలవివాదం రేపి, ఇరు రాష్ట్రాల మధ్య వైషమ్యాల సృష్టించి తన పార్టీని బ్రతికించుకోవాలని ప్రయత్నిస్తున్నారు. దాంట్లో భాగంగా ఒక అబద్ధాల సంఘాన్ని ఏర్పాటుచేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వంపై లేనిపోని అపోహలు సృష్టించేందుకు ప్రయత్నం చేస్తున్నారు. పార్టీని బతికించుకునేందుకు మళ్లీ నీళ్ల సెంటి మెంట్‌ను వాడుకుంటున్నారు. చంద్రబాబు పేరు చెప్పి తెలంగాణలో మళ్లీ పార్టీని బతికించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు" అని సీఎం విమర్శించారు.

పాలమూరు-రంగారెడ్డి డీపీఆర్ ఏడేళ్ల వరకు సమర్పించలేదు..

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు కేసీఆర్ ఏడేళ్ల వరకు డీపీఆర్ సమర్పించలేదు. డీపీఆర్ రూపొందించకుండానే రూ.27వేల కోట్లు ఖర్చు చేశారు. డీపీఆర్ రూపొందించలేదు కాబట్టి.. పర్యావరణ అనుమతులు కూడా రాలేదు. అనుమతులు లేని ప్రాజెక్టులు నిర్మిస్తున్నారని పాలమూరు రంగారెడ్డిపై కేసులు వేశారు. సుప్రీంకోర్టులో కేసులు వేయడంతో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు సాగునీటి ప్రాజెక్టు కాదని అఫిడవిట్ వేశారు. తాగునీటి కోసం 7.15 టీఎంసీల సామర్థ్యంతో ప్రాజెక్టు నిర్మిస్తున్నామని కోర్టుకు చెప్పారు. కమీషన్ల కోసం పంపులు, లిఫ్టుల కంపెనీలకు రూ.27వేల కోట్లు చెల్లింపులు చేశారు. ఎత్తిపోతల ప్రాజెక్టుల ద్వారా అయితేనే కమీషన్లు భారీగా వస్తాయని కేసీఆర్ కుట్ర చేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జూరాల నుంచి నీటిని తీసుకునేలా రూపొందించారు. జూరాల నుంచి అయితేనే లిఫ్టులు ఎక్కువ పెట్టలేమని భావించిన కేసీఆర్ దాన్ని శ్రీశైలానికి మార్చారు. తల దగ్గర నుంచి నీరు తీసుకునేది వదిలేసి తోక దగ్గర నీళ్లు తీసుకునేలా డిజైన్ చేశారు. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి 0.25 టీఎంసీలు మాత్రమే తీసుకునే దుస్థితి ఏర్పడింది. ఏపీ ప్రభుత్వం మాత్రం రోజుకు 13 టీఎంసీలు తరలించేలా ప్రాజెక్టులు పూర్తి చేసుకున్నది. ఏపీలో పనిచేసిన ఆదిత్యనాథ్ దాస్‌ను సలహాదారుగా నియమించుకున్నారని ఆరోపిస్తున్నారు. ఆయనకు తెలంగాణలోని ఇరిగేషన్ ప్రాజెక్టులపై పూర్తి అవగాహన ఉన్నది. కేసీఆర్‌కు ఆహ్వానంపలుకుతున్నా.. శాసనసభలో చర్చ చేద్దాం రండి. సభలో మంచి సంప్రదాయాన్ని నెలకొల్పుదాం" అని సీఎం అన్నారు.

# ప్రాజెక్టులపై సీఎం దృష్టి

గడువులోగా ప్రాజెక్టుల నిర్మాణం పూర్తిచేయడంపై సమీక్షిస్తారు. ఈ మేరకు సీఎంఓ నుంచి జలవనరులశాఖ ఉన్నతాధికారులకు గురువారం సమాచారం అందింది. ఈ జనవరి తొలివారంలోనే పోలవరం ప్రాజెక్టును సందర్శిస్తారు. 2027 డిసెంబరు నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలనేది లక్ష్యం. గోదావరి పుష్కరాలు 2027 జూన్ చివరివారంలో మొదలవుతాయి. సరిగ్గా అప్పుడే ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతుంది. అప్పటికి పోలవరం ప్రాజెక్టు పూర్తిచేస్తే బాగుంటుందని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సూచించారు. పోలవరం ప్రాజెక్టుకు తొలివిడత నిధుల మంజూరుతో పాటు, అడ్వాన్సుగా నిధులిచ్చేందుకు అంగీకరించిన క్రమంలోనే కేంద్రం గడువు కూడా నిర్దేశించింది. ఇప్పటికే కాఫర్ డ్యాం పనులు ఓ కొలిక్కి వస్తున్నాయి. మరోవైపు గ్యాప్ 1 ప్రధాన డ్యాం పనులు ప్రారంభమయ్యాయి. ప్రధాన డ్యాం గ్యాప్ 2 పనులూ సాగుతున్నాయి. డయాఫ్రం వాల్‌పై ప్రధాన డ్యాం పనులు ప్రారంభించారు. వీటితోపాటు కుడి, ఎడమ కాలువలను అనుసంధానించే పనులూ వేగంగా జరుగుతున్నాయి. 2027 ఖరీఫ్ నాటికి పోలవరం ప్రాజెక్టు నుంచి నీటి విడుదలకు ఉన్న అవకాశాలు, నిర్మాణ పురోగతిపైనా ముఖ్యమంత్రి దృష్టి సారించనున్నారు. పోలవరం ఎడమ కాలువ పనులు జనవరి నెలాఖరుకు పూర్తి చేయాలనేది లక్ష్యం. ఇప్పటికే పనులు వేగంగా జరుగుతున్నాయి. పోలవరం వద్ద చేపట్టే పర్యాటక ప్రాజెక్టులపైనా సీఎం సమీక్షిస్తారు. పోలవరం ప్రాజెక్టు వద్ద ఈ ఏడాది నీటి విధానానికి ముసాయిదా విడుదల చేయనున్నారు. జలాశయాల్లో నీటి నిల్వలు 80%కు మించి అందుబాటులో ఉండటంతో అన్ని ప్రాంతాల్లో చెరువులు నింపేందుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. నీళ్లు అందుబాటులో ఉన్నందున ఖరీఫ్ సాగు ముందుగా ప్రారంభించాలనేది ప్రణాళిక. భూగర్భజలాలు పెంచే ప్రణాళికలనూ గ్రామాలవారీగా అమలు చేస్తున్నారు. ప్రభుత్వ నీటివిధానంపై ముసాయిదా విడుదల చేస్తారు. పారిశ్రామిక, తాగు, సాగునీటి విడుదలకు ప్రణాళిక వెలువరిస్తారు.

వెలిగొండ ప్రాజెక్టును ఈ నెల 7 లేదా 9న సీఎం సందర్శించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఏడాది జులై నాటికి వెలిగొండ ప్రాజెక్టు నుంచి నల్లమలసాగర్‌కు నీళ్లు మళ్లించి తొలిదశలో 1,19,000 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు ఇవ్వాలనే లక్ష్యంతో పనులు చేస్తున్నారు. రెండు టన్నెళ్లలో బెంచింగ్ లైనింగ్ పనులు పూర్తిచేసేలా అడుగులు పడుతున్నాయి. ఇలా నీళ్లు ఇవ్వాలంటే హెడ్ రెగ్యులేటర్ల రిటైనింగ్ వాల్, వింగ్స్, రిటర్న్‌ల నిర్మాణం పూర్తిచేయాలి. తొలి టన్నెల్‌లో 15 మీటర్ల మేర లైనింగ్, రెండో టన్నెల్‌లో 361 మీటర్ల మేర బెంచింగ్ తవ్వకంతో పాటు 3,686 మీటర్ల మేర లైనింగ్ చేయాలి. ఫీడర్ కాలువలో పెండింగ్ పనులనూ కొలిక్కి తేవాలి. ఇక్కడ రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులూ ప్రారంభమయ్యాయి. తీగలేరు కాలువకు హెడ్ రెగ్యులేటర్ల నిర్మాణమూ సాగుతోంది. పునరావాసం కూడా పూర్తిచేయాలి. నల్లమలసాగర్‌లో ఉన్న గ్రామాలను ఖాళీచేయించాలి. ప్రస్తుతం ఈ పనులు జరుగుతున్నా రూ.500 కోట్ల వరకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. సీఎం ఈ పనులు పరిశీలించి, మార్గదర్శనం చేస్తారు.

ఉత్తరాంధ్రకు 17న

ఈ నెల 17న ఉత్తరాంధ్ర ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు దృష్టిసారిస్తారు. ఆయన ఏ ప్రాజెక్టును సందర్శిస్తారో ఇంకా ఖరారు కావాలి. ఈ జిల్లాల్లో రూ.2,087 కోట్లు ఖర్చుచేస్తే 9 ప్రాజెక్టులు పూర్తవుతాయని జలవనరులశాఖ ప్రణాళిక రూపొందించింది. కొత్త ఆయకట్టు 1.24 లక్షల ఎకరాలు సాగులోకి రావడంతో పాటు 2.48 లక్షల ఎకరాల స్థిరీకరణకు ఉపకరిస్తుంది. నేరడి బ్యారేజి నిర్మాణం చేపట్టాలనే భావనతో రాష్ట్రప్రభుత్వం ఉంది. ఇందుకు వీలుగా వంశధార ట్రైబ్యునల్ తుది నోటిఫికేషన్ వెలువరించాలని పట్టుబడుతోంది.

# 2025లో ఏపీ ప్రస్థానంపై జాతీయ మీడియాలో ప్రత్యేక కథనం

ఎన్నికల హామీకి అనుగుణంగా రాజధాని పనులను పట్టాలెక్కించడం ఈ ఏడాదికే తలమానికంగా నిలిచింది. ఈ మేరకు జాతీయ మీడియా సంస్థ ఐఏఎన్ఎస్ ఓ కథనం వెలువరించింది. దాదాపు పదేళ్ల క్రితం ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేసిన అమరావతి పనులను, 2025 మే 2న ఆయన చేతుల మీదుగానే మళ్లీ ప్రారంభించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన కలల ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వ సహకారంతో ముందుకు తీసుకెళుతున్నారు. హైకోర్టు, శాసనసభ, సచివాలయం, హెచ్ఓడీ టవర్ల వంటి రూ. 56,000 కోట్ల విలువైన ప్రాజెక్టుల పనులు తిరిగి మొదలయ్యాయి. 2028 మార్చి నాటికి ఈ పనులు పూర్తిచేస్తామని సీఎం ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇదే క్రమంలో అమరావతిలో రెండో దశ భూ సమీకరణకు కూడా శ్రీకారం చుట్టారు. అమరావతిని అమెరికాలోని సిలికాన్ వ్యాలీ తరహాలో 'క్వాంటమ్ వ్యాలీ'గా అభివృద్ధి చేయాలనే ప్రణాళికలను ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రానికి పెట్టుబడుల ప్రవాహంలో విశాఖపట్నంలో గూగుల్ తన అతిపెద్ద డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించడం ఒక మైలురాయిగా నిలిచింది. ఐఏఎన్ఎస్ వార్తా సంస్థ తన కథనంలో పేర్కొన్న ప్రకారం, ఈ పరిణామం విశాఖ రూపురేఖలను మార్చేస్తుందని ఐటీ మంత్రి నారా లోకేశ్ అభిప్రాయపడ్డారు. గూగుల్




ఐదేళ్లలో పెట్టనున్న 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో 1.88 లక్షల మందికి ఉపాధి లభించనుంది. గత 16 నెలల్లో రాష్ట్రం 120 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 10 లక్షల కోట్లు) పెట్టుబడులను ఆకర్షించిందని ప్రభుత్వం ప్రకటించింది. ఇటీవల విశాఖలో జరిగిన సీఐఐ సదస్సులో ఏకంగా రూ. 13.25 లక్షల కోట్ల పెట్టుబడులతో 610 ఎంఓయూలు కుదిరాయి. రాష్ట్రంలో మూడు ఆర్థిక కారిడార్లను అభివృద్ధి చేస్తూ 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఏపీని తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. విశాఖపట్నం, అమరావతి, రాయలసీమ ప్రాంతాల్లో ఈ కారిడార్లు ఏర్పాటు కానున్నాయి. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టించాలన్న 'సూపర్ సిక్స్' హామీని నిలబెట్టుకునే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. సంక్షేమ రంగంలోనూ ప్రభుత్వం తనదైన ముద్ర వేసింది. 'తల్లికి వందనం' పథకం కింద 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ. 10,090 కోట్లు అందించారు. ఆగస్టు 15న ప్రారంభించిన 'స్త్రీ శక్తి' పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించారు. అలాగే, 'అన్నదాత సుఖీభవ' కింద 46 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ. 6,310 కోట్లు జమ చేశారు. ఎన్టీఆర్ భరోసా కింద 63 లక్షల మందికి ఏటా రూ. 33,000 కోట్ల పింఛన్లు అందిస్తున్నారు. పరిపాలనలో పారదర్శకత కోసం వాట్సాప్ గవర్నెన్స్, విపత్తుల నిర్వహణలో డేటా ఆధారిత నిర్ణయాలు వంటి ఆధునిక పద్ధతులను ప్రభుత్వం అనుసరిస్తోంది. 2029 నాటికి పేదరికం లేని రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దే లక్ష్యంతో 'పీ4' (పబ్లిక్-ప్రైవేట్-పీపుల్ పార్టనర్‌షిప్) కార్యక్రమాన్ని ప్రారంభించడం ఈ ఏడాదిలోని మరో విశేషం. మొత్తం మీద 2025 సంవత్సరం అభివృద్ధి, సంక్షేమం, భవిష్యత్ ప్రణాళికలతో ఏపీకి ఒక బలమైన పునాది వేసింది.

# ఆ విషయం నేను చాలా సీరియస్‌గా తీసుకుంటున్నా

పేద రైతులకు తీరని అన్యాయం జరుగుతుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు.జనం బాట కార్యక్రమంలో భాగంగా తలకొండపల్లి మండలంలోని జంగారెడ్డిపల్లి గ్రామాన్ని సందర్శించి రైతులతో పాటు మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ తో మాట్లాడారు. రైతులు ధైర్యంగా ఉండాలని.. ఎవ్వరూ అధైర్య పడవద్దని మీ అందరికీ అండగా నిలుస్తానని హామి ఇచ్చింది ఎమ్మెల్సీ కవిత. పలువురు రైతులు అక్కడ నెలకొన్న పరిస్థితులను కవితకు వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ రాష్ట్రంలోని ఎనిమిది జిల్లాల్లో రైతులకు పెద్ద మొత్తంలో నష్టం జరుగుతుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. జనవరి 05న రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరితో కలిసి సమస్యను వివరిస్తానని రైతులకు హామీ ఇచ్చారు. ప్రభుత్వాలు ఎవరు అధికారంలో ఉన్నా కూడా సన్న, చిన్నకారు రైతులకు అన్యాయం చేసే విధంగా నిర్ణయాలు తీసుకోకూడదని ఆమె హితవు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్, జంగారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ పసుల మల్లేష్, గడ్డమీద తండా మాజీ సర్పంచ్ ఈశ్వర్ నాయక్, ఉప సర్పంచ్ మంజుల, వెంకట్ రెడ్డి, వార్డు సభ్యులు శేఖర్ గౌడ్, రజిత రమేష్, కృష్ణయ్య, లక్ష్మమ్మ, టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు మోహన్ రెడ్డి, నాయకులు తిరుపతి, యాదయ్య గౌడ్, జైపాల్ రెడ్డి, శంకరయ్య, రఘురాములు, ధర్మారెడ్డి, మధు, శ్రీరామ్, యాదయ్య, సుధాకర్, నందు, వంశీ పాల్గొన్నారు.డిండి ఎత్తిపోతల పథకంలో భాగమైన ఎర్రవెల్లి-గోకారం నిర్వాసితుల ఆందోళనకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మద్దతు ప్రకటించారు.జనం బాట కార్యక్రమంలో భాగంగా ఇవాళ ఆమె కల్వకుర్తి నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, గోదావరి ప్రాజెక్ట్ మీద మనం చాలా ప్రాజెక్ట్ లను కట్టుకుంటూ పోయామని తెలిపారు. అదే విధంగా కృష్ణా నది ద్వారా 25 లక్షల ఎకరాలకు నీళ్లు రావాల్సి ఉందని, గతంలో ఉమ్మడి రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్ట్‌లు పూర్తి చేసిన సరే చాలా ఎకరాలకు నీళ్లు వచ్చేవి అని తెలిపారు. కానీ కనీసం పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదన్నారు. సంపూర్ణంగా నీళ్లు ఇచ్చే పరిస్థితి లేకుండా ఉందని, మనకు ఇబ్బందులు తగ్గాలంటే ఇంకా నీళ్లు ఎక్కువగా వాడుకోవాలన్నారు.కానీ డిండి ప్రాజెక్టు కింద ప్రపోజ్ చేసిన గోకారం చెరువు అంశాన్ని మాట్లాడుకోవాలని తెలిపారు. గోకరాంలో 9 వందల ఎకరాలు, ఎర్రవెల్లి లో 6 వందల ఎకరాలు ప్రపోజ్ చేశారని అన్నారు. కానీ 15 వందల ఎకరాల భూమి తీసుకుంటే 2 వేల ఎకరాలకు మాత్రమే నీళ్లు వస్తాయని స్పష్టం చేశారు. గోకారం చెరువునే మరింత పటిష్టం చేస్తే ఆ నీళ్లను చెరువు ద్వారానే తీసుకోవచ్చన్నారు. ఇలాంటి అవకాశం ఉన్న సరే బీఆర్ఎస్ ప్రభుత్వం గానీ కాంగ్రెస్ గానీ స్పందించలేదని ఫైర్ అయ్యారు. ఇక్కడి ప్రజలు తమ నిరసనగా సర్పంచ్ ఎన్నికలను బాయ్ కాట్ చేశారని తెలిపారు. అయినా సరే ఇక్కడి ఎమ్మెల్యే గానీ ప్రతిపక్షాలు గానీ స్పందించ లేదన్నారు. కనీసం ఎన్నికల కమిషనర్ కూడా స్పందించకపోవటం దారుణమని పేర్కొన్నారు.ఓటు హక్కు ఉన్న ప్రజలను పట్టించుకోలేదంటే ఎర్రవెల్లి వాసులు మనుషులు కాదా? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ విషయాన్ని నేను చాలా సీరియస్‌గా తీసుకుంటున్నా.. సెంట్రల్ ఎలక్షన్ కమిషన్ వరకు కూడా ఈ అంశాన్ని తీసుకెళ్తా అని హామీ ఇచ్చారు. ఇంతకన్నా అద్భుతంగా ప్రజాస్వామ్యంలో ఎవరైనా నిరసన తెలుపగలరా? అని ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ వచ్చి ఇక్కడ పరిస్థితిని పరిశీలించాలని డిమాండ్ చేశారు. ఒకటి రెండు రోజుల్లో స్పందించకపోతే ఇరిగేషన్ మంత్రి, ముఖ్యమంత్రిని కూడా నిలదీద్దాం.. అని అన్నారు.

# త్వరలోనే భారత్ నుంచి మలేరియాను పూర్తిగా తొలగిస్తాం

కానిపని అంటూ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నేతలే ఆయనకు ఈ విషయం చెప్పలేకపోతున్నారంటూ వ్యాఖ్యానించారు. మంత్రి అమిత్ షా ఆదివారం అహ్మదాబాద్ నగర సమీపంలోని ఓ గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. 'ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఇటీవల లోక్‌సభలో చర్చ సందర్భంగా ఓ విషయం నన్నడిగారు..ఎన్నికల్లో ప్రతిసారీ కాంగ్రెసే ఎందుకు ఓటమిపాలవు తోంది అని. ప్రజలను అడగటానికి బదులుగా రాహుల్ ఈ ప్రశ్న నన్నడిగారు. రాహుల్ బాబా..! నేను ఇక్కడ ప్రారంభించిన ఈ రెండు కార్యక్రమాలను అర్థం చేసుకుంటే, నీకు సమాధానం దొరుకుతుంది'అని అమిత్ షా అన్నారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరిగే తమిళనాడు, పశ్చిమబెంగాల్‌లలోనే కాదు, 2029 లోక్‌సభ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ఓటమిపాలవుతుంది. మోదీ నాయకత్వంలో బీజేపీ విజయం సాధిస్తుందని రాహుల్ తెలుసుకుంటారని ఆయన అన్నారు. 'మా సిద్ధాంతాలతో ప్రజలు మమేకమ య్యారు. 'అయోధ్యలో ఆలయాన్ని, ఉగ్రవాదు లపై సర్జికల్ స్ట్రయిక్స్‌ను, ఆర్టికల్ 370 రద్దును, ట్రిపుల్ తలాక్ చట్టాన్ని, బంగ్లాదేశీ అక్రమ వలసదారులను వెళ్లగొట్టడాన్ని కాంగ్రెస్ వ్యతిరేకించింది. ఇలా ప్రజలు కోరుకునే వాటిని వ్యతిరేకిస్తూ పోతే ఆ పార్టీకి ప్రజలు ఓట్లెలా వేస్తారు'అని అమిత్ షా పేర్కొన్నారు.భారత్ నుంచి మలేరియాను త్వరలోనే పూర్తిగా తొలగిస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటించారు. నేడు అహ్మదాబాద్‌లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నిర్వహించిన ఆలిండియా మెడికల్ కాన్ఫరెన్స్ లో ఆయన ప్రసంగించారు. భారత్‌లో మలేరియా కేసులు 97 శాతం తగ్గాయని, అతి త్వరలో దేశం నుంచి పూర్తిగా మలేరియాను తరిమేస్తామని అన్నారు.ఆయుష్మాన్ భారత్, మిషన్ ఇంద్రధనుష్ వంటి కేంద్ర ప్రభుత్వ పథకాల వల్లే ఈ విజయం సాధ్యమైందని ఆయన చెప్పారు. వికసిత్ భారత్%-%2047 లక్ష్యాన్ని సాధించాలంటే ఆరోగ్యవంతమైన ప్రజలు అవసరమని, అందుకు డాక్టర్లు.. ప్రభుత్వ పథకాల లక్ష్యం నెరవేరేలా కలిసి పనిచేయాలని కోరారు. భారత్ ఆరోగ్య రంగంలో తీసుకుంటున్న చర్యలు ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని చెప్పారు.దేశంలో గడిచిన ఐదేళ్లలోనే డెంగ్యూ మరణాల రేటును 1 శాతం, ప్రసూతి మరణాల సంఖ్య 25 శాతం తగ్గిందని షా వెల్లడించారు. 2014లో రూ.37 వేల కోట్లుగా ఉన్న కేంద్ర ఆరోగ్య బడ్జెట్ ఇప్పుడు రూ.1.28 లక్షల కోట్లకు పెరగడమే ఈ విజయాలకు కారణమని పేర్కొన్నారు.

## ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టీఎన్జీవోస్ యూనియన్




ఖమ్మం, నేటి శుభోదయ ::: నూతన సంవత్సరం సందర్భంగా గురువారం ఖమ్మం జిల్లా కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ లో ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ని మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా సమగ్ర అభివ ృద్ధికై కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేస్తున్న కృషిని యూనియన్ నాయకులు కొనియాడారు. జిల్లా ప్రజల సమస్యలను సత్వరం పరిష్క రించడంలో కలెక్టర్ పాత్ర విశేషమని, భవిష్యత్తులో కూడా ఇదే విధంగా ప్రజల అభ్యున్నతికి కృషి కొనసాగించాలని కోరారు. జిల్లాలో విద్య, వైద్యం, వ్యవసాయం, సామాజిక సంక్షేమ రంగాల అభివృద్ధికి



ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల్ని సమర్థవంతంగా అమలు చేసి ప్రజల నమ్మకాన్ని గెలుచుకుంటూ ఖమ్మం జిల్లాను రాష్ట్రంలో ఆదర్శ జిల్లాగా గెలుపుతున్న కలెక్టర్ ని అభినందించారు. అలాగే పారదర్శక పరిపాలన,ఉద్యోగుల సమస్యల పరిష్కారం, పట్ల కలెక్టర్ నిబద్ధతను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో కూడా ఉద్యోగులకు, ప్రజలకు మరింత సహకారం అందించాలని కోరారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాల్లో టిఎన్జీవోస్ యూనియన్ జిల్లా ఉద్యోగులు ఎల్లప్పుడూ తమ వంతు క ృషి చేస్తారని ఈ సందర్భంగా యూనియన్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ దంపతులకు పుష్పగుచ్చం తో సత్కరించి, పదివేల రూపాయల విలువ చేసే వెయ్యి నోటు పుస్తకాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి కొనిదెన శ్రీనివాస్, అసోసియేటెడ్ అధ్యక్షులు కొమరగురి దుర్గాప్రసాద్, సెంట్రల్ యూనియన్ కార్యదర్శి జెడ్.ఎస్. జైపాల్, టీఎన్జీవోస్ యూనియన్ ఉపాధ్యక్షులు ఎర్ర రమేష్, శ్రీధర్ సింగ్, లలిత కుమారి, అస్లాం ఖాన్, జాయింట్ సెక్రెటరీలు తాళ్లూరి శ్రీకాంత్, కోణార్ హరికృష్ణ, భూస చంద్రశేఖర్, రాధికా రెడ్డి, మహిళ కన్వీనర్ మంజుల, ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెద్దినేని రాధాకృష్ణ, టీఎన్జీవోస్ నగర అధ్యక్షులు బెజ్జంకి ప్రభాకర చారి, కార్యదర్శి ఆంజనేయులు, హాస్టల్ వెలారే ఫోరం అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, కార్యదర్శి నాగేశ్వరరావు, మెడికల్ ఫోరం అధ్యక్షులు సైదులు, మున్సిపల్ ఫోరం అధ్యక్షులు సుధాకర్, పంచాయతీ కార్యదర్శుల ఫోరం అధ్యక్షులు ఫజల్, యూనియన్ నాయకులు కొప్పుల దిలీప్, వి.శంకర్, కే.తిరుపతిరావు, ఎస్ కే జిలాని, యాకూబ్, వెంకటరెడ్డి అబ్దుల్ సత్తార్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ బాలుర హాస్టల్ (బి)విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం, నేటి శుభోదయ ::: షెడ్యూల్డ్ కులాల అభివ ృద్ధి శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేసిన గ్రీటింగ్ కార్డ్స్ పై ఖమ్మం నగరంలోని ప్రభుత్వ ఎస్సీ బాలుర హాస్టల్ 'బి' విద్యార్థులు తమ సృజనాత్మక ప్రతిభను చాటుకుంటూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలకు సంబంధించిన కొటేషన్స్ పొందుపరుస్తూ స్వయంగా తయారు చేసిన అందమైన గ్రీటింగ్ కార్డులను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి దంపతులకు, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి కి, జిల్లా అధికారులు గుడికందుల జ్యోతి, నారీ విజయలక్ష్మి, టీఎన్జీవోస్ అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొనిదెన శ్రీనివాస్ లకు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు ఎంతో శ్రద్ధతో, క ృషితో రూపొందించిన ఈ గ్రీటింగ్ కార్డులు వారిలోని ప్రతిభ, సృజనాత్మకతతో పాటు




సామాజిక బాధ్యతను ప్రతిబింబించాయని ఈ సందర్భంగా అధికారులు విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని ప్రోత్సహించారు. జిల్లాలో హాస్టల్ సంక్షేమ అధికారులు, సిబ్బంది విద్యార్థులకు అందిస్తున్న మార్గదర్శకత్వం, సూర్తిదాయక కార్యక్రమాలు హర్షనీయమని అధికారులు ప్రశంసించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించి, వారి వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల అభివ ృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ గుడికందుల జ్యోతి, వసతి గృహ సంక్షేమ అధికారి కోటపాటి రుక్మారావు, సూపర్నిడెంట్స్ రహీముద్దీన్, వెక్కిరాలశ్రీనివాస్, సముద్రాల శ్రీనివాస్, ఆఫీస్ సిబ్బంది అస్లాం ఖాన్, శంకర్, రాకేష్,నెల్లూరి నాగేశ్వరరావు, వెంకటరెడ్డి, తిరుపతిరావు, నరేందర్, రమేష్, హనుమంతరావు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



వైరా నేటి శుభోదయ: వైరా నూతన సంవత్సర సందర్భంగా వైరా మండల తెలుగుదేశం పార్టీకార్యాలయంలోని నూతన సంవత్సరము 2026 వేడుకలు ఘనంగా




నిర్వహించారుఈ కార్యక్రమానికి వైరా మండల తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘ నాయకులు కార్యకర్తలు పాల్గొని నూతన సంవత్సరానికి స్వాగతం పలికినారు ఈ సందరేగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలో అర్పించి కేక్ కట్ చేయడం జరిగినది ఈ సందరేగా వైరా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిలారి సురేందర్ కార్యక్రమంలోని విచ్చేసిన నాయకులకు కార్యకర్తలకు స్వాగతం పలికి వారికి అందరికీ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది అనంతరం మాజీ సొసైటీ అధ్యక్షులు మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మోత్కూరు వెంకటేశ్వరావు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల అర్పించిన అనంతరం వైరా నియోజకవర్గ బాధ్యులు చేరుకూరి చలపతిరావు కేక్ కట్ కార్యక్రమానికి విచ్చేసిన అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసినారు అనంతరం అందరికీ కేక్ మరియు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పట్టణ అధ్యక్షులు బొల్లెపల్లిశ్రీనివాసరావు మండల కార్యదర్శి గాలిరామక ృష? పట్టణ కార్యదర్శి గుండ్ల నాగేశ్వరావు పట్టణ ఉపాధ్యక్షులు వమ్మి అర్జున్ రావు తెలుగు యువత అధ్యక్షుడు పత్తిపాటి సురేష్ తెలుగు మహిళ కార్యదర్శి కొండపునేని లింగమ్మ .సేవ కాంతారావు. కోడదాసు మాదినేని రామారావు సూర్యదేవర వెంకటక ృష? చింతల శీను కుదురుమళ్ళ శ్రీను హరికృష్ణ కె పి వెంకట సుబ్బలు గంగవరపు మోహన్ రావు రాఘవయ్య బోడెపూడి మురళి శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు

# క్షేత్ర స్థాయిలో చర్యలు శూన్యం

### పట్టపగలే నిద్రమత్తులో ఖమ్మం ఎక్సైజ్ శాఖ విధుల్లో అడుగు అడుగున నిర్లక్ష్యమే

ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజల కోసం పనిచేయాల్సిన ప్రభుత్వ ఉద్యోగులు నేనే రాజు,నేనే మంత్రి అంటూ కుర్చీలకే పరిమితం అవుతున్నారు. ప్రజలకు జవాబుదారీతనంతో, పారదర్శకంగా నిర్వహించాల్సింది పోయి పట్టపగలే హాయిగా జోగుతున్నారు. ఖమ్మం జిల్లాతో పాటు ఖమ్మం కేంద్రంలోని ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ లలో విధులు నిర్వహిస్తున్న అధికారులు , సిబ్బంది విధులను విస్మరించి విధి నిర్వహణలోనే నిద్రలోకి జారుకున్న తీరు చర్చనీయాంశమైంది. అక్రమ మద్యం ఉత్పత్తి, మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను నిరోధించడం, మద్యపానానికి వ్యతిరేకంగా ప్రచారం నిర్వహించాల్సిన ఆబ్కారీ శాఖ అధికారులు విధుల్లో ఉదాసీనంగా వ్యవహరించడం పై ప్రజల్లో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### వీడని మొద్దు నిద్ర మత్తు

విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాల్సిన బాధ్యత కలిగిన ఎక్సైజ్ శాఖ అధికారులు, సిబ్బంది




నిద్ర పోతున్న వీడియో, ఫొటోలు వైరల్ గా మారాయి. ప్రోహిభిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ లో అధికారులు , సిబ్బంది, సెంట్రీగా (పహారా) విధులు నిర్వహించే సమయంలో సదరు ఉద్యోగులు నిద్రపోకుండా



మేల్కొని ఉండాలి. కార్యాలయంతో పాటుగా సంబంధిత ఆస్తులను తప్పనిసరిగా సంరక్షించాలి. ప్రదేశంలోని అనుమానాస్పద కదలికలను గమనిస్తూ పట్టుబడిన గంజాయి, గుడుంబా, అక్రమ మద్యం రవాణా వాహనాలు, ప్రభుత్వ వాహనాలు, కార్యాలయ రికార్డులను కాపాడాలి. కానీ ఇవేమీ పట్టని ఎక్సైజ్ శాఖ అధికారులు, సిబ్బంది కులాసాగా నిద్ర మత్తులోకి జారుకున్నారు. ఏదైనా జరగరానిది జరిగి ప్రభుత్వ, పట్టుబడిన వాహనాలను తస్కరిస్తే ఎవరు బాధ్యత వహిస్తారనేది అంతుచిక్కని ప్రశ్న. ప్రభుత్వం నుండి వేల రూపాయలను వేతనంగా అందుకుంటూ విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కార్యాలయంలోనే మొద్దు నిద్రపోవడం ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇటీవల ఖమ్మం నగరంలో మద్యం మాల్స్ దుకాణాలు పుట్ట గొడుగులా పుట్ట కొస్తున్నా వాటిపై నియంత్రణ పద్ధతులు పాటించక పోవడం శోచనీయం. ఎక్సైజ్ శాఖ అధికారులు కేవలం మాల్స్ నిర్వాహకులతో కుమ్మక్కై నెల వారీ మామూలు



తీసుకుంటున్నారనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. మద్యం సిండికేట్ వ్యాపార సామ్రాజ్యాన్ని స్థాపించికొని ఓ ఆంధ్రా వ్యాపారి కోట్ల రూపాయల మేర ఆస్తులు, అంతస్తులు కూడా బెట్టిన వైనం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అంతా ఆయనే అన్ని తానై మద్యం వ్యాపారాన్ని తమ గుప్పిట్లో పెట్టుకొని యదేచ్ఛగా తన వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లు తోంది. ఇదంతా ఆ శాఖ అధికారులకు తెలిసే జరుగుతుంది అనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. ఆ మద్యం వ్యాపారి గుప్పిట్లో శాఖ ఉందనే భావన కలుగుతుంది అని చెప్పక తప్పదు. కేవలం న్యూ ఇయర్ వేడుకల్లో మద్యం పెద్ద మొత్తంలో అమ్మకాలు జరుగుతున్నా కనీసం నియంత్రణ లేకపోవడం శోచనీయం. మరోవైపు డ్రంకన్ డ్రైవ్ నిర్వహించిన పాపాన పోలేదనే ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. కనీసం ఎక్కడ కూడా దాడులు చేసిన సందరాలే లేకపోవడం శోచనీయం. ఇటీవల ఖమ్మం కేంద్రంలో ఆ శాఖ అధికారులు, సిబ్బంది పని చేయడానికి పోటీ పడుతున్నారంటే వారికి వచ్చే ఆదాయం ఎంత ఉంటుందో అర్థం చేసుకోవచ్చు మరి. ఇటీవల మద్యం వ్యాపారి ఆ శాఖ అధికారులకు గిఫ్ట్ రూపంలో పెద్ద మొత్తంలో ముడుపులు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా ఆ శాఖ ఉన్నతాధికారులు స్పందించి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఖమ్మం జిల్లా ప్రజలు కోరుతున్నారు. మరోవైపు మద్యం వ్యాపారి కూడా బెట్టిన ఆస్తులపై సిబిఐ, ఏసిబి అధికారులు ద ృష్టి సారించి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేస్తే మరిన్ని నిజాలు బయటకు వచ్చే అవకాశం లేకపోలేదు.

# జర్నలిస్టులకు టీజేఎఫ్ అండగా ఉంటుంది

### టి యు డబ్ల్యూ జే టిజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ

### ఖమ్మం ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

### ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా గుద్దేటి రమేష్ బాబు తిరిగి రెండోసారి ఎన్నిక

### అట్ట హాసంగా న్యూ ఇయర్ వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: జర్నలిస్టులకు ఏ కష్టం వచ్చినా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టిజెఎఫ్ అండగా ఉంటుందని యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోటి ఆదినారాయణ అన్నారు. నూతన సంవత్సర సందరేగా ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం న్యూ ఇయర్ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టీజేఎఫ్ )జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి హాజరయ్యారు. ప్రెస్




క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు న్యూ ఇయర్ కేక్ ను కట్ చేసి వేడుకలను ఘనంగా ప్రారంభించారు. అనంతరం ప్రెస్ క్లబ్ కమిటీ (టీజేఎఫ్) మహాసభ గుద్దేటి రమేష్ బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సభలో జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చిన ఎంతటి కష్టం వచ్చినా తమ యూనియన్ అండగా నిలుస్తుందని అన్నారు. ఇళ్ల స్థలాలు, అక్రిడేషన్లు, హెల్త్ కార్డుల ఇతర జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో పాలక పార్టీలు ద్వంద వైఖరి అవలంబిస్తున్నాయని, జర్నలిస్టుల హక్కుల సాధన కోసం చేసే ఉద్యమాలలో తమ యూనియన్ ముందుంటుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో జరగబోయే ఆందోళన కార్యక్రమంలో జర్నలిస్టులు పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందరేగా జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ కమిటీ చేపట్టిన పలు అభివ ృద్ధి కార్యక్రమాలతో ప్రెస్ క్లబ్ సుందరంగా రూపు దిద్దుకుందని ఇదే సమిష్టి క ృషితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

### ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా గుద్దేటి రమేష్ బాబు తిరిగి రెండోసారి ఎన్నిక

గురువారం జరిగిన ప్రెస్ క్లబ్ కమిటీ మహాసభలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ (టీజేఎఫ్) కమిటీ అధ్యక్షులుగా గుద్దేటి రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శిగా కొరకొప్పల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి తిరిగి రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ముత్యాల కోటేశ్వరరావు, పోన్నెబోయిన పానకాలరావు, వి5 యాదగిరి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎస్ .వెంకట్ రెడ్డి, సహాయ కార్యదర్శులుగా , మూల జీవన్ రెడ్డి, ఉల్లోజు రమేష్, దండాల ప్రభాకర్ రెడ్డి, ప్రచార కార్యదర్శులుగా నల్లమోతు శ్రీనివాస్, కూరపాటి నరేష్, పులి శ్రీను, ఈసీ మెంబర్లుగా ఎ .మురళి, లక్ష్మణ్, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, శంకర్, అప్పారావు, విశ్వ సేన రవీందర్, రోసి రెడ్డి, శ్రీధర్, రాజేంద్రప్రసాద్ తోపాటు మొత్తం 21 మందితో ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మందులు ఉపేందర్, నగర కమిటీ ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, సంతోష్, మహిళ ప్రతినిధి వంగూరి ఈశ్వరి, గోవింద్ , నాయకులు పెంటి వెంకటేశ్వర్లు, వేణుగోపాల్,నాగరాజు, ఐలయ్య, ప్రసాద్, ఆదినారాయణ, రవి తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు నూతన వస్త్రాలు పంపిణీ



నేటి శుభోదయ చాట్రాయి : చాట్రాయి మండలం చనుబండ లో నిరుపేదల నడుమ విలక్షణ రీతిలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. గ్రామంలో ప్రముఖ వ్యాపారవేత్త నడిపల్లి వెంకట కిషోర్, శిరీష దంపతులు, కుమారుడు హర్షిత్, కుమార్తె మనస్విత లు పేదలకు నూతన వస్త్రాలు, న్యూట్రిషన్ ఫుడ్ అందించారు. నడిపల్లి వెంకట కిషోర్ మాట్లాడుతూ పేదల సమక్షంలో న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ చేసుకోవడం



ఆనందంగా ఉందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు నూతన సంవత్సర వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించుకుంటున్నట్లు చెప్పారు. ఎవరి ఆర్థిక స్థితికి తగ్గట్లు వారు న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ చేస్తుంటారని, ఏ విధమైన ఆర్థిక విసులుబాటు లేని నిరుపేదలకు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకునే అవకాశం ఉండదన్నారు. అలాంటి 100 కుటుంబాలను దత్తత తీసుకొని గడచిన నాలుగేళ్లుగా నిత్యం అన్నసంతర్పణ, వారి కనీస అవసరాలను తీరుస్తున్నట్లు చెప్పారు. అలాంటి నిరుపేదలను కూడా నూతన సంవత్సర వేడుకలలో భాగస్వాములను చేయాలని తలంపుతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. ఇది తన బాధ్యతగా గుర్తించి నిర్వహిస్తున్నానని, ఈ కార్యక్రమం వీక్షించిన ప్రతి ఒక్కరూ వారి వారి ఆర్థిక విసులుబాటు ప్రకారం సమీపములోని నిరుపేదలకు సహాయ సహకారాలు అందించాలని వేడుకుంటున్నట్లు చెప్పారు. ఈ సెలబ్రేషన్స్ తన జీవితంలో మరిచిపోలేని సంఘటనగా కిషోర్ పేర్కొన్నారు.

## జిల్లా అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన హాస్టల్ వెల్ఫేర్ ఫోరం






ఖమ్మం, నేటి శుభోదయ ::: నూతన సంవత్సరం సందర్భంగా గురువారం హాస్టల్ వెలారే ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు ఆధ్వర్యంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ డిబిసిడిఓ గుడికందుల జ్యోతి, ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ నారి విజయలక్ష్మి లను మర్యాదపూర్వకంగా కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందరేగా ప్రభుత్వ ఎస్సీ బాలుర హాస్టల్ (బి) ఖమ్మం విద్యార్థులు తయారు చేసిన గ్రీటింగ్ కార్డ్స్ జిల్లా అధికారులకు అందిస్తూ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫోరం జిల్లా కార్యదర్శి నెల్లూరి నాగేశ్వరరావు, కోశాధికారి కంభం తిరుపతిరావు, ఉపాధ్యక్షులు వీరభద్రరావు, వెంకటరెడ్డి, కోమలి, జాయింట్ సెక్రెటరీ మాధురి, నాగమణి, హనుమంతరావు, జి వెంకటేశ్వర్లు, వసతి గృహ సంక్షేమ అధికారులు కొత్త వెంకటేశ్వరరావు, వేణు, స్వప్న,అబ్దుల్ సత్తార్, స్టాలిన్, అస్రాపునిస బేగం, అంజిబాబు, శరత్ బాబు, హసీనా, నరేందర్, రమేష్, హనుమంతరావు, వరలక్ష్మి, సునీత, కరుణాకర్, వెంకటక ృష్ణ, బాలు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్ లను కలసిన సాయినందన్ ముదిరాజ్



నేటి శుభోదయ ప్రతినిధి శేరి లింగంపల్లి : నూతన సంవత్సర సందర్భంగా శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీ



ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సాయి నందన్ ముదిరాజ్ గురువారం రోజున తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను, బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను నంది నగర్ లోనీ వారి నివాసం మర్యాద పూర్వకంగా కలిసి వారికి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. అలాగే శేరిలింగంపల్లి డివిజన్ మసీద్ బండ బి ఆర్ ఎస్ పార్టీ ఆఫీసులో రాష్ట్ర బి ఆర్ ఎస్ నాయకులు మారబోయిన రవియాదవ్ ను కలిసి శాలువ తో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కొత్త సంవత్సరం లో అందరికీ మంచి జరగాలని ఆయన ఆకాంక్షించారు.



# సాఫ్ట్ వేర్ కోర్సులకు ఆన్ లైన్ లో శిక్షణ

### నేషనల్ స్కిల్ అకాడమీ డైరెక్టర్ వెంకటరెడ్డి




నేటి శుభోదయ హైదరాబాద్, జనవరి 01: సాఫ్ట్ వేర్ కోర్సులకు ఆన్ లైన్ లో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు నేషనల్ స్కిల్ అకాడమీ డైరెక్టర్ వెంకటరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆధ్వర్యంలో ఏఐ అండ్ ఎంఎల్, డేటా సైన్స్ కోర్సులతో పాటు 150 కి పైగా సాఫ్ట్ వేర్ కోర్సులకు ఆన్ లైన్ లో శిక్షణ కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆన్ లైన్ లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కోర్సులకు ఇంటర్ పాస్, ఇంజినీరింగ్, డిగ్రీ, పీజీ, పాలిటెక్నిక్ డిప్లొమా విద్యార్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చు. నేషనల్ స్కిల్ అకాడమీ విద్యార్థులు సరికొత్త సాఫ్ట్ వేర్ టెక్నాలజీలలో తమ నైపుణ్యాలను పెంచుకోవడానికి ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని అందిస్తోందని అన్నారు. దరఖాస్తుదారులు ఏఐ అండ్ ఎంఎల్, డేటా సైన్స్ లో పీజీ డిప్లొమా, డిప్లొమా కోర్సులతో పాటు 150 కి పైగా కంప్యూటర్ సాఫ్ట్వేర్ కోర్సుల నుండి ఏదైనా కోర్సు ఎంపిక చేసుకోవచ్చు. బిగ్ డేటా, క్లౌడ్ కంప్యూటింగ్, పైథాన్, మెషిన్ లెర్నింగ్, బిజినెస్ అనలిటిక్స్ ఫుల్ స్టాక్ డెవలప్మెంట్, ప్రాజెక్ట్ మేనేజ్మెంట్, బ్లాక్‌చెయిన్, డీప్ లెర్నింగ్, సెలీనియం, సేల్స్‌ఫోర్స్, జావా, ఒరాకిల్, సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్, సాఫ్ట్‌వేర్ డెవలప్మెంట్, వెబ్ డిజైన్ కోర్సు లతో పాటు 150 కి పైగా కంప్యూటర్ సాఫ్ట్ వేర్ కోర్సుల నుండి ఏదైనా కోర్సు ఎంపిక చేసుకోవచ్చు. కోర్సులు ఈ-లెర్నింగ్ ద్వారా ఆన్ లైన్ లో శిక్షణ అందించబడుతుంది. తర్వాత పరీక్షలను నిర్వహిస్తారు. పాస్ అయిన విద్యార్థులు ఉచితంగా కేంద్ర ప్రభుత్వ ఆమోదించిన సర్టిఫికేట్‌ను అందుకుంటారు. కోర్సు వ్యవధి 2 నెలల నుండి 10 నెలల వరకు ఉంటుంది. సబ్జెక్ట్‌లో ఇన్ డెప్త్ నాల్డెజ్ పొందేందుకు విద్యార్థులకు ఇది చక్కటి అవకాశంగా నిలుస్తోంది. ఈ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు విదేశాలలో అధిక వేతనాలతో ఉత్తమ ఉపాధి అవకాశాలు గలవు. ఆసక్తి గల అభ్యర్థులు www.nationalskillacademy.in లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. వివరాలకు ఫోన్: 9505800050 లో సంప్రదించవచ్చు అని ఆయన తెలిపారు.

## ఉపాధిహామీ పథకం అమలులో పోలవరం జిల్లాను

# రాష్ట్రంలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి




రంపచోడవరం, నేటి శుభోదయ ::: నూతన జిల్లా పోలవరంలో అధికారులు, సిబ్బంది తమ ఆఫీస్ కార్యాలయాలలో 2026 నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. గురువారం స్థానిక జిల్లా నీటి యాజమాన్యం సంస్థ కార్యాలయంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ ఆధ్వర్యంలో




ఉపాధిహామీ సిబ్బంది నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. సందర్భంగా శ్రీనివాస విశ్వనాథ్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన పోలవరం జిల్లాలో గిరిజన ఆదివాసీలు జీవన ప్రమాణాలు పెంచడానికి వనరులు పుష్కలంగా ఉన్నాయని సమ ృద్ధిగా ఉన్న ఈ వనరులను నిబంధనలు మేరకు ప్రజల ప్రజల అవసరాలకు వినియోగిస్తే గిరిజన అభివ ృద్ధి సాధ్యమని అన్నారు. పోలవరం 12 మండలాలలో ఉపాధిహామీ పథకం క్షేత్రస్థాయిలో అమలుకు మంచి అవకాశం ఉన్నందున సిబ్బంది సహకారంతో గ్రామీణ శ్రామికుల అభివ ృద్ధికి క ృషి జరగాలని అన్నారు. రానున్నారోజుల్లో ఉపాధిహామీ పథకం అమలులో పోలవరం జిల్లాని రాష్ట్రంలో ప్రథమస్థానంలో ఉంచడానికి సిబ్బంది అందరు సహకరించాలని శ్రీనివాస విశ్వనాథ్ పిలుపునిచ్చారు. కార్యమంలో ఏపీఓలు సత్యనారాయణ, స్వామి, రెడ్డిబాబు, ప్రకాష్, చినబాబు, సురేష్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్ టి యు) క్యాలెండర్ ను ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




**ఖమ్మం, నేటి శుభోదయ ::: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు నూతన 2026 సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావలసిన అన్ని రకాల బకాయిలు, కరువు భత్యం బకాయిలు, ఓపియస్ పై నిర్ణయం, పి. ఆర్. సి. పై సానుకూల నిర్ణయం తీసుకుంటామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి 2026 సంవత్సర రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం క్యాలెండరు ఆవిష్కరణ సమయంలో హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొడ్డా వరప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి కరామత్ అలీ, అసోసియేట్ అధ్యక్షులు అరుణాకర్, బాణోత్ రాము, ఆర్థిక కార్యదర్శి శ్రీధర్‌బాబు జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ సైదా, బోణాల సీతారామారావు, అల్తాఫ్, నాగేశ్వరరావు,జమాల్ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.**

# సమాజ మార్పులో జర్నలిస్టుల పాత్ర అమోఘం

## ఖమ్మం లో మహావృక్షం గా మారిన జర్నలిజం

ఖమ్మం, ఇల్లందు, నేటి శుభోదయ ::: రాజకీయ చైతన్యం గల ఖమ్మం జిల్లా కేంద్రంలో పాత్రికేయ రంగానికి ఎంతో ప్రాధాన్యత ఉందని, ఇక్కడ పాత్రికేయ రంగం నాలుగున్నర దశాబ్దాలుగా విలసిల్లుతోందని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి. సూర్యనారాయణ తెలిపారు. నాలుగు దశాబ్దాలక్రితం ఇక్కడ కేవలం పది పదిహేను మంది జర్నలిస్టు ఉండగా ప్రస్తుతం ప్రింట్ , ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియాలో ఈ రంగం వందలాది మంది జర్నలిస్టుతో విశేషంగా అభివ ృద్ధి చెందిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. అప్పట్లో జిల్లా కేంద్రంలో కేవలం ప్రింట్ మీడియా మాత్రమే ఉండేదని, ఎందరో జర్నలిస్టు ఎంతో అంకితభావం కష్టపడి తో పనిచేసి పాత్రికేయ రంగాన్ని సుసంపన్నం చేసారని ఆయన ప్రశంసించారు. సమాజమార్పులో జర్నలిస్టు ల పాత్ర అమోఘమని పేర్కొంటూ ఖమ్మం జిల్లా కేంద్రం లో నాలుగు దశాబ్దాల క్రితంనాటి పాత్రికేయరంగానికి సంబందించిన అనేక విషయాలు ఆయన ఈ పత్రికాప్రతినిధికి తెలియజేసారు. 1984, 1985 సంవత్సరాలలో ఖమ్మం జిల్లా కేంద్రంలో ఈనాడు కు నాగేశ్వరరావు, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ఆంధ్రప్రభ దినపత్రికలకు ఎస్ వి. సూర్యనారాయణ, ఆంధ్రజ్యోతి కి కౌముది, ఆంధ్రపత్రిక కు ఆర్. భవానీసింగ్, ఆంధ్రభూమి, డెక్కన్ క్రానికల్ కు జె. సూర్యనారాయణ, ఉదయం కు వక్కలంక వెంకటేశ్వర్లు, విశాలాంధ్ర కు రాఘవయ్య, ప్రజాశక్తి కి యాదా జానయ్య సియాసత్ ( ఉర్దూ పత్రిక ) కు మొహమ్మద్ ఇస్మాయిల్ పత్రికాప్రతినిధులుగా పనిచేసారు. ఉదయం పత్రిక కు గంటి అన్నాజీ రావు రోవింగ్ కరెస్పాండెంట్ గా పనిచేసారు. అంతకు ముందు వీరు ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ఆంధ్రప్రభ లకు పనిచేసారు. ఆ రోజుల్లో ఖమ్మం పట్టణానికి ఎనిమిది దినపత్రికలు, మూడు ఆంగ్ల పత్రికలు, ఒక ఉర్దూ పత్రిక వచ్చేవి. జిల్లా కేంద్రం లో వివిధ ఏరియాలకు, విభాగాలకు రిపోర్టర్లు ఉండేవారుకాదు. ఒకే పత్రికా సంస్థ కు చెందిన రెండు దినపత్రికలకు ఒక్కరే కరెస్పాండెంట్ గా ఉండేవారు. జిల్లా కేంద్రమైనప్పటికి అప్పట్లో ఖమ్మం లో జర్నలిస్ట్ లకు ప్రెస్ క్లబ్ లేదు. కంప్యూటర్ లు లేవు. ఇళ్లస్థలాలు, బస్సు పాసులు లేవు. జిల్లా కేంద్రంలో వార్తసేకరణ కు జర్నలిస్ట్ లు నడిచేవెళ్లేవారు. సామాన్య మానవుని వాహనం సైకిల్ కొందరి వద్ద ఉండేది. అప్పట్లో ఆటోలు లేవు. బస్ స్టాండ్, రైల్వే స్టేషన్ల వద్ద రిక్షాలు ఉండేవి. మయూరి సెంటర్ నుండి కలెక్టరేట్ కు వెళ్ళటానికి రిక్షా ఛార్జి రెండు రూపాయలు ఉండేది. పత్రికా రంగం లో సాంకేతిక పరిజ్ఞానం అభివ ృద్ధి చెందని ఆ రోజుల్లో కంప్యూటర్లు, స్కానర్లు లేవు. ఖమ్మం నుండి విజయవాడ కు ఫోటోలు పంపటం కష్టం గా ఉండేది. ర్యాలీలు, సమావేశ ఫోటోలు అదే రోజు విజయవాడ కార్యాలయాలకు పంపటానికి జర్నలిస్ట్ లు రైల్వే స్టేషన్ కు వెళ్లి కోణార్క్ ఎక్స్‌ప్రెస్ డ్రైవర్ కు ఇచ్చి పంపేవారు. విజయవాడ స్టేషన్ కు వచ్చి ఆయా పత్రికా సిబ్బంది వాటిని సేకరించేవారు. అప్పట్లో పి కే. రస్తోగి , అనంతరం రాజన్ హబీబ్ ఖ్వాజా జిల్లా కలెక్టర్ లు గా వున్నారు. జిల్లా పౌర సంబంధ శాఖాధికారి గా యన్. నరసింహారావు పనిచేసారు. ఆ రోజుల్లో జిల్లా కేంద్రం లో పనిచేస్తున్నా జర్నలిస్ట్ లు అక్రిడిటేషన్ కార్డు పొందటం చాలా కష్టంగా ఉండేది. జర్నలిస్ట్ ల నియామకపు పత్రం లో ' కరెస్పాండెంట్' అనే పదం ఉంటేనే అక్రిడిటేషన్ కార్డు ఇచ్చేవారు. ఈ నిబంధన జిల్లా పౌర సంబంధశాఖ అధికారులు ఖచ్చితం గా అమలు చేసేవారు. పాఠకుల ఆదరణ, ప్రజల గుర్తింపే ముఖ్యమని భావించి పత్రికా ప్రతినిధులు ఎంతో ఉత్సాహం గా పనిచేసేవారు. ఎంతో రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నేతలకు పుట్టినిల్లుగాను, కమ్యూనిస్టులకు కంచుకోటగాను పేరుపొందింది. ఖమ్మం ను పోరాటాల గుమ్మంగా వరి?ంచారు. ఇక్కడ జర్నలిస్టులు ఐకమత్యంగా ఉంటూ ఎంతో కష్టపడి పని చేశారు. జర్నలిస్టులను ప్రజలు, ప్రభుత్వ అధికారులు ఎంతో గౌరవించేవారు. జర్నలిస్టులకు సమాజంలో ఎంతో గుర్తింపు ఉండేది. ప్రజల సమస్యలను సహ ృదయతతో అర్థం చేసుకొని, వాటిని వార్తల రూపంలో ప్రచురించి, ప్రభుత్వానికి తెలియజేసే జర్నలిస్టులతో పత్రికారంగం ప్రకాశించింది. పత్రిక రంగంలో పోటీలేని ఆనాడు ప్రజలు దినపత్రికలన్నింటిని సమానంగా చూసేవారు. జర్నలిస్టులందరినీ సమానంగా గౌరవించేవారు. ఖమ్మం జిల్లా పత్రికారంగ చరిత్రలో 1985 వ సంవత్సరం ఒక సువర్ణాధ్యాయంగా నిలిచిపోతుంది. సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అభివ ృద్ధిని సాధించి స్టేట్ ఆఫ్ ఆర్ట్ టెక్నాలజీ అమల్లోకి వచ్చిన తర్వాత కంప్యూటర్లు,స్కానర్లు రావడంతో జర్నలిస్టులకు ఎంతో మేలు జరిగింది. ఎటువంటి వ్యయ ప్రయాసలు లేకుండా ఖమ్మం నుండి పత్రికా కార్యాలయాలకు వార్తలను ఫోటోలను పంపడానికి అవకాశం ఏర్పడింది. ఖమ్మం జిల్లా కేంద్రంలో జర్నలిస్టుగా పనిచేయడం అద ృష్టంగా, ఒక గొప్ప అరుదైన అవకాశంగా అప్పట్లో భావించేవారు. ఇక్కడ వివిధ పత్రికలలో పనిచేసిన పత్రికాప్రతినిధులు సామాజిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితులపై ఎంతో అవగాహనతో, చక్కటి భాషా పరిజ్ఞానంతో ఎన్నో ఆసక్తికరమైన కథనాలు, వార్తలు అందించి పాఠకుల ఆదరణ పొందారు. వ ృత్తిలో ఉన్నత ప్రమాణాలు పాటిస్తూ, ఎంతోమంది విద్యావంతులు, ప్రతిభావంతులు, మేధాసంపన్నులైన జర్నలిస్టులు కష్టపడి పనిచేసి, అంకితభావంతోను, నిజాయితీతోను, నిష్పక్షపాతంగా విధులను నిర్వర్తించారు. ఆదర్శవంతమైన ఆశయాలతో, తమ విశేష ప్రతిభాపాటవాలతో ఖమ్మం జిల్లాలో పాత్రికేయ రంగానికి బంగారు బాటలు వేసిన జర్నలిస్టులను తలుచుకుంటే ఎంతో ధైర్యం, స్ఫూర్తి కలుగుతుంది. జిల్లాలో ఈ రంగం విశేషంగా అభివ ృద్ధిని సాధించాలనే ఆశయంతో పని చేసిన జర్నలిస్టులు తమ లక్ష్యసాధనలో సఫలీక ృతులయ్యారు. అప్పటి పరిస్థితులను తెలుసుకుంటే నేటి జర్నలిస్టులకు ఎంతో ఆశ్చర్యం కలుగుతుంది.ఎంతో అభివ ృద్ధి చెందిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రకాశిస్తున్న నేటి పత్తికారంగాన్ని చూస్తే అప్పటి జర్నలిస్టులకు సంతోషం కలుగుతుంది. కాలానుగుణంగా ఇక్కడ దినపత్రికలు పెరగడంతో పాటు జర్నలిస్టుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. ప్రస్తుతం ప్రింట్ మీడియా,ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియాకు చెందిన ఎంతమంది రిపోర్టర్లు అభివ ృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానంతో పనిచేస్తున్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే ఖమ్మం జిల్లాకేంద్రంలో జర్నలిస్టుగా పనిచేయడం ఒక కీర్తికిరీటంగా భావించవచ్చు. ప్రజాస్వామ్యంలో అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్న మీడియా రంగం రానున్న కాలంలో ఉజ్వలభవిష్యత్ కలిగి ఉంటుందని, పాత్రికేయులకు మేలు జరుగుతుందని ఆకాంక్షిద్దాం.

# జనవరి 3న జాబ్ మేళా నిర్వహణ

### జిల్లా ఉపాధి కల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్

ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు వరుణ్ మోటార్స్, ఖమ్మం నందు ఉద్యోగాలు కల్పించుటకు జనవరి 3న శనివారం జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వరుణ్ మోటార్స్, ఖమ్మం సంస్థలో 105 సేల్స్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు, 5 టెక్నీషియన్, 2 ట్రైనీ డెంటర్, 6 టెలీ కాలర్ సర్వీస్ (మహిళలు మాత్రమే), 5 సర్వీస్ అడ్వైజర్, 1 వారంటీ కో ఆర్డినేటర్, 1 స్పార్స్ పికర్, 5 సెక్యూరిటీ, 3 వాటర్ వాషర్ పోస్టులు ఖాళీ ఉన్నాయని తెలిపారు. సేల్స్ ఎగ్జిక్యూటివ్ కు ఏదైనా డిగ్రీ, టెక్నీషియన్ పోస్టులకు ఐటిఐ, టెలి కాలర్ సర్వీస్, స్పార్స్ పికర్, సెక్యూరిటీ పోస్టులకు ఇంటర్, డిగ్రీ, ట్రైనీ డెంటర్ కు పదవ తరగతి, ఇంటర్, సర్వీస్ అడ్వైజర్, వారంటీ కోఆర్డినేటర్ పోస్టులకు డిప్లమా, బీటెక్ విద్యార్హతలు కలిగి ఉండాలని అన్నారు. ఆసక్తి ఉన్నవారు జనవరి 3న శనివారం తమ సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో వరుణ్ మోటార్స్, ప్రగతి స్కూల్ ఎదురుగా, ఇండస్ట్రియల్ ఏరియా, ఇల్లందు రోడ్, ఖమ్మం నందు నిర్వహించు జాబ్ మేళాకు హాజరు కావాలని, మరిన్ని వివరాలకు 9281107531 ఫోన్ నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నూతన సంవత్సరంలో ప్రతి కుటుంబంలో

# అభివృద్ధి కాంతులు వెల్లి విరియాలి

### ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాప మురళీకృష్ణ

### ఘనంగా పుష్పలత జన్మదిన వేడుకలు

### నిరుపేద మహిళకు కుట్టు మిషన్ అందజేత




**(నేటి శుభోదయ):** నూతన సంవత్సరంలో ప్రతి కుటుంబంలో అభివ ృద్ధి కాంతులు వెల్లి విరియాలని డాక్టర్ కాప మురళీక ృష? ఆకాంక్షించారు.వైరాలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యురాలు పదిమల పుష్పలత జన్మదిన వేడుకలు సాయిబాబా మందిరంలో నూతన సంవత్సరంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందరరేగా నిరుపేద మహిళ అయినఐదో వార్డుకు చెందిన కుల్సుంబికి వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై. బుచ్చి రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీక ృష? చేతుల మీదుగా కుట్టు మిషన్ ను గురువారం అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ మురళీక ృష? మాట్లాడుతూ జీవన ఉపాధి కోసం కుట్టు శిక్షణలో శిక్షణ పొందిన మహిళలను ఆదుకోవాలని ఉద్దేశంతో లయన్స్ క్లబ్ లో నుండి కుట్టు మిషన్లు గత నాలుగు సంవత్సరాలుగా అందిస్తున్నామని తెలిపారు. ప్రతి మహిళ సద్వినియోగంచేసుకొని కుటుంబ జీవనోపాధికి తోడ్పడాలని పేర్కొన్నారు ఈ నూతన సంవత్సరం 2026లోకి గురువారం నాడు అడుగుపెడుతున్న లయన్స్ క్లబ్ కుటుంబ సభ్యులకు మండల ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త ఏడాది కొత్త ఆశలు కొత్త కోరికలు కొత్త లక్ష్యాలు కొత్త ఆశయాలు కొత్త నిర?యాలు కొత్త వేడుకలు కొత్త ఉత్సాహంతో ప్రజలందరూ కలకాలం ఉండాలని వారు పేర్కొన్నారు ఈ సంవత్సరం ఆనందాలు ప్రతి కుటుంబంలో అభివ ృద్ధి కాంతులు వెల్లి విరియాలని అందరికీ నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు అనంతరం పదిమల పుష్పలత జన్మదిన సందరరేగా కేక్ కట్ చేసి సభ్యులందరూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జిల్లా విజన్ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు క్లబ్బు మహిళా కోఆర్డినేటర్ మాదినేని సునీతఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ చింతలపూడి వెంకటేశ్వరరావు క్లబ్బు వైస్ ప్రెసిడెంట్ రంగా సత్యనారాయణ లయన్స్ క్లబ్ సభ్యులు మాదినేనిదుర్గాప్రసాద్ నల్లమోతు లక్ష్మీనారాయణ సాయిబాబా మందిరం కమిటీ కోశాధికారి లగడపాటి బోస్ తదితరులు పాల్గొన్నారు







# వైరాలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

### ప్రతి ఇంట నూతన సంవత్సర స్వాగత ముగ్గులు



వైరా నేటి శుభోదయ: వైరా పట్టణంలో నూతన సంవత్సర వేడుకలను ప్రజలు అత్యంత ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయం నుండే దేవాలయాలకు వెళ్లి పూజలు నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు ప్రతి ఇంటి ముందు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ వివిధ రంగులతో ముగ్గులు వేశారు. నూతన సంవత్సర కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు అందజేశారుఈ నూతన సంవత్సరం పాడి పంటలతో అన్ని కుటుంబాల్లో నూతన ఉత్సాహంతో వెల్లి విరియాలని అందరి జీవితాల్లో సుఖశాంతులు కలగాలని అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రత్యేక పూజలు అభిషేకాలు వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు అనంతరం గోత్రనామాలతో పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదములు స్వీకరించి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు ఒకరికొకరు తెలియజేసుకున్నారు





## నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలి

### ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### నూతన సంవత్సరపు వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో రెవెన్యూ, కలెక్టరేట్ సిబ్బంది, వివిధ శాఖల అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. రెవెన్యూ సంఘం, ఇతర అధికారుల ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందరరేగా కలెక్టర్ కేక్ కట్ చేశారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి టి.ఎన్.జి.ఓ., టి.జి.ఓ., తహసిల్దార్ సంఘం, పంచాయతీ కార్యదర్శుల సంఘాలకు చెందిన సంఘాల క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. నూతన సంవత్సరం సందరరేగా శుభాకాంక్షలు తెలుపడానికి వచ్చిన వివిధ వర్గాలకు చెందిన అధికారులు, సిబ్బంది నుంచి కలెక్టర్ కేవలం నోట్ బుక్స్, పెన్స్, చదువుకునే పిల్లలకు అవసరమయ్యే స్టేషనరీ వస్తువులు మాత్రమే తీసుకున్నారు. ఖమ్మం బాల సదనంకు చెందిన





పిల్లలు, ఎస్సి, బీసీ, మైనారిటీ గురుకులాల పిల్లలు జిల్లా కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పిల్లలు సొంతంగా తయారు చేసిన గ్రీటింగ్ కార్డులను కలెక్టర్ పరిశీలించి వారిని అభినందించారు. అదనపు కలెక్టర్లు, డిఆర్ఓ, చాంబర్ ఆఫ్ కామర్స్ కమిటీ, బ్రహ్మకుమారీలు, జూబ్లీ క్లబ్ కమిటీ, రైస్ మిల్స్ అసోసియేషన్, పోలీస్ శాఖ, ఉన్నతాధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కలెక్టర్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని, నూతనంగా ఎంపికైన సర్పంచులు, వార్డు సభ్యులు ఆధ్వర్యంలో గ్రామ పాలన బాగుండాలని, నూతన సంవత్సరంలో ఖమ్మం నగర వ్యాప్తంగా రోడ్డు పనులు, వివిధ అభివ ృద్ధి పనులు పూర్తి కావాలని, అభివ ృద్ధిలో దూసుకు పోవాలని అన్నారు. నూతన సంవత్సరంలో జిల్లా సర్వతో ముఖాభివ ృద్ధితో ఆదర్శంగా నిలుస్తుందని కలెక్టర్ ఆకాంక్షించారు.

## పైనంపల్లి గ్రామ ప్రజలకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ దారావత్ సరోజినీ శంకర్ నాయక్.



తిరుమలాయపాలెం మండలం: జనవరి 1 (నేటి శుభోదయ): తిరుమలాయపాలెం మండలంలోని పైనంపల్లి గ్రామంలో నూతన సర్పంచిగా ఎన్నికైన దారావత్ సరోజినీ శంకర్, గ్రామప్రజలకి 2025 - సంవత్సరానికి వీడ్కోలు చెప్పి 2026 కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ గ్రామ ప్రజలకి నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ గ్రామప్రజలందరు 2026 నూతన సంవత్సరంలో మంచి ఆయురారోగ్యాలతో ఉండాలని గ్రామంలోని అన్నికుటుంబాలు బాగుండాలని అలా బాగున్న కుటుంబాలలో మన కుటుంబం ఉండాలని మనసారా కోరుకుంటున్నానని గ్రామ ప్రజలు ఎల్లప్పుడూ పాడిపంటలతో, సుఖసంతోషాలతో విరాజిల్లాలని కోరుకుంటూ ఆ గ్రామ ప్రజలు, నాయకుల నడుమ కేక్ కట్ చేసి నూతన సంవత్సర మహోత్సవ ఆనందాన్ని ప్రజలతో పంచుకొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలకి ఏ ఆపదొచ్చినా మీ వెన్నంటే ఉండి అవకాశం ఉన్నంత వరకు ఆధుకుంటానని ప్రజలతో కలిసిపోతానని అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ ఉపసర్పంచ్ దుస్సా ఉమా, వార్డ్ మెంబర్స్ దారావత్, హుస్సేన్ నాయక్ , దారావత్. దేవి రవి నాయక్ , ఎల్లిమల్ల త్రివేణి శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు తీగల. మేఘనాదరావు , షైక్ జానీమియా, డాక్టర్. బాబు ,మాజీ ఎంపిటిసి. దారావత్, శంకర్ నాయక్, మాజీ సర్పంచ్, దారావత్ శ్రీను నాయక్ , పట్ల. అంజయ్య , గట్టిగుండ్ల. పెద్ద మలుసుర్, ఉపేందర్, మహేష్, నగేష్ నాయక్, జరుపుల హుస్సేన్, భద్రి , ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మదర్ సేవా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో పేదలకు రగ్గులు పంపిణీ



తిరుమలాయపాలెం జనవరి 1 ( నేటి శుభోదయ): మదర్ సేవా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో నూతన సంవత్సర సందర్భంగా తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని 100 మంది పేదలకు రగ్గులను పంపిణీ నిర్వహించారు. ఈ సందరరేగా మదర్ సేవా ట్రస్ట్ చైర్మన్ మందడి ఇజ్రాయిల్ మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో చలి ఎక్కువగా ఉండడంతో వ ృద్ధులు చిన్నపిల్లలు ఇబ్బంది పడుతున్నారని, తగ్గిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలో పేదలు ఎటువంటి అనారోగ్య సమస్యలు వచ్చినా ఆస్పత్రికి వెళ్లి చూపించుకోవాలన్నారు. ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. తాగునీరు మరగపెట్టి తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గండమల్ల ఐశయ్య,అరుణ, వినోద, తదితరులు పాల్గొన్నారు. ఎన్నో సంవత్సరాలుగా వేలాది మంది పేద ప్రజలకు మదర్ సేవా ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు చైర్మన్ మందడి ఇజ్రాయిల్ ను ను తిరుమలాయపాలెం మండల ప్రజలు అభినందిస్తున్నారు. ఇలాగే మరెన్నో కార్యక్రమాలు చేయాలని కోరుచున్నారు. మదర్ సేవ ట్రస్ట్ చైర్మన్ మందడి ఇజ్రాయిల్ తను నమ్మిన సిద్ధాంతం కోసం, పేద ప్రజల బాగు కోసం ఇలాగే ముందుకు పోతానని, మండలంలోని పేద ప్రజలకు ఎవరికీ ఏమీ అవసరం ఉన్నా మదర్ సేవ ట్రస్టును సంప్రదించవలసిందిగా వారు సూచించారు.

## శ్రీ ఇన్ఫ్రా కన్స్ట్రక్షన్ డెవలపర్స్ ఆధ్వర్యంలో
# నూతన సంవత్సర వేడుకలు

శ్రీ ఇన్ఫ్రా కన్స్ట్రక్షన్ డెవలపర్స్ అధినేత భోగ శ్రీనివాసరావు




తిరుమలాయపాలెం జనవరి 1 ( నేటి శుభోదయ): తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో ఇన్ఫ్రా కన్స్ట్రక్షన్ అండ్ డెవలపర్స్ ఆధ్వర్యం లో గురువారం ఏర్పాటుచేసిన నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా శ్రీ ఇన్రా ె కన్స్ట్రక్షన్ డెవలపర్స్ డైరెక్టర్ భోగ శ్రీనివాసరావు, పిండిప్రోలు గ్రామ నూతన సర్పంచ్ కామల్ల సువార్త, ఉప సర్పంచ్ చామకూరు రాజు, నూతన పాలకవర్గం ఆధ్వర్యంలో ముందుగా కేక్ కట్ చేసి నూతన సంవత్సర డైరీ ని ఆవిష్కరించి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా శ్రీ ఇన్రా ె కన్స్ట్రక్షన్ డెవలపర్స్ అధినేత భోగ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో శ్రీ ఇన్రా ె కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో సంవత్సరం వెంచర్ వేయగా 150 ప్లాట్లలో దాదాపు పూర్తిగా గ్రామపంచాయతీ లేఅవుట్ గ్రీన్ ఫీల్డ్ డిటిసిపి కలిగినటువంటి ప్లాట్లు ప్రజలు కొనుగోలు చేశారని భవిష్యత్తులో బ్యాంకు రుణం కావాలన్నా కష్టమర్లు వినియోగించుకోవచ్చని ఆయన తెలియజేశారు. 2026వ సంవత్సరంలో ప్రతి మనిషి జీవితంలో చక్కగా ఆయుర్వేద్యాలు మంచి ఐశ్వర్యాలు అన్ని కలగాలని మనసూర్తిగా ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నాను. ఈ కార్యక్రమంలో ఇన్ఫ్రా కన్స్ట్రక్షన్ సీఎం డి భోగ శ్రీనివాసరావు, ఎంఈఓ పురుషోత్తం, పిండిప్రోలు గ్రామ సర్పంచ్ కామల్ల సువార్త, ఉప సర్పంచ్ చామకూరి రాజు, మాజీ సర్పంచ్ అంగడి వీరస్వామి, చింతమల్ల విజయ్ కుమార్, పల్లి శ్రీనివాస్, పప్పుల ఉపేందర్, సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, గౌతమి విద్యాసంస్థల డైరెక్టర్ కంపాటి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డు దారులకు కూడా అందని ఉచిత విద్యుత్ ఎడిట్ అవకాశం లేదు అని చెపుతున్న మున్సిపల్ సిబ్బంది




నేటి శుభోదయ వికారాబాద్ 01 జనవరి: వికారాబాద్ పట్టణ వాసులకు మరియు వివిధ గ్రామాల్లో ఇంకా అందని ఉచిత విద్యుత్ అర్హత కలిగిన కూడా పట్టించుకొనే వారే లేరు సంబంధిత అధికారులు ను అడిగితే ఎడిట్ అవకాశం లేదు ప్రభుత్వం ఇవ్వటం లేదు అని మున్సిపల్ అధికారులు తెలిపారు నూతన ప్రభుత్వం ఏర్పాటు అయి దాదాపు రెండు సంవత్సరాలు అవుతున్నా ఇంకా అమలు కాని ఉచిత విద్యుత్ మరి ఎవరికి పిర్యాదు చేయాలో తెలియని పరిస్థితి వికారాబాద్ పట్టణంతో పాటు పరిసర గ్రామాల్లో ప్రభుత్వం ప్రకటించిన ఉచిత విద్యుత్ సౌకర్యం ఇప్పటికీ అనేక కుటుంబాలకు అందకపోవడం ప్రజల్లో తీవ్ర అసంత ృప్తిని కలిగిస్తోంది. ముఖ్యంగా రేషన్ కార్డు ఉన్న ప్రజలే ఈ లబ్ధిని పొందలేక పోవడం ఆందోళన కలిగిస్తోంది. డేటా నమోదు సమయంలో జరిగిన పొరపాట్లు, ఆధారాల పొరపాట్లు, నమోదు అయిన రేషన్ కార్డుల వివరాలు సరిగా ప్రతిబింబించకపోవడమే ప్రధాన కారణమని అధికారులు చెబుతున్నారు. ప్రజలు మున్సిపల్ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులను పలుమార్లు సంప్రదించినా ు ఎటువంటి స్పష్టతనో, పరిష్కార మార్గాన్నో చూపకుండా నిర్లక్ష్యంగా స్పందిస్తున్నారని వాపోతున్నారు. ఏ నియోజకవర్గం అయినా ప్రతి రోజూ అధికార పక్ష ప్రజా ప్రతినిధులు అందుబాటులో ఉన్నప్పటికీ, ఈ సమస్యపై ఇప్పటి వరకు చురుకైన చర్యలు తీసుకున్నట్లు ప్రజలకు కనిపించడం లేదు. ఇదే విషయాన్ని అడిగితే, "ఎడిట్ చేసేందుకు అవకాశం ప్రభుత్వం ఇవ్వడం లేదు", "బడ్జెట్ తగ్గించమని సూచనలు ఉన్నాయి" అని పొంతన లేని సమాధానాలిచ్చే సిబ్బంది, ప్రజా పాలనపై గౌరవం లేకుండా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో, నిజంగా ఈ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వం నిష్పాక్షికంగా సమీక్ష చేసి, తప్పులున్న డేటాను సవరించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టడం వంటి చర్యలు అవసరమని స్థానికులు భావిస్తున్నారు. ప్రజలు అధికారుల తలుపులు తట్టాల్సిన పరిస్థితి కాకుండా, వారు స్వయంగా సేవలు అందించే దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## మంథని బాలికల కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ గా ఉష



మంథని, జనవరి-01 నేటి శుభోదయ: మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఎఫ్ఏసీ గా ప్రిన్సిపాల్ ఉష గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ కళాశాలలో ప్రిన్సిపాల్ గా పనిచేసిన సయ్యద్ సలీం బుధవారం పదవి విరమణ పొందడంతో బాలుర కళాశాల ప్రిన్సిపాల్ కు ఇన్చార్జి బాధ్యతలు అప్పగించారు. ఈ సందరరేగా ప్రిన్సిపల్ ఉషా మాట్లాడుతూ అధ్యాపకులు, సిబ్బంది సహకారంతో కళాశాలలో ఉత్తమ ఫలితాలు సాధించేలా క ృషి చేస్తామన్నారు. అనంతరం అధ్యాపకులు, సిబ్బంది ప్రిన్సిపల్ ఉషను శాలువాతో ఘనంగా సన్మానించారు.

## వాటర్ ట్యాంక్ మరమ్మతుతో ఆదర్శనగర్ వాసులకు ఊరట



నేటి శుభోదయ వికారాబాద్ 01జనవరి : వికారాబాద్ పట్టణంలోని 23వ వార్డు ఆదర్శనగర్ కాలనీలో గత నాలుగు సంవత్సరాలుగా వాటర్ ట్యాంక్ కలెక్షన్ సరిగా లేకపోవడంతో త్రాగునీటి సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ సమస్య కారణంగా కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని గుర్తించిన స్థానిక నాయకులు చర్యలు తీసుకొని వాటర్ ట్యాంక్‌ను మరమ్మతులు చేయించారు. అలాగే నీటి సరఫరా సజావుగా జరిగేలా ట్యాంక్‌కు నల్ల కలెక్షన్ ఏర్పాటు చేయడంతో సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. వాటర్ ట్యాంక్ పనులు పూర్తికావడంతో ప్రస్తుతం కాలనీలో త్రాగునీటి సరఫరా మెరుగుపడింది. దీంతో ఆదర్శనగర్ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ, సమస్యను పరిష్కరించిన షేక్ గౌస్‌కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ చర్యతో ప్రజల అవసరాలకు స్పందించే నాయకత్వంపై విశ్వాసం మరింత పెరిగిందని స్థానికులు పేర్కొన్నారు

## జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు




నేటి శుభోదయ వికారాబాద్ 01 జనవరి : ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసిన జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐ పి ఎస్ జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐ పి ఎస్ గారు ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందరరేగా జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీస్ కుటుంబం మొత్తం ఒక కుటుంబంలా ఐక్యంగా ఉండాలని, పరస్పర సహకారం, క్రమశిక్షణతో ముందుకు సాగాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం ఎస్పీ గారు మాట్లాడుతూ, 2025 సంవత్సరంలో ఎన్నికల బందోబస్తు, కేసుల ఛేదన, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా భద్రత చర్యల అమలులో జిల్లా పోలీస్ సిబ్బంది



చూపిన అంకితభావం, సమర్థత అభినందనీయమని తెలిపారు. ప్రత్యేకించి క్లిష్ట పరిస్థితుల్లోనూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించిన అధికారులను, సిబ్బందిని ప్రశంసించారు. 2026 సంవత్సరంలో కూడా అదే ఉత్సాహం, నిబద్ధతతో పని చేస్తూ, కొత్త లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించేందుకు క ృషి



చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, డిజిటల్ టూల్స్, సైబర్ అవగాహనను మరింత విస్తృతంగా ఉపయోగించి నేరాలను నియంత్రించాలని సూచించారు. ప్రజలకు మరింత సమర్థవంతమైన, వేగవంతమైన, పారదర్శక సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని, ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ, పోలీస్ వ్యవస్థపై విశ్వాసం మరింత పెంచేలా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.రాములు నాయక్ గారు, డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొని నూతన సంవత్సర వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.

# 325 జర్నలిస్టు కుటుంబాల నివాస హక్కు కోసం రాజీలేని పోరాటం

### రాజ్యాంగపు నాలుగో స్తంభానికి గూడు లేదనటం భావ్యమా? నూతన సంవత్సరంలో మంత్రుల మనసులు మారాలని ఆకాంక్ష న్యాయం జరిగే వరకు ఉద్యమం ఆగదని టిడబ్ల్యూజేఎఫ్ స్పష్టం




ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజాస్వామ్యానికి కాపలాదారులుగా నిలిచే జర్నలిస్టులకే నేడు నివాస భద్రత లేకపోవడం అత్యంత దురద ృష్టకరమని, ఖమ్మంలోని 325 జర్నలిస్టు కుటుంబాల నివాస హక్కు సాధించే వరకు రాజీలేని పోరాటం కొనసాగుతుందని తెలంగాణ




వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్ హెచ్-2843) ఖమ్మం జిల్లా అధ్యక్షుడు టి. సంతోష్ చక్రవర్తి స్పష్టం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ నిర్వహించిన కేక్ కటింగ్ కార్యక్రమంలో ఆయన జర్నలిస్టులను ఉద్దేశించి మాట్లాడారు. నూతన సంవత్సరం కేవలం క్యాలెండర్ మార్పు మాత్రమే కాదని, జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, భద్రత కోసం మరింత ద ృఢమైన ఉద్యమాలకు నాంది కావాలని ఆయన అన్నారు. ఖమ్మం జిల్లాలో అర్హులైన 325 మంది జర్నలిస్టులకు 200 గజాల చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని, ఈ అంశాన్ని నిర్లక్ష్యం చేయడం సహించేది లేదని హెచ్చరించారు. ఇళ్ల స్థలాల అంశంలో పాలకులను, అధికారులను నిత్యం ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం సాగుతున్న పోరాటం రాజకీయ ప్రయోజనాల కోసం కాదని, వ్యక్తిగత లాభాల కోసం కూడా కాదని సంతోష్ చక్రవర్తి స్పష్టంగా తెలిపారు. ఇది సమాజానికి సేవ చేస్తున్న జర్నలిస్టుల జీవన భద్రత, వారి కుటుంబాల భవిష్యత్తు కోసం సాగిస్తున్న న్యాయపోరాటమని అన్నారు. ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమవకుండా కొనసాగితే ప్రశ్నించడం జర్నలిస్టు వ ృత్తి బాధ్యతేనని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా టిడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కోశాధికారి అరవపల్లి నగేష్ జన్మదిన వేడుకలను కూడా నిర్వహించారు. ఈ సందరరేగా నగేష్ గారికి జిల్లా అధ్యక్షుడు నూతన సంవత్సర శుభాకాంక్షలతో పాటు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఐక్యంగా, సంఘటితంగా ఉద్యమాన్ని మరింత ఉధ ృతం చేస్తామని టిడబ్ల్యూజేఎఫ్ నాయకత్వం స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నానబాల రామక ృష?, కోశాధికారి అర్వపల్లి నగేష్, ఉపాధ్యక్షులు అంతోటి శ్రీనివాస్, అమరబోయిన ఉపేందర్, కాసోజు శ్రీధర్, సుధాగాని కరుణాకర్, కప్పల మధు గౌడ్, కందరపోయిన నాగక ృష?, సంతోష్ , సతీష్ , కొదుమూరి భద్రయ్య, ఎలుగోటి వెంకట్, కరాటే వేణు, నాయిని స్వాతి, రాంబాబు, తుమ్మలపల్లి శ్రీనివాస్, షేక్ సోందుమియా, మల్లెల శిల్ప, కుంభం రవికుమార్, మణిదీప్, దిలీప్, తనుష్, వివేక్, నవీన్, అవినాష్, షకీల్, విగ్నేష్, నరేందర్, స్వర? కుమార్, కాశీరాం, అఖిల్, రఫీ, భూక్య విగ్నేష్, అశోక్, సందీప్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఇంట
# నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువ..!

నియోజకవర్గం నలుమూలల నుండి తరలివచ్చిన అశేష ప్రజానీకం..

కూటమి శ్రేణులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు..

అందరికీ నూతన సంవత్సరం వేళ ఆత్మీయ విందు ఏర్పాటు చేసిన..





కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె): నూతన సంవత్సరం పురస్కరించుకుని రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ కి శుభాకాంక్షలు తెలియజేయడానికి గురువారం వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. రాజమహేంద్రవరంలోని స్థానిక తిలక్ రోడ్డు వద్ద గల ఎమ్మెల్యే బల రామక ృష్ణ స్వగ ృహం వద్ద నూతన సంవత్సర వేడుకలను



అత్యంత ఘనంగా నిర్వహించారు. రాజానగరం నియోజకవర్గం నలుమూలల నుండి, ఇతర ప్రాంతాల నుండి తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో ఆ ప్రాంతమంతా కోలాహలంగా మారింది.. కాగా పలువురు అభిమానులు, జనసైనికులు ఎమ్మెల్యే బలరామక ృష్ణను నోట్ బుక్స్ తో తులాభారం నిర్వహించడం అందర్నీ ఆకట్టుకుంది. అందులోను ఎమ్మెల్యే సతీమణి, జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కోఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి చేతుల మీదుగా పుస్తకాలతో ఎమ్మెల్యే బలరామక ృష్ణను తూకం వేయించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ తులాభారం ద్వారా, మరియు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేయడానికి పుష్ప గుచ్ఛాలు పూల మాలలకు బదులుగా అభిమానులు కార్యకర్తలు తెచ్చిన వందలాది నోట్ పుస్తకాలను నిరుపేద విద్యార్థులకు పంపిణీ చేయించడం జరుగుతుందని బత్తుల ఆఫీస్ వర్గాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నేత నీరుకొండ వీరన్న చౌదరి, జనసేన సీనియర్ నాయకులు డాక్టర్ అడపా శ్రీనివాస్, జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, బత్తుల అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## వీరంశెట్టి సీతారాములు ఆధ్వర్యంలో ఘనంగా పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పుట్టినరోజు వేడుకలు





వైరా నేటి శుభోదయ: వైరా లో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పూవా ళ్ళ దుర్గ ప్రసాద్ జన్మదిన వేడుకలను పట్టణ నాయకులు వీరం శెట్టి సీతారాములు ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు .ఈ సందరరేగా కేక్ కట్ చేసిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఆస్ట్రేలియాలో ఉన్న పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ వాట్సప్ వీడియో కాల్ లో శుభాకాంక్షలు తెలపడం జరి.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు పోదిల హరినాథ్, వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు మరియు మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు పాల్గొన్నారు.ఈసందరంగా వారు మాట్లాడుతూ...ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ను బలోపేతం చేసి పార్టీ అభివ ృద్ధికి క ృషి చేసిన నిస్వార్థ కాంగ్రెస్ నాయకుడు కాంగ్రెస్ పార్టీలో అతను సుదీర్ఘ ప్రయాణం కొనసాగిస్తున్నారు వారు ఇలానే కాంగ్రెస్ పార్టీ అభివ ృద్ధికి క ృషి చేస్తూ ప్రజా సేవలో ఎప్పుడు ముందుండాలని వారికి ఆయురారోగ్యాలు,



అష్టైశ్వర్యాలు కలగాలని ఉన్నతమైన పదవులను అధిరోహించాలని మనసూర్తిగా కోరుకుంటూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారికి ప్రత్యేకమైన జన్మదిన శుభాకాంక్షలు... ఈ కార్యక్రమంలో రాంపూడి రోశయ్య, పాలేటి నరసింహారావు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, పల్లపు కొండలు, పణితి శ్రీను, నారపునేనిపల్లి సర్పంచ్ శీలం చంద్రశేఖర్ రెడ్డి, గొల్లపూడి క ృషా?రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఐవీ నాగేశ్వరరావు, పెద్దపోలు లక్ష్మయ్య, బొర్రా గోవిందరావు, పువ్వాళ్ళ రాము, కొల్లి రమేష్, ఆది ఆనందరావు, కర్నాటి హనుమంతరావు, పోటు మధు, వాడపల్లి రామారావు, మిట్టపల్లి శ్రీనివాసరావు, కొమరనేని కిరణ్, చెరుకూరి కిరణ్, తోటకూర గోపి, ఏదునూరి శ్రీను (బుజ్జి), షేక్ ఖమ్మం మీరా, షేక్ బీబా తోటకూర వీరబాబు, రేచర్ల వెంకటేష్, వాంకుడొౌతు భిక్యా, షేక్ పండు, నరవనేని బుజ్జి, తడికమళ్ళ నాగేశ్వరావు, కంభంపాటి సత్యనారాయణ, కర్లకంటి రాజా, సత్తెనపల్లి నరసింహారావు, తోటకూర నాగరాజు, చీమల రాకేష్, పాల్గొన్నారు....

## ముఖ్యమంత్రిని కలిసిన నిజామాబాద్ డిసిసి అధ్యక్షుడు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 01 నేటి శు భోదయ: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డిని గురువారం



హైదరాబాద్ లో వారి నివాసంలో నిజామాబాద్ డిసిసి అధ్యక్షులు కాట్ పల్లి నాగేష్ రెడ్డి కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు,బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.వారితో పాటు రాష్ట్ర ప్రభుత్వ సలహా దారులు మహమ్మద్ షబ్బీర్ అలీ,బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జి సునీల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పి ఎ సి చైర్మన్ గాంధీని మర్యాద పూర్వకంగా కలిసిన
### ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్,టీం సభ్యులు..





శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి.. : నూతన సంవత్సర సందరాన్నీ పురస్కరించుకుని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధి ని ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ గురువారం రోజు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందరరేగా డి ఎస్ ఆర్ కె ప్రసాద్ గాంధీ కి పుష్పగుఛరే అందించి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ , మియాపూర్ డివిజన్ చెందిన డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకట్రావు, ఎం ఆర్ కె చౌదరి, వినోద్ చౌదరి, శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్, రాము తదితరులు లు పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ సాంప్రదాయ శాలువాతో ఆయనను సత్కరించడం గౌరవం సదావేనకు చిహ్నం గా నిలిచింది.

## నూతన సంవత్సరంలో జిల్లా మరింత పురోగతి సాధించాలి
### అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 01 నేటి శుభోదయ: నూతన సంవత్సరంలో నిజామాబాద్ జిల్లా అన్ని రంగాల్లో మరింత పురోగతి సాధించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ఆకాంక్షించారు. నూతన సంవత్సరంను పురస్కరించుకుని గురువారం ఆయా శాఖల అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు అదనపు కలెక్టర్ ను ఆయన ఛాంబర్లో న్యూ ఇయర్ విషెస్ తెలియజేశారు. ఈ సందరరేగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లా ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు ప్రకటించారు. ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలు,అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని,అనుకున్న కార్యక్రమాలన్నీ విజయవంతం కావాలని ఆకాంక్షించారు.జెడ్పి సీఈఓ సాయాగౌడ్,ఆర్డీఓ రాజేంద్ర కుమార్,కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్,డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ,డీడబ్ల్యూఓ రసూల్ బీ,గిరిజన,వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖల అధికారులు నాగోరావు,నర్సయ్య,మార్కెటింగ్ శాఖ ఏ.డీ గంగవ్వ,కలెక్టరేట్లోని వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్లు పి.శ్రీనివాస్ రావు,భాస్కర్,బాలరాజు తదితరులు అదనపు కలెక్టర్ ను కలిసి న్యూ ఇయర్ గ్రీటింగ్స్ తెలిపారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా మంత్రి పొంగులేటి ప్రజా పాలన

## - తుంబూరు దయాకర్ రెడ్డి

## క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజా పాలనలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న తెలంగాణ రెవెన్యూ, గ ృహ



నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగింది. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాకు అందుతున్న సంక్షేమ పథకాల ఫలాలు నూతన సంవత్సరంలో కూడా ప్రతి అర్హుడికి చేరాలని దయాకర్ రెడ్డి ఆకాంక్షించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివ ృద్ధి కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకు వస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజా పాలనలో రెండేళ్ల కాలంలోనే "మంత్రి పొంగులేటి మార్క్" స్పష్టంగా కనిపిస్తోందని, సొంత నియోజకవర్గం పాలేరుతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఇతర నియోజకవర్గాల్లోనూ సంక్షేమ పథకాల అమలులో ఆయన ప్రత్యేక ముద్ర వేశారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ మెతుకు ఆనంద్



నేటి శుభోదయ వికారాబాద్ 01జనవరి :: వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మరియు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గారు, మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి గారిని హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. స్నేహపూర్వ వాతావరణంలో సాగిన ఈ సమావేశంలో పరస్పర అభినందనలు, శుభాకాంక్షలతో పాటు, ప్రాంతీయ రాజకీయాలు, పార్టీ భవిష్యత్ దిశపై ఆత్మీయంగా ముచ్చటించినట్టు తెలుస్తోంది. నాయకత్వం లో ఉన్న ఇతర బీఆర్ఎస్ పార్టీ నేతలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనగా, పార్టీ లోపల ఐక్యత, సహకారం కొనసాగుతుండటాన్ని ఈ భేటీ సూచిస్తున్నది.

# దర్గాలో ఘనంగా ఫాతేహాల

### భారీగా హాజరైన భక్తులు.

### దర్గా లో పాతేహాల సమర్పించిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి,

### బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయం ప్రతినిధి జనవరి 01: షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం పరిధిలోని హజరత్ జహంగీర్ దర్గాలో గురువారం ముజావర్ల ఆధ్వర్యంలో పాతేహల ముజావర్లు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ పాల్గొని జహంగీర్ పీర్ బాబాకు పాతేహల సమర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోపాల్ నాయక్, ముస్లిం పెద్దలు మహమ్మద్ తస్లీమ్, ఇతర ముస్లిం సోదరులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# థాయిలాండ్-మయన్మార్‌లో చిక్కుకున్న తెలుగు యువతకు విముక్తి

### కేంద్ర విదేశాంగ శాఖ సమర్థ చర్యలు - 297 మంది తెలుగు యువత రక్షణ


Minister of External Affairs
India
No. [illegible]/EAM/2025
December 2025
Dear Shri Arvind Dharmapuri Ji,
Please refer to your matter raised under Rule 377 in the Lok Sabha on 4 December 2025 regarding the need to safeguard the Telugu speaking youth who are trapped and trafficked with fake job offers by cybercrime syndicate abroad.
2. We are fully seized of your concerns. Our Embassies in Thailand and Myanmar have conveyed that a total of 2,545 Indian nationals were reported to have been trafficked to Tachileik, Shwe Kokko and Myawaddy near the Thailand Myanmar border, often using Thailand as a transit point. As a result of the concerted efforts by our Embassies, 2,390 Indian nationals have already been rescued so far. These include the reported cases of 316 persons from Telugu speaking regions of Andhra Pradesh and Telangana, out of whom 297 have so far been rescued.
3. Government of India accords utmost priority and remains committed to ensure safety, security and well-being of our nationals abroad. Our Embassies in Myanmar and Thailand have strongly taken up the cases of Indian nationals, who got lured by agents and got trapped in cybercrime activities, with the concerned authorities of these countries. Our Embassies continue to extend necessary consular assistance for the release and return of these Indian nationals to India.
4. I trust that the above adequately addresses your concerns.
With best wishes,
(Dr. S. Jaishankar)
Shri Arvind Dharmapuri
Member of Parliament
5, Balwant Rai Mehta Lane
New Delhi-110001
Contd...2/-
172, South Block, New Delhi-110011 Tel: 91-11-23011127, 23011165 E-mail: dirueam@mea.gov.in

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 01 నేటి శుభోదయ: నకిలీ ఉద్యోగాల పేరిట తెలుగు యువత అక్రమ రవాణా థాయిలాండ్–మయన్మార్ సరిహద్దు ప్రాంతాల్లోని టాచిలేక్,ష్వే కొక్కో,మయావాడీ ప్రాంతాలకు తెలుగు యువతను నకిలీ ఉద్యోగ ఆఫర్లతో మోసం చేసి,సైబర్ నేరాలకు బలవంతంగా పనిచేయిస్తున్న ఘటనలపై కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది.

### లోక్‌సభలో అంశం ప్రస్తావన - కేంద్రానికి ఫిర్యాదు

ఈ అంశాన్ని లోక్‌సభ సభ్యులు అరవింద్ ధర్మపురి లోక్‌సభ రూల్ 377 కింద ప్రస్తావించగా,దీనిపై విదేశాంగ శాఖ సమగ్రంగా స్పందించింది.2,545 మంది భారతీయులు అక్రమంగా తరలింపు విదేశాంగ శాఖ సమాచారం ప్రకారం,ఈ ఘటనల్లో మొత్తం 2,545 మంది భారతీయులు అక్రమంగా తరలించబడినట్లు గుర్తించారు.2,390 మంది భారతీయులకు విముక్తి భారత రాయబార కార్యాలయాలు(థాయిలాండ్,మయన్మార్)చేపట్టిన చర్యల ఫలితంగా ఇప్పటివరకు 2,390 మంది భారతీయులను విజయవంతంగా రక్షించారు. తెలుగు రాష్ట్రాల నుంచి 316 మంది బాధితులు ఈ ఘటనల్లో ఆంధ్రప్రదేశ్ - తెలంగాణకు చెందిన 316 మంది బాధితులుగా గుర్తింపు అందులో 297 మంది ఇప్పటికే సురక్షితంగా



రక్షించబడ్డారు.భారతీయుల భద్రతకు కేంద్రం అత్యున్నత ప్రాధాన్యత విదేశాల్లో ఉన్న భారతీయుల భద్రత,సంక్షేమం,హక్కుల పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని విదేశాంగ మంత్రి డా.ఎస్.జై శంకర్ స్పష్టం చేశారు.

# డిసెంబర్ 31 రాత్రి డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు: 130 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు




### పోలీస్ కమిషనర్ వెల్లడి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 01 నేటి శుభోదయ: డిసెంబర్ 31 నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో నిజామాబాదు, ఆర్మూర్,బోధన్ డివిజన్ లలో ట్రాఫిక్ విభాగం తనిఖీలు నిర్వహించగా 130 మంది వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారని నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య,ఐ.పి.ఎస్.,తెలిపారు.ప్రజల భద్రత కోసమే ఈ తనిఖీలు చేపట్టామని ఆయన వెల్లడించారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

హైదరాబాద్, నేటి శుభోదయ ::: జర్నలిస్టుల సంక్షేమానికి తాము కట్టుబడి ఉన్నామని, తన పరిధిలో పరిష్కారమయ్యే సమస్యలను తన ద ృష్టికి తెస్తే తప్పకుండా వాటిని పరిష్కరిస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. గురువారం





తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) ప్రతినిధి బ ృందం సచివాలయంలో సియంను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపింది. అలాగే యూనియన్ రూపొందించిన 2026 మీడియా డైరీని ఆయన చేతుల మీదుగా ఆవిష్కరింపజేసింది. ఈ సందర్భంలో జర్నలిస్టులకు నూతన సంవత్సర కానుకగా సంక్షేమ పథకాలు అందించాలని



యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ ముఖ్యమంత్రిని కోరగా ఆయన పై విధంగా స్పందించారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఐజేయు మాజీ అధ్యక్షులు దేవులపల్లి అమర్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ, ఐజేయు కార్యదర్శి వై.నరేందర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు కె. సత్యనారాయణ, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్కూరి రాములు, కార్యదర్శులు వి.యాదగిరి, కె. శ్రీకాంత్ రెడ్డి, కోశాధికారి యం. వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. కిరణ్ కుమార్, అజిత, చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్షులు యూసుఫ్ బాబు, ఫోటో జర్నలిస్ట్స్



అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.ఎన్. హరి, ఉర్దూ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి గౌస్ మోహియుద్దీన్, వీడియో జర్నలిస్ట్స్



అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి హరీష్ లు ఉన్నారు. అనంతరం రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార మరియు పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని యూనియన్ ప్రతినిధి బృందం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపింది.

### సీయంకు శుభాకాంక్షలు తెలిపిన శ్రీనివాస్ రెడ్డి

తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి గురువారం నాడు సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# షాద్నగర్ నియోజకవర్గం లో సర్పంచులను సత్కారిచినా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**హాజరైన మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి**
**బీఆర్ఎస్ ను నమ్మితే చిప్ప చేతికిచ్చారు..**
**గ్రామాలలో అభివ ృద్ధిని ధ్వంసం చేశారు..**
**కబ్జా కోరుల రాజ్యాంగ మార్చారు..**
**కొత్త సర్పంచులతో గ్రామాలను కొత్తగా తీర్చిదిద్దుదాం..**
**పార్టీలకు అతీతంగా అన్ని గ్రామాలకు నిధులు..**
**సర్పంచుల సత్కార సభలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**
**హాజరైన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, శివశంకర్ గౌడ్, సయ్యద్ సాదిక్ తదితరులు**
**వాళ్లు గెలవలేదు.. మనమే ఓడిపోయాం.. మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి**
**ఏక గ్రీవమైన సర్పంచులు గోపాల్ రెడ్డి తదితరులను ప్రత్యేకంగా అభినందించిన ఎమ్మెల్యే**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయం ప్రతినిధి జనవరి 01: అభివ ృద్ధి చేస్తారని నమ్మి పదేళ్లపాటు అధికారం చేతికి ఇస్తే బీఆర్ఎస్ నాయకులు చిప్ప చేతికిచ్చారని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ధ్వజమెత్తారు. పట్టణంలోని కుంట్ల రామిరెడ్డి గార్డెన్ లో ఇటీవల ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులకు సత్కార సభను నిర్వహించారు. కాంగ్రెస్ యువనేత కేకే క ృష? సహకారంతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో సన్మాన సభను భారీ ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో గ్రామాల అభివ ృద్ధి కోసం నిధులు ఇవ్వకుండా గ్రామ అభివ ృద్ధిని పూర్తిగా నిర్వీర్యం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో మాత్రం అలాంటి పరిస్థితి ఉండదని, చిత్తశుద్ధితో గ్రామాలను అభివ ృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికలు పూర్తయ్యాయి.. ఇక ఎవరితోనూ గొడవలు వద్దు.. పార్టీలకు అతీతంగా అన్ని గ్రామాలను అభివ ృద్ధి చేసేలా, అందరు సర్పంచులు కలిసికట్టుగా తమ పల్లెలను తీర్చిదిద్దేలా క ృషి చేద్దామని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. సర్పంచ్ గా గెలిచిన వ్యక్తి భవిష్యత్తులో ఎంపీటీసీ నుంచి మంత్ర పదవి దాకా ఏ పదవి నైనా సమర్థవంతంగా నిర్వహించగలుగుతాడని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలోనే ఉండి గ్రామ ప్రజల సమస్యలపై పూర్తిస్థాయిలో ద ృష్టి సారించాలని ఆయన సూచించారు. బీఆర్ఎస్ హయాంలో ఎమ్మెల్యేలతో సహా మాజీ ఎమ్మెల్యేలు, ఎంపిటిసిలు, జడ్పిటిసిలు, సర్పంచులు ఎవరికీ సరియైన గౌరవం దక్కలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అందరికీ సమ ప్రాధాన్యత ఇస్తుందని తెలియజేశారు. దౌర్జన్యానికి దిగిన కుటుంబ పాలనను ఎదిరించి ధైర్యంగా నిలబడి కాంగ్రెస్ ను అధికారంలోకి తెచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రుణపడి ఉండాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. రెండు సంవత్సరాలుగా ఎన్నికలు లేక గ్రామీణ ప్రాంతాలు పూర్తిగా వెనుకబడ్డాయని అన్నారు. గత ప్రభుత్వం నిధులు అందజేయకపోవడం వల్ల పంచాయతీలు ఆర్థికంగా పూర్తిగా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన నడుపుతూ అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉన్నారని ఈ సందర్భంగా అన్నారు. గెలిచిన సర్పంచులకు నిరంతరం అండగా ఉండి గ్రామాలను అభివ ృద్ధి చేసే బాధ్యత తాను తీసుకుంటానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని 105 మంది సర్పంచులకు, 80 మంది ఉపసర్పంచులకు, 175 మంది వార్డు సభ్యులకు పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ద్వారా క్యాలెండర్, ఇతర బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా అయ్యవారిపల్లి సర్పంచ్ గోపాల్ రెడ్డికి సన్మానానిస్తున్న సమయంలో ప్రత్యేకతగా ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచుల గురించి అభినందించారు. ఆ గ్రామాలకు ప్రభుత్వ తరఫున పూర్తి సహకారం అందజేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమానికి సహకరించిన కేకే క ృష?ను ఎమ్మెల్యే శంకర్ ప్రత్యేకంగా అభినందించారు.




### వాళ్లు గెలవలేదు.. మనమే ఓడిపోయాం..

### మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి..

నియోజకవర్గంలో చాలా చోట్ల బీఆర్ఎస్ గెలవలేదని, కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిందని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చాలా గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు చెప్పిన వినకుండా ఇద్దరు ముగ్గురు చొప్పున పోటీ చేయడం ద్వారానే ఓట్లు చీలిపోయి అవతలి పార్టీ గెలిచేందుకు అవకాశం ఏర్పడిందని అభిప్రాయపడ్డారు. లేకుంటే నూటికి నూరు శాతం ఫలితాలు నియోజకవర్గం నుంచి సాధించే వాళ్ళమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలలో ఎక్కడ చూసినా అధికార పార్టీ గురించే మాట్లాడుకుంటున్నారని అన్నారు. రేషన్ దుకాణాల ద్వారా ఇస్తున్న సన్న బియ్యం గురించి ప్రతి చోటా చర్చ నడుస్తుందని అన్నారు. అదేవిధంగా గతంలో కన్నా సర్వాంగ సుందరంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. నిధులు పెద్ద ఎత్తున వచ్చి గ్రామాలన్నీ అభివ ృద్ధి దిశగా ముందుకు నడవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఆరుగ్యారెంటీల ద్వారా గ్రామీణ ప్రజలకు ఎంతో మేలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా ఆయన క ృతజ్ఞతలు తెలిపారు. యువ నేత కేకే క ృష?, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, బాలరాజ్ గౌడ్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్. మాజీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్, రఘునాయక్, కాంగ్రెస్ పార్టీ మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన క ృషా?రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, జగదీష్ అప్ప,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చల్ల శ్రీకాంత్ రెడ్డి, గూడ విరేశ్, జంగా నర్సింహులు, హరినాథ్ రెడ్డి, చలి వెంద్రంపల్లి రాజు,మాజీ ఎంపీపీలు ఖాజా ఇద్రిస్, శివ శంకర్ గౌడ్,సీనియర్ నేతలు రఘునాయక్, చెంది తిరుపతి రెడ్డి, అగ్గనూర్ బస్వం , మాజీ కౌన్సిలర్ రాజేందర్ రెడ్డి, రాయికల్ శ్రీనివాస్, జాంగారి రవి, సర్పంచులు వెల్ జర్ల గ్రామ సర్పంచ్ ఆర్ బాబు నాయక్, కిషన్ నగర్ యాదమ్మ, లింగారెడ్డి గూడ రాజు, గుర్రం పల్లి ఈరని జంగయ్య, జాకరాం చంద్ర శేఖర్, పెంజర్ల ఎరొల్ల జగన్, చేగుర్ శ్రీశైలం, దేవుని బండ తండా శ్రీను నాయక్, అన్నారం లావణ్య , కొండాన్న గూడ అనురాధ సురేష్ గౌడ్, గంట్లవెల్లి శివ కుమార్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ట్రస్మా 2026 క్యాలెండర్ ఆవిష్కరణ




నేటి శుభోదయ వికారాబాద్ 01 జనవరి : వికారాబాద్ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ట్రస్మా ఆధ్వర్యంలో 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను గురువారం వికారాబాద్ పట్టణంలోని శ్రీ వివేకవాణి విద్యాలయం ఆవరణలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ట్రస్మా స్టేట్ కోర్ కమిటీ సభ్యుడు ఎం. నాగయ్య మాట్లాడుతూ, ప్రతి కొత్త సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాదీ ట్రస్మా ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్‌ను విడుదల చేయడం ఆనందకరమని తెలిపారు. 2026 సంవత్సరం ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలకు శుభప్రదంగా ఉండాలని, విద్యాసంస్థలు ఆర్థికంగా మరింత బలపడాలని ఆకాంక్షించారు. ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు అన్నీ ఒకే తాటిపై నిలబడితే ఎలాంటి సమస్యనైనా సమిష్టిగా పరిష్కరించుకోవచ్చని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, వికారాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ మద్దూర్ పాషా, ట్రెజరర్ సుధీర్‌తో పాటు వికారాబాద్ జిల్లాకు చెందిన ప్రైవేట్ స్కూల్ యాజమాన్య సభ్యులు, కరస్పాండెంట్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఘనంగా కంచర్ల పవన్ రెడ్డి జన్మదిన వేడుకలు..



మియాపూర్ నేటి శుభోదయ ప్రతినిధి.. : మియాపూర్ డివిజన్ చెందిన కంచర్ల పవన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ మియాపూర్ డివిజన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకట్రావు, ఎం ఆర్ కె చౌదరి, వినోద్ చౌదరి, శ్రీను, శ్రీకాంత్,



పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్, రాము తదితరులు కంచర్ల పవన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా డి ఎస్ ఆర్ కె ప్రసాద్ తో కలిసి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియ చేయడం జరిగింది. ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ సాంప్రదాయ బద్ధంగా శాలువాతో ఆయనను సత్కరించారు.

## జిల్లా అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దాం....

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జనవరి 1, నేటి శుభోదయ స్టేట్ బ్యూరో: జిల్లా అభివృద్ధికి కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం నూతన సంవత్సరం 2026 సందర్భంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, జిల్లా పౌర సంబంధాల అధికారి మాదంశెట్టి కృష్ణమూర్తి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, మండల తాసిల్దార్లు ఉద్యోగ సంఘాల నాయకులు వివిధ విభాగాల అధికారులు జిల్లా కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ మొక్కలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ జిల్లా అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దామని తెలిపారు. అధికారులకు, సిబ్బందికి నూతన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి ఆలయాన్ని దర్శించుకున్న అర్బన్ ఎమ్మెల్యే





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 01 నేటి శుభోదయ: ఇందూరు సనాతన ధర్మ పరిరక్షణే లక్ష్యంగా, హిందూ సంప్రదాయాలు-ఆచారాలే మన భారతీయ సంస్కృతికి పునాది అనే భావనతో, ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ఇందూరు నగరంలోని ప్రసిద్ధ శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయాన్ని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు,హారతులు నిర్వహించి,హిందూ సమాజం మరింత బలంగా నిలవాలని,సనాతన ధర్మం చిరకాలం వికసించాలని,అలాగే నియోజకవర్గంలోని ప్రజలందరూ ధర్మమార్గంలో నడుచుకుంటూ ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో,శాంతి సమృద్ధులతో జీవించాలని అమ్మవారిని మనసూర్తిగా ప్రార్థించారు. భారతదేశ ఆత్మ హిందుత్వమేనని, ఆలయాలు -ఆచారాలు-సంప్రదాయాలు మన సంస్కృతిని కాపాడే శక్తులని ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ఈ సందర్భంగా పేర్కొన్నారు.దేవాలయ సంరక్షణ,హిందూ సంప్రదాయాల పరిరక్షణకు తన వంతు బాధ్యతగా ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు.అమ్మవారి ఆశీస్సులతో ఇందూరు నగరం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి, ధార్మికంగా,సాంస్కృతికంగా ఆదర్శ నగరంగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ కిషన్,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోళ్ళ లక్ష్మి నారాయణ,బీజేపీ నాయకులు మఠం పవన్,పవన్ ముందడ,మరవర్ కృష్ణ,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాచమల్ల కవిత, భాస్కర్ లను సన్మానించిన,శ్రీశైలం గౌడ్



జనవరి 1 తలకొండపల్లి: నేటిశుభోదయ: తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామపంచాయతీలో స్థానిక ఎన్నికల్లో 1వ వార్డు సభ్యురాలుగా గెలిచిన రాచమల్ల కవిత,భాస్కర్ భారీ మెజారిటీతో గెలవడం జరిగింది. వెల్జాల్ గ్రామానికి చెందిన ఆయిల్ శ్రీశైలం గౌడ్ బిజెపి నాయకులు, కవిత భాస్కర్ దంపతులను శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేస్తూ గ్రామాభివృద్ధి తమ ధ్యేయంగా గెలిచిన 1వ వార్డు అభివృద్ధికై అనునిత్యం ప్రజలతో ఉంటూ ప్రజ సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధి మార్గంలో ముందుండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రాతికేయులు విషు?వర్ధన్ యాదవ్,కటికల నరసింహ యాదవ్తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పూజల హరికృష్ణ...



(నేటి శుభోదయ సిద్దిపేట రిపోర్టర్... లింగాల బాబు): హైదరాబాద్ లో సిద్దిపేట ఇంచార్జ్ మంత్రి వర్యులు, రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష?... పాత సంవత్సరానికి గుడ్‌బై చెప్పుతూ నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ సిద్దిపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఈ కొత్త ఏడాదిలో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన కోరుకున్నారు. అనంతరం సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచ్‌లు, కార్యకర్తలకు, అభిమానులకు, ప్రజలకు మరోసారి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## కొత్తూరులో న్యూ ఇయర్ జోష్

### వేడుకల్లో పాల్గొన్న ఫ్యూచర్ సిటీ కమిషనర్ సుధీర్ బాబు




**షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 01 : షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని నాట్కో జంక్షన్ వద్ద నూతన సంవత్సర వేడుకలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఫ్యూచర్ సిటీ కమిషనర్ జి. సుధీర్ బాబు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన పోలీసు సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి, అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మరియు శంషాబాద్ డీసీపీలు కూడా పాల్గొని, సిబ్బందిలో ఉత్సాహాన్ని నింపారు.కార్యక్రమంలో భాగంగా కొత్తూరు ఇన్‌స్పెక్టర్ నర్సయ్య, స్టేషన్ సిబ్బందితో కలిసి కమిషనర్ సుధీర్ బాబుకు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పోలీసు అధికారులందరూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసు అధికారులు, సిబ్బంది మరియు పలువురు పాల్గొన్నారు.**

# ఐక్యతకు ప్రతీక.. దర్గాలో ఫాతేహా..

### ఉర్సు ఉత్సవాలకు ముందు ముజావర్ల సంప్రదాయ కార్యక్రమం.. హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి తదితర ప్రముఖులు.. బాబాకు దట్టీల చెల్లింపు ద్వారా ప్రత్యేక మొక్కులు.. పెద్ద ఎత్తున హాజరైన భక్తులు, మీడియా ప్రతినిధులు బాబాకు చాదర్ సమర్పించిన నేతలు, భక్తులు



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 01 : షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలంలోని మతాల ఐక్యతకు ప్రతీకగా.. అన్ని మతాల సంప్రదాయాలను ఒకే చోట ఆవిష్కరించే వేదికగా నిలిచిన కొత్తూరు మండలం జహంగీర్ పేరు దర్గా లో ముజావర్లు ఉర్సు ఉత్సవాలకు ముందు నిర్వహించే పతేహా కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సర తొలి దినం, మరో వైపు ఉర్సు ఉత్సవాల ప్రారంభ సమయం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టు కేపీ, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సయ్యద్ సాధిక్, ఆల్ ఇండియా కృష? మహేష్ ప్రజా సేన అధ్యక్షుడు ఎండి ఖాదర్ గోరి, ఎమ్మెస్ సత్యనారాయణ, మిట్టు నాయక్, ఎన్ని మూల నర్వ సర్పంచ్ గోపాల్, తస్లీమ్ భాయ్, రషీద్ బాయ్, ఖాలెద్ బాయ్, షాహిర్ బాయ్ తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో బాబాకు దట్టీలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

### ఐక్యతకు ఆనవాలం..

జాంగిర్ పీర్ దర్గా ఐక్యతకు ఆనవాలమని కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు అభిప్రాయపడ్డారు. ఎక్కడ కనిపించని మతాల ఐక్యత జాంగిర్ పీర్ దర్గా కనిపిస్తుందని ఆయన వెల్లడించారు. ఉత్సవాలకు ముందు ముజావర్లు ఈ కార్యక్రమాన్ని చేపట్టడమే కాకుండా ప్రపంచ శాంతిని కోరుతూ నిత్యం ప్రార్థిస్తుంటారని అన్నారు. పురుష ఉత్సవాలకు ముందు ఆనవాయితీగా ఈ కార్యక్రమం జరుగుతుందని వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దర్గా అభివృద్ధికి తమ వంతు సహకారాన్ని అందిస్తామని వెల్లడించారు. ఉర్సు ఉత్సవాలు విజయవంతంగా జరగాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

# అన్నం పెడతాను.. అండగా ఉంటాను..

### విద్యార్థుల విజయమే నాకు ముఖ్యం.. షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం ప్రారంభం.. హాజరైన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి.. విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే, అధికారులు, నాయకులు ఇలాంటి ఎమ్మెల్యే దొరకడం కష్టం - మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి కితాబు ఎమ్మెల్యేపై ప్రిన్సిపల్ ప్రశంశసల వర్షం విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే తదితర శాఖల అధికారులు మీడియా ప్రతినిధుల భోజనం



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 01: ఆకలితో చదువుకునే అవసరం లేకుండా విద్యార్థులకు కడుపునిండా అన్నం పెడతాను.. వారికి అవసరమైన సదుపాయాలన్నింటిని అందిస్తాను.. నాకు కావలసింది వాళ్ళ విజయం.. ఆశించిన ఫలితం.. అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్ నగర్ పట్టణంలోని




ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని గురువారం ఆయన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, పట్టణ సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి, మండల ఎమ్మార్వో నాగయ్య, రూరల్ సిఐ శ్రీనివాస్, పలువురు ఎస్సైలు, కాంగ్రెస్ సీనియర్ నేతలు సయ్యద్ సాదిక్, ఎండి ఖాదర్ గోరి అదేవిధంగా మీడియా ప్రతినిధులు, కళాశాల లెక్చరర్లు, స్థానిక నాయకులు విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ వివిధ గ్రామాల నుంచి చదువుల కోసం వచ్చే పేద విద్యార్థుల కోసం నాయకులందరితో కలిసి ఈ మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే వివరించారు. అంతేకాకుండా కళాశాలకు అవసరమైన సదుపాయాలన్నిటిని కల్పిస్తానని, విద్యార్థుల చదువుకు పూర్తిస్థాయిలో సహకరిస్తానని వెల్లడించారు. దాతల సహకారంతో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం త్వరలోనే పూర్తవుతుందని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. ప్రస్తుతం కళాశాలలో విద్యార్థుల సంఖ్య 500 నుంచి 1000 వరకు చేరుకుందని, ఇది తాము సాధించిన విజయంగా భావిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి తదితరులు భోజనాలు చేశారు.

### ఇలాంటి ఎమ్మెల్యే దొరకడం కష్టం - మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి

ఇలాంటి ప్రయోజనాలు ఆశించకుండా విద్యకు పెద్దపీట వేస్తూ నియోజకవర్గంలో విద్యారంగానికి ఎనలేని సేవలు చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎంతైనా అభినందనీయులని స్థానిక మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అభినందించారు. మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని జూనియర్ కళాశాల విద్యార్థుల కోసం ఏర్పాటు చేయడాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. సొంత డబ్బులు పెట్టుకుని పెద్ద ఎత్తున కళాశాల నిర్మాణం కోసం కృషి చేస్తుండడం ఎవరివల్ల సాధ్యం కాదని అన్నారు. విద్యా రంగానికి ఎనలేని సేవలు చేస్తున్న వీర్లపల్లి శంకర్ లాంటి ఎమ్మెల్యే ఈ ప్రాంతంలో ఉండడం విశేషమని ఇలాంటి ఎమ్మెల్యే ఎవరు లేరని ఆయన కొనియాడారు. మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని విద్యార్థుల కోసం ప్రారంభించినందుకు అభినందిస్తూ విద్యార్థులు బాగా చదువుకొని కళాశాలకు మంచి మార్కులు తీసుకురావాలని ఆయన కోరారు.

### ఎమ్మెల్యే సహకారం మరపురానిది.. ప్రిన్సిపల్ సర్వేశ్వర్ రెడ్డి

ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్వహణకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అందిస్తున్న సహకారం మరుపు రానిదని కళాశాల ప్రిన్సిపల్ సర్వేశ్వర్ రెడ్డి అన్నారు. విద్యార్థులకు గత విద్యా సంవత్సరం మధ్యాహ్న భోజన వసతి ఏర్పాటు చేయడం వల్ల 40 శాతం నుంచి 76 శాతానికి ఫలితాలు పెరిగాయని ఆయన అన్నారు. భవిష్యత్తులో నూటికి నూరుశాతం ఫలితాలను సాధిస్తామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఇదంతా ఎమ్మెల్యే అందించిన సహకారంతోనే సాధ్యమైందని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ నాయకులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సర్వేశ్వర రెడ్డి, సీనియర్ లెక్చరర్స్ జ్ఞానేశ్వర్ రావు, ముజాహిద్ హాలీ, ఉమా , కరుణ ,తపతి శ్రీదేవి ,లక్ష్మి మల్లేష్ గౌడ్, కిషోర్, రాఘవేందర్, భాస్కర్, రాజు, సుమలత, జ్యోతి, స్వాతి, సంధ్య, అదేవిధంగా ఎమ్మార్వో నాగయ్య, రూరల్ శ్రీనివాస్, ఎస్సైలు రవీందర్ నాయక్ విజయ్ కుమార్ అదేవిధంగా స్థానిక నేతలు బాబర్, తిరుపతి రెడ్డి, రఘునాయక్, సయ్యద్ సాదిక్, ఎండి ఖాదర్ గోరి, జంగారెడ్డి, సర్పంచ్ బాబు నాయక్, ఉప సర్పంచ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సరిపడా యూరియా నిల్వలు

### ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### జిల్లాలో అందుబాటులో 13 వేల 453 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్

### యూరియా కొరత ఉంది అనే దుష్ప్రచారాలను రైతులు నమ్మవద్దు

### యూరియా స్టాక్ పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: సాగు చేసే రైతులకు సరిపడా యూరియా స్టాక్ జిల్లాలో అందుబాటులో ఉందని, రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు సకాలంలో యూరియా పంపిణీ చేసేందుకు అన్ని మండలాల్లో సమగ్ర చర్యలు చేపట్టామని, మార్క్ ఫెడ్ ద్వారా యూరియా నిల్వలను ప్యాక్స్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు), ప్రైవేట్ డీలర్లకు అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం మన ఖమ్మం జిల్లాలో 13 వేల 453 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, ఇప్పటివరకు రైతులకు 22 వేల 472 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసినట్లు కలెక్టర్ తెలిపారు. యూరియా పంపిణీ సంబంధిత అంశాలలో రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, జిల్లా యంత్రాగం, జిల్లా వ్యవసాయశాఖ యూరియా సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తోందని, ఎటువంటి సమస్యలు ఉన్నా, మీ మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పనులు ఇవ్వండి.. పంచాయతీలను మారుస్తాం..

### ఎమ్మెల్యేకు పెంజర్ల సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ విజ్ఞప్తి

### షాద్ నగర్ సర్పంచుల సన్మానసభలో ఎర్రోళ్ల జగన్ గళం




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయం ప్రతినిధి జనవరి01: అన్నా.. శంకరన్నా.. మా గ్రామాలలో ఎన్నో సమస్యలు ఉన్నాయి.. మీరు మాకు పనులు ఇవ్వండి.. వాటిని పూర్తి చేసి మా గ్రామాలను ఉత్తమ గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దుతాం.. అని కొత్తూరు మండలం పెంజర్ల సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ అన్నారు. పట్టణంలోని కుంట్ల రామిరెడ్డి గార్డెన్ లో జరిగిన సర్పంచ్ల సత్కార సభలో ఆయన మాట్లాడుతూ గ్రామాలలో గత ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల ఎన్నో సమస్యలు నెలకొన్నాయని, వాటిని వెంటనే తీర్చాల్సిన అవసరం ఉందని అన్నారు. అదేవిధంగా ప్రతి గ్రామంలో మహిళలకు పెన్షన్లు, ప్రతి ఇంటికి రేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సర్పంచులు గ్రామాలలో పనులు చేస్తే ఎమ్మెల్యేల విజయానికి ఢోకా ఉంటుందని, తద్వారా మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని పేర్కొన్నారు. పంచాయతీలకు పెద్ద ఎత్తున నిధులు ఇచ్చి సహకరించాలని ఆయన కోరారు. రేపు రానున్న ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల్లో పూర్తిస్థాయిలో సహకరించి ఎంపీపీలు, జడ్పిటిసిలు నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ వారు ఉండేలా కృషి చేస్తామని అన్నారు. పంచాయతీలు లేని గ్రామంలో పంచాయతీ భవనాల నిర్మాణానికి సహకరించాలని కోరారు..

# జనరల్ఇన్సూరెన్స్ పై అవగాహన కార్యక్రమం

### పాల్గొన్న మాగ్మ జనరల్ఇన్సూరెన్స్ మేనేజర్ వెంకటేశ్వర్లు
### నూతనపాలకవర్గానికి ఘనసన్మానం





చింతకాని, నేటి శుభోదయ ::: మండల పరిధిలోని తిమ్మినేనిపాలెం గ్రామ పంచాయతీలో కార్యాలయంలో మాగ్మ జనరల్ ఇన్సూరెన్స్ సీనియర్ మేనేజర్ కురుగుంట్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో భీమా గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కొమ్ము ప్రభు మరియు మేనేజర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భీమా అనేది ప్రతి ఒక్కరికీ అవసరమని తెలిపారు. ఇన్సూరెన్స్ లేకుండా వాహనం నడపడం నేరం, మరియు మనం లేకపోయినా మనకుటుంబానికి చేయూత అందిస్తుందని,భీమా అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా నూతన డెయిరీలను సర్పంచ్ ప్రభు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేనేజర్ గ్రామసర్పంచ్ పంచాయితీ కార్యదర్శి శశికళ మరియు పాలకవర్గాన్ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కూచిపూడి బుచ్చిబాబు, బి ఆర్ యస్ గ్రామ అధ్యక్షుడు షేక్ మదార్ వార్డు మెంబర్లు మునగాల హన్మంతరావు,బాబు గ్రామపెద్దలు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే 'బత్తుల' కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ అడపా శ్రీనివాస్

### ఇరువురిని గజమాలతో సత్కరించిన జనసైనికులు, కార్యకర్తలు





కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె): తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ జనసేన పార్టీ సీనియర్ నాయకులు, బూరుగుపూడి డాక్టర్ అడపా శ్రీనివాస్ గజమాలతో సత్కరించారు. నూతన సంవత్సరం వేడుకలు పురస్కరించుకొని గురువారం రాజమహేంద్రవరం లోని ఎమ్మెల్యే స్వగృహం నందు జరిగిన సంబరాల్లో డాక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమ అభిమాన నాయకుడు, రాజకీయ మార్గదర్శి అయిన ఎమ్మెల్యే బలరామకృష్ణను గజమాలతో సత్కరించారు. ఈ నేపథ్యంలో అదే గజమాలలోకి డాక్టర్ శ్రీనివాస్ ఎమ్మెల్యే బలరామకృష్ణ చేర్చుకోవడం, తనకు సన్నిహితుడైన శ్రీనివాస్ ను తగిన విధంగా గౌరవించడంతో జనసేన కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. అంతకుముందు ఎమ్మెల్యే బలరామకృష్ణ వెంకటలక్ష్మి దంపతులకు శ్రీనివాస్ పుష్పగుచ్చాన్ని అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు.

# నూతన సంవత్సరం సందర్బంగా సీఎం రేవంత్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన

### ఎం ఎల్ ఏ కూనంనేని సాంబశివరావు, సిపిఐ నాయకులు





హైదరాబాద్, నేటి శుభోదయ ::: నూతన సంవత్సరం 2026 సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు , సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ 2026 సంవత్సరం శుభప్రదంగా, అభివృద్ధి పథంలో సాగాలని వారు ఆకాంక్షించారు. ప్రజలకు, ప్రముఖులకు, అన్ని వర్గాల వారికి సుఖసంతోషాలు, సమృద్ధి కలగాలని కోరారు.

# తెలంగాణ యూనివర్సిటీ 2026 డైరీ,క్యాలెండర్ ని ఆవిష్కరించిన వైస్ ఛాన్సలర్ ఆచార్య టి.యాదగిరి రావు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 01 నేటి శుభోదయ : నూతన సంవత్సరం ఉద్యోగుల అందరి జీవితాలలో సుఖ శాంతులు వెల్లి విరియాలని తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య యాదగిరి రావు ఆకాంక్షించారు. ఈ ఏడాది ఉద్యోగులు మరింత ఐక్యంగా పనిచేసి వర్సిటీ ప్రతిష్ట పెంపొందించేలా చూడాలని కోరారు. గురువారం ఆయన చాంబర్ లో రిజిస్ట్రార్ యాదగిరి తో కలిసి వర్సిటీ 2026 నూతన క్యాలండర్,డైరీ లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్సిటీ సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాది డైరీలో విశ్వవిద్యాలయం సంబంధించిన ముఖ్యమైన సమాచారం,విద్యా కార్యక్రమాలు,ఇతర ఉపయోగకరమైన వివరాలు ఉన్నాయన్నారు. ఇది కేవలం ఒక డైరీ మాత్రమే కాదని ఇది మన సమిష్టి కృషిని,మన ప్రగతిని,మన నిరంతర శ్రమను ప్రతిఫలించే ప్రతీక అన్నారు. ఈ క్యాలెండర్ సంవత్సరంలో టీచింగ్,నాన్ టీచింగ్ సమన్వయంతో పనిచేసి రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో విశ్వవిద్యాలయాన్ని రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలపాలని తెలియజేశారు. ఈ డైరీ రూపకల్పనలో కృషిచేసిన పబ్లికేషన్ సెల్ సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పబ్లికేషన్ సెల్ డైరెక్టర్ డాక్టర్ సత్యనారాయణ రెడ్డి,ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య జీ.చంద్రశేఖర్,పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కే.సంపత్ కుమార్,యూజీసీ కోఆర్డినేటర్ ఆంజనేయులు,డీన్ లు లావణ్య,ఆపర?,రాంబాబు,ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్.ఆరతి,ఆచార్యులు,అధ్యాపకులు,బోధ నేతర సిబ్బంది,ఔట్సోర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### వీసీ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు

వర్సిటీ వీసీ ఆచార్య యాదగిరి రావు,రిజిస్ట్రార్ యాదగిరి కి అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ యూనివర్సిటీ టీచర్స్ తరపున పలువురు అధ్యాపకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వర్సిటీ అభివృద్ధిలో తాము అంకిత భావంతో పనిచేస్తున్నామనీ,అన్ని వేలలా అందుబాటులో ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆచార్యులు జీ.చంద్రశేఖర్,అపర్ణ, లావణ్య,ఆరతి,అతీక్,ఆంజనేయులు,రాంబాబు, నందిని, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# నందిపేట్‌లో ఎన్నికల హామీ అమలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 01 నేటి శుభోదయ: నందిపేట్ గ్రామ సర్పంచ్ ఎర్రం సిలిండర్ లింగం ఎన్నికల హామీని అమలు చేశారు. గతంలో ఒకే చోట పోస్టాఫీస్‌లో పెన్షన్లు ఇవ్వడంతో జనరద్దీ ఏర్పడి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనగా,ఆ సమస్యను దృష్టిలో ఉంచుకుని గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పెన్షన్ల పంపిణీ ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ రాంచందర్,వార్డు సభ్యులు,జీపీ సెక్రటరీ మహేందర్,గ్రామ పంచాయతీ సిబ్బంది,అధిక సంఖ్యలో పింఛన్ దారులు పాల్గొన్నారు.

# మధిర టౌన్ ఎస్సై వాక చంద్రశేఖర రావు ను వరించిన పోలీస్ సేవ పథకం



మధిర, నేటి శుభోదయ ::: పోలీసులకు న్యూ ఇయర్ పురస్కారాలు తెలంగాణ సర్కార్ ప్రకటించిందివిధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన 630 మంది పోలీసులకు పతకాలు ప్రకటించింది. దీనిలోని భాగంగా మధిర టౌన్ పోలీస్ స్టేషన్ లో పనిచేయుచున్న ఎస్సై వాక చంద్రశేఖర రావు విధి నిర్వహణలో వారు చేయుచున్న సేవలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారికి సేవ పథకం ప్రకటించినారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు , వారి సిబ్బంది, ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు.

# బిజెపి సీనియర్ నేత నీరుకొండ వీరన్న చౌదరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన కూటమి నేతలు..!

### మర్యాదపూర్వకంగా కలిసిన సంకల్పం సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ విద్యార్థులు..



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె): భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, సెయిల్ కమిటీ మాజీ డైరెక్టర్ నీరుకొండ వీరన్న చౌదరికి గురువారం పలువురు కూటమి నాయకులు, అభిమానులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కోరుకొండ, సీతానగరం, రాజనగరం మండలాల నుంచి వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు వీరన్న చౌదరిని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. అదేవిధంగా 'సంకల్పం' సర్వీస్ ఆర్గనైజేషన్ నిర్వాహకురాలు శ్రీమతి కనకదుర్గ, విద్యార్థులు ఆయనను కలుసుకున్నారు. అలాగే సీతానగరం మండలాలకు చెందిన సీనియర్ నాయకులు గెద్దాడ త్రిమూర్తులు, మద్దాల ఏసు పాదం, ఇండిగుమిల్లి చంద్రలీల, కోరుకొండ మండలానికి చెందిన చీర్ల ఆదివిష్ణు,తనకాల శ్రీనివాస్ నాయుడు, తిరుమల నాధుని వెంకటేశ్వరరావు, తగరంపూడి గణపతి, పచారి నరసింహమూర్తి, శ్రీనివాస్, తదితరులు వీరన్న చౌదరిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.





# కల్వరి షారోన్ చర్చిలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు..



నేటి శుభోదయ ప్రతినిధి: మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎం. ఎ నగర్ లో కల్వరి షారోన్ చర్చిలో నూతన సంవత్సర వేడుకలు సంఘ కాపరులు పాస్టర్ సుకుమార్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రెవ,, డా,, పి వై రత్నం యేసు దాసులను ఉద్దేశించి మాట్లాడుతూ వారికి లోక రక్షకుడు అయిన యేసు క్రీస్తు ప్రభువు మార్గంలో నడవవలెనని ఆయన వాక్యం ద్వారా తెలియ జేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ బండి రామకృష్ణ గౌడ్ ను శాలువా తో సత్కరించి ప్రార్థన చేసి ప్రభువు ఆశీర్వాదంను అందించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం ప్రేమ పూర్వక విందులో పాల్గొన్నారు.



### రాజ్ భవన్ లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బిల్డింగ్ కాంట్రాక్ట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నరమల్ల భాస్కర్

# టీజీ టెట్ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ అమలు

### – పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం, నేటి శుభోదయ ::: జనవరి 3 నుండి జనవరి 20 వరకు ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని పరీక్ష కేంద్రాలలో నిర్వహించే టీజీ టెట్ పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 7:30 గంటల నుండి సాయంత్రం 6:00 వరకు సెక్షన్ 163 బిఎన్ ఎస్ ఎస్ యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించ రాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు తో పాటు ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# జీహెచ్ఎంసీ కమిషనర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ



హైదరాబాద్ 01, జనవరి 2026: నేటి శుభోదయ: ఆంగ్ల నూతన సంవత్సర ను పురస్కరించుకుని కమిషనర్ శ్రీ ఆర్ వి కర?న్ కు జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్ లు , జోనల్ కమిషనర్ లు , విభాగాల అధిపతులు, డిప్యూటి, ఉద్యోగులు , సిబ్బంది కమిషనర్ కు జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్ లో శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో అదనపు కమిషనర్ లు అనురాగ్ జయంతి, హేమంత్ కేశవ్ పాటిల్,వినయ్ కృషా? రెడ్డి, రఘు ప్రసాద్, సుభద్ర దేవి,వేణుగోపాల్ రెడ్డి, పంకజ, గీతా రాధిక, సత్యనారాయణ , జోనల్ కమిషనర్ లు సంచిత్ గంగ్వార్, రాధిక గుప్తా, హేమంత్ కేశవ్ పాటిల్, అనురాగ్ జయంతి, ముకుంద రెడ్డి, ప్రియాంక అలా, బోర్కడే హేమంత్ సహదేవ్ రావు, అపూర్వ్ చౌహాన్, చంద్రకళ, ఎన్.రవికిరణ్, శ్రీనివాస్ రెడ్డి, విజిలెన్స్ ఏఎస్పీ నరసింహ రెడ్డి, సీసీపి శ్రీనివాస్, చీఫ్ ఇంజనీర్ లు భాస్కర్ రెడ్డి, సహదేవ్ రత్నాకర్, జ్యోతి , నిత్యానందు, ఎస్ఈ గోపాల్ చీఫ్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్ వెంకటేశ్వర రెడ్డి, ఫైనాన్సియల్ అడ్వైజర్ శరత్ చంద్ర, చీఫ్ మెడికల్ ఆఫీసర్ పద్మజ, అసిస్టెంట్ ఫుడ్ ఫుడ్ సేఫ్టీ కంట్రోలర్ మూర్తి రాజు, కంట్రోల్ రూం ఓఎస్డి అనురాధ, ప్రజా సంబంధాల అధికారి మామిండ్ల దశరథం, ఉద్యానవన అధికారి సునంద, కమిషనర్ పేషీ పిఎస్ రమణ, అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.





# పోలీసులకు న్యూ ఇయర్ పురస్కారాలు ప్రకటించిన తెలంగాణ సర్కార్

### విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన 630 మంది పోలీసులకు పతకాలు
### ముఖ్యమంత్రి సర్వోన్నత సేవా పతకానికి ఇంటెలిజెన్స్ ఎస్ఐ మహేష్ కుమార్ లఖాని ఎంపిక
### ఉత్తర్వులు జారీ చేసిన హెూం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆనంద్

హైదరాబాద్, నేటి శుభోదయ ::: నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 630 మంది పోలీసులకు పతకాలను ప్రకటించింది. ముఖ్యమంత్రి సర్వోన్నత సేవా పతకానికి ఇంటెలిజెన్స్ విభాగంలో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న మహేష్ కుమార్ లఖాని ఎంపికయ్యారు. ఇందుకు గాను ఆయనకు రూ.5 లక్షల రివార్డు అందజేయనున్నారు. ఈ మేరకు హెూం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇతర పోలీసు అధికారులకు 7 శౌర్య పతకాలు, 53 కఠిన సేవా పతకాలు, 16 మహెూన్నత సేవా పతకాలు, 94 ఉత్తమ సేవా పతకాలు, 459 సేవా పతకాలను ప్రభుత్వం ప్రకటించింది.

# జర్నలిస్టుల సమస్యలను అసెంబ్లీలో లేవనెత్తి చర్చిస్తాం..

### బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్



నేటి శుభోదయ ప్రతినిధి: కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ %ఎ% 143 టీజెఏఫ్ కమిటీ సభ్యులు కలిశారు. జర్నలిస్టులను విభజిస్తూ అక్రిడేషన్లలో ప్రభుత్వం కోత పెడుతూ తీసుకువచ్చిన జీవో 252 ను సవరించడంతో పాటు హెల్త్ కార్డులు, ఇంటి స్థలాల కేటాయింపు వంటి సమస్యలపై అసెంబ్లీ వేదికగా చర్చించాలని కోరుతూ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే ,బీఆర్ఎస్ ఎల్పీ విప్ కేపీ వివేకానంద ను కలిసి వినతి పత్రాలు సమర్పించడం జరిగింది. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే జర్నలిస్టుల సమస్యలపై అసెంబ్లీలో లేవదీసి చర్చిస్థాననీ ఎమ్మెల్యే హామీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కోల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కొలెపాక వెంకట్, నమస్తే తెలంగాణ జిల్లా స్టాపర్ రామారావు, భరత్ కళ్యాణ్, రవికిరణ్ జిల్లా ఉపాధ్యక్షులు సుగ్రీవుడు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎర్రోళ్ల బాబు, ఎర్రోళ్ల కృష?, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# 2026లో కృష్ణా జిల్లా మరింత అభివృద్ధి సాధించాలి

### కృష్ణాజిల్లా కలెక్టర్ డి. కె. బాలాజీ
### జిల్లా కలెక్టర్ బాలాజీ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన అధికారులు



మచిలీపట్నం, జనవరి 1 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) : నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ, 2026లో ఆయన నాయకత్వం లో కృష్ణా జిల్లా మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ జిల్లా కలెక్టర్ డీకే బాలాజీకి అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు నగరంలోని జిల్లా కలెక్టర్ వారి క్యాంపు కార్యాలయానికి విచ్చేసి కలెక్టర్ దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు, విద్యార్థులకు ఉపయోగపడే చిన్న సైజు బల్లలను పెద్ద మొత్తంలో అందించారు. జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖరరావు, కె.ఆర్.సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ హౌసింగ్ పీడీ పోతురాజు, బందరు, గుడివాడ, ఉయ్యూరు ఆర్డీఓలు కే స్వాతి, జి బాలసుబ్రమణ్యం, బిఎస్ హేలా షారోన్, డిఆర్డీఏ, మెప్మా, ఐసిడిఎస్ పిడిలు హరిహరనాథ్, సాయిబాబు, ఎం.ఎన్ రాణి, కృషా? విశ్వవిద్యాలయం ఉపకులపతి కూన రాంజీ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఉష, కలెక్టరేట్ ఏవో రాధిక, డిపిఓ జే అరుణ, ఉద్యాన, మత్స్య, పశుసంవర్ధక శాఖల అధికారులు జె జ్యోతి, నాగరాజా, చిన్న నరసింహులు, సాంఘిక, గిరిజన, వెనుకబడిన తరగతులు, వయోవృద్ధులు విభిన్న ప్రతిభావంతులు సంక్షేమ శాఖల అధికారులు షేక్ షాహిద్ బాబు, ఫణి ధూర్జటి, జి రమేష్, కామరాజు, డిఇఓ యు వి సుబ్బారావు, డిఎంహెచ్వో డాక్టర్ యుగంధర్, డీఎస్ఓ జీ మోహన్ రావు, అగ్నిమాపక శాఖ అధికారి ఏసురత్నం, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ ఆర్ వెంకట్రావు, పర్యాటక శాఖ జిల్లా మేనేజర్ రామ్ లక్ష్మణరావు, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి వెంకటేశ్వర్ ప్రసాద్, మచిలీపట్నం, తాడిగడప మున్సిపల్ కమిషనర్లు బాపిరాజు, నజీర్, పలువురు తహసీల్దారులు తదితర అధికారులు జిల్లా కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

# జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి టిటియూసీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ మోతే శోభన్ రెడ్డి దంపతులు హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు



హైదరాబాద్: జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి టిటియూసీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ మోతే శోభన్ రెడ్డి దంపతులు హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యాలతో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. నగర అభివృద్ధి, కార్మిక సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారంపై ముఖ్యమంత్రితో స్వల్పంగా చర్చించినట్లు వారు తెలిపారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## ఏపీలోని రేషన్ షాపుల్లో గోధుమ పిండి పంపిణీ ప్రారంభం

### రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కార్పొరేషన్ ఎం. డి. ఢిల్లీరావు



విజయవాడ, జనవరి 1 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) : రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ప్రయోగాత్మకంగా ఇవాల్టి నుంచి రేషన్ కార్డుదారులకు గోధుమ పిండి పంపిణీ చేస్తున్నారు. అర్బన్ ప్రాంతాల్లోని కార్డుదారులకు కిలో రూ.20కు గోధుమ పిండిని అందిస్తున్నామని ఏపీ పౌరసరఫరాల శాఖ కార్పొరేషన్ ఎండీ ఢిల్లీరావు తెలిపారు. ఇప్పటి వరకు దాదాపు 1800 టన్నుల గోధుమలను కేంద్రం ప్రభుత్వం నుంచి మన రాష్ట్రం తీసుకోలేదన్నారు. దీనిపై కేంద్రంతో మాట్లాడి గోధుమలు తీసుకుని, వాటిని మిల్లుల ద్వారా కాకుండా పాత పద్ధతిలో (తిరగలి ద్వారా) పిండి పట్టించి కార్డుదారులకు ఇస్తున్నామని చెప్పారు. దీని వల్ల గోధుమ పిండిలో పోషకాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. జిల్లా కేంద్రాల్లో గోధుమ పిండి పంపిణీ విజయవంతమైతే తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తామని చెప్పారు.

## మూడురోజుల్లో రూ.వెయ్యి కోట్ల మద్యం తాగేశారు



హైదరాబాద్, నేటి శుభోదయ ::: నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణలో మద్యం విక్రయాలు భారీగా పెరిగాయి. మూడు రోజుల్లోనే దాదాపు రూ.వెయ్యికోట్ల విలువైన మద్యం విక్రయాలు జరిగాయి. గత ఆరు రోజుల్లో రాష్ట్రంలో రూ.1,350 కోట్ల మద్యం విక్రయాలు జరిగినట్లు అధికారులు తెలిపారు. మూడు రోజుల్లో 8.30 లక్షల కేసుల లిక్కర్, 7.78 లక్షల కేసుల బీర్ల విక్రయాలు జరిగినట్లు పేర్కొన్నారు.

## కంబాల శ్రీనివాసరావు గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువ



నేటిశుభోదయ-గోకవరం.: నూతన సంవత్సర సందర్భంగా విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన, అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావుకి గురువారం నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు, అభినందనలు, వెల్లువెత్తాయి. బీజేపీ రాష్ట్ర కార్యదరి స్వప్న కుమారి, హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సి ఆఫ్ ఇండియా ఆంధ్ర, తెలంగాణ మహిళా చైర్మన్, టిడిపి జిల్లా ఎస్సీ సెల్ సెక్రెటరీ, ఆల్ ఇండియా షెడ్యూల్ కులాల సొసైటీ రాష్ట్ర మహిళా ప్రెసిడెంట్, డాక్టర్ ఖండవల్లి లక్ష్మీ, బీజేపీ జిల్లా ఎస్సి మోర్చా ప్రెసిడెంట్ తగరం సురేష్, రాజానగరం బీజేపీ మండల అధ్యక్షులు ఆళ్ల శివ నాగరాజు, ఉపాధ్యక్షులు వెంకట్ తో పాటు పలువురు ప్రముఖులు, రంపచోడవరం, జగ్గంపేట, రాజానగరం, రాజమహేంద్రవరం, కాకినాడ, నియోజకవర్గాల నుంచి బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, యూటీఎఫ్ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం, నాయిని బ్రాహ్మణ, గౌరీ సంఘం నాయకులు, దళిత సంఘం నాయకులు, ఎలక్ట్రికల్, ఆటో, లారీ యూనియన్ సభ్యులు, పలు మహిళా సంఘం నాయకులు, ఆలయాల కమిటీ సభ్యులు, పలు ఉద్యోగాల సంఘం నాయకులు, పంచాయతీ సిబ్బంది, అన్ని వర్గాల నుంచి ప్రజలు గోకవరం తంటి రోడ్డులోని సీఎండీ కార్యాలయానికి వచ్చి కంబాల శ్రీనివాసరావుకి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.





## బాసరలోని శ్రీ శ్రీ బాసర సరస్వతి ఆర్య వైశ్య నిత్యాన్నదాన సత్రం 9వ వార్షికోత్సవం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 01 నేటి శుభోదయ: సనాతన ధర్మ పరిరక్షణకు,సేవా కార్యక్రమాలకు చిరునామాగా నిలుస్తున్న నిజామాబాద్ ఆర్య వైశ్య యువజన సేవా సంస్థ ఆధ్వర్యంలో బాసరలోని శ్రీ శ్రీ బాసర సరస్వతి ఆర్య వైశ్య నిత్యాన్న సత్రం 9వ వార్షికోత్సవం అమ్మవారి కృపతో,భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది.ఈ పవిత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త హాజరై,ముందుగా శ్రీ బాసర జ్ఞాన సరస్వతి దేవి ఆలయమును దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ.. “అన్నదానం మహాదానం” అనే సనాతన హిందూ ధర్మ సూత్రాన్ని ఆచరణలోకి తీసుకువస్తూ,ప్రతిరోజూ వేలాది భక్తులకు అన్నప్రసాదం అందిస్తున్న ఆర్య వైశ్య సమాజ సేవలు అభినందనీయమని తెలిపారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు సనాతన ధర్మ విలువలను సమాజంలో మరింత బలపరుస్తాయని పేర్కొన్నారు.బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆశీస్సులతో విద్య,జ్ఞానం,వివేకం పెంపొందుతూ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని,అలాగే నిజామాబాద్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో,శాంతి సమృద్ధులతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆర్య వైశ్య యువజన సేవా సంస్థ సభ్యుల సేవాభావం ప్రశంసనీయమని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య నిజామాబాద్ పట్టణ సంఘ ప్రధాన కార్యదర్శి ఇల్లందుల ప్రభాకర్ గుప్తా,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోళ్ళ లక్ష్మి నారాయణ,బీజేపీ నాయకులు మఠం పవన్,పవన్ ముందడ,మరవర్ కృష?,ఆర్య వైశ్య యువజన నాయకులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నూతన ఉత్సాహంతో అభివృద్ధివైపు పయనించాలి..!

### ఎమ్మెల్యే జూలకంటి..



మాచర్ల : ఆర్ సి ఇన్చార్జ్ జనవరి 1బీనేటి శుభోదయ: నూతన సంవత్సరంలో సరికొత్త నూతన ఉత్సాహంతో ఆర్థిక ప్రగతి వైపు ప్రజలందరూ ప్రయాణించాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆకాంక్షించారు. గురువారం పట్టణంలోని వివిఎన్ గార్డెన్ లో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై, ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా స్థానిక పెద్దాంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ర్యాలీగా నెహ్రూనగర్ వివిఎన్ గార్డెన్ కు చేరుకున్నారు. వేడుకల్లో భాగంగా భారీ కేక్ కట్ చేసి, నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలకు, అధికారులకు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు, అభిమానులకు ఆయన అభివాదం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.., ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం గత ఏడాది వేల కోట్లు నియోజకవర్గ అభివృద్ధికి కేటాయించిందని.., తద్వారా కుప్పంతో సమానంగా నియోజకవర్గం ప్రగతి పదంలో ముందుకు సాగిందని ఆయన చెప్పారు. ప్రాంతాలు అభివృద్ధి చెందితేనే.., పల్నాడులో ఫ్యాక్షన్ ను రూపుమాపవచ్చునని ఆయన అభిలాషించారు. ఈ వేడుకలను కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పర్యవేక్షించారు.



## కొత్త సంవత్సరంలో సంక్షేమం,అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం

### గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గుడివాడ టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో.. ఘనంగా జరిగిన నూతన సంవత్సర వేడుకలు
### ఎమ్మెల్యే రాము - సుఖద శుభాకాంక్షలు తెలిపిన ప్రజలు, కూటమి శ్రేణులు.... అధికార ప్రముఖులు
### అభిమానులు రూపొందించిన 2026 - సంవత్సర క్యాలెండర్లు ఆవిష్కరించిన ఎమ్మెల్యే
### దివ్యాంగులతో కలిసి కేక్ కట్ చేసిన.... ఎమ్మెల్యే రాము దంపతులు



గుడివాడ జనవరి1 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ): నూతన సంవత్సరంలో సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయకత్వంలో తామంతా ముందుకు వెళ్తున్నామని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు.గుడివాడ టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో 2026 నూతన సంవత్సర వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, మరియు అధికార అనధికార ప్రముఖులు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము - సుఖద దంపతులకు పూల మొక్కలు, నోట్ పుస్తకాలు అందిస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ముందుగా రాజేంద్రనగర్ లోని స్వగృహంలో దేవాదాయ శాఖ అధికారులు ఎమ్మెల్యే రాముకు శుభాకాంక్షలు తెలియచేశారు,వేద పండితులు ఆశీర్వచనాలు అందించగా, క్రైస్తవ మత పెద్దలు, మైనార్టీ మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రజా వేదికలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభిమానులు పార్టీ నాయకులకు ఏర్పాటుచేసిన నూతన సంవత్సర భారీ కేక్ లను కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే రాము కట్ చేశారు. అభిమానులు ఏర్పాటు చేసిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్లను ఎమ్మెల్యే రాము ఆవిష్కరించారు. వేడుకల్లో భాగంగా దివ్యాంగ చిన్నారులు ఎమ్మెల్యే రాము దంపతులకు ప్రత్యేకంగా రూపొందించిన బహుమతులను అందించారు. వారితో కలిసి ఎమ్మెల్యే రాము దంపతులు న్యూ ఇయర్ కే కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మీడియాతో మాట్లాడుతూ ఎన్నో ఆశలు, ఆనందాలు, సంతోషాలను మోసుకువస్తున్న కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతున్నామన్నారు. నియోజకవర్గ ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరికీ ఎమ్మెల్యే రాము నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నూతన ఏడాది ప్రతి ఒక్కరి జీవితంలో సుఖ,సంతోషాలు, ఆనందాన్ని తీసుకురావాలని కోరుకుంటున్నానన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలిపేందుకు సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషిచేస్తోందన్నారు. సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ఈ కొత్త ఏడాదిలో తామంతా ముందుకు వెళ్తున్నామన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా గుడివాడ అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి అందరి భాగస్వామ్యంతో కృషి చేస్తామని ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు. ఆర్డీవో బాలసుబ్రమణ్యం, కమిషనర్ మనోహర్, గుడివాడ జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మ సీనియర్ టిడిపి నాయకులు పంద్రాజు సాంబయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్లు చాట్రగడ్డ రవికుమార్, పొట్లూరి రవి, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, నందివాడ మండల అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, గుడివాడ నియోజకవర్గ పరిధిలోని కూటమి నాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు, పలువురు ప్రముఖులు, పలు ప్రభుత్వ శాఖల అధికారులు ఎమ్మెల్యే రాము దంపతులకు, నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పిన వారిలో ఉన్నారు.





# ద్వేష రాజకీయాలకు చెక్

### రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం ఖమ్మంలో ప్రజా ర్యాలీ
### ప్రజాస్వామ్యానికి ప్రజల స్వరం “షుక్రియా షుక్రియా” నినాదాలతో ఉవ్వెత్తున స్పందన

ఖమ్మం, నేటి శుభోదయ ::: భాష, మతం, కులం, ప్రాంతం, లింగం పేరుతో సమాజంలో పెరుగుతున్న ద్వేష ప్రసంగాలు, ద్వేష నేరాలు దేశ ఐక్యతకు, ప్రజాస్వామ్య వ్యవస్థకు తీవ్ర ముప్పుగా మారుతున్నాయని రాజ్యాంగ పరిరక్షణ వేదిక జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ పేర్కొన్నారు. ద్వేషానికి అడ్డుకట్ట వేయడం దేశ హితం కోసమేనని, రాజ్యాంగ విలువలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని ఆయన స్పష్టం చేశారు. హేట్ స్పీచ్ అండ్ హేట్ క్రైమ్స్ నివారణకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ ఉత్తర్వు (జిఓ) తీసుకురావాలన్న నిర?యాన్ని స్వాగతిస్తూ, రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణంలో శాంతియుత ప్రజా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ వర్గాలకు చెందిన ప్రజలు, యువత, మేధావులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు. సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న అసత్య ప్రచారం, విద్వేష వ్యాఖ్యలు సమాజంలో విభజనను పెంచుతున్నాయని వక్తలు ఆందోళన వ్యక్తం చేశారు. భావప్రకటన స్వేఛను అడ్డం పెట్టుకుని ద్వేషాన్ని రెచ్చగొట్టే ప్రయత్నాలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని స్పష్టం చేశారు. ర్యాలీని ఉద్దేశించి సయ్యద్ సాదిక్ అలీ మాట్లాడుతూ “రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించింది. ద్వేష ప్రసంగాలు ఆ రాజ్యాంగ ఆత్మను దెబ్బతీస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ఈ అంశంపై తీసుకుంటున్న ముందడుగు ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుంది. దేశం బాగు కోసం మీరు ఆలోచిస్తే, దేశ ప్రజలు మీకోసం ఆలోచిస్తారు” అని అన్నారు. ఖమ్మం నగరంలోని ప్రధాన రహదారుల గుండా సాగిన ఈ ర్యాలీ పోలీసు శాఖ సమన్వయంతో ఎక్కడా ఉద్రిక్తతలకు తావు లేకుండా శాంతియుతంగా కొనసాగింది. “విద్వేషానికి చోటు లేదు, రాజ్యాంగమే మా దారి”, “విభజన కాదు, సమైక్యత కావాలి” వంటి నినాదాలు ప్రజల్లో చైతన్యం నింపాయి. ఈ ర్యాలీకి జర్నలిస్టులు, న్యాయవాదులు, విద్యావేత్తలు, పౌరహక్కుల కార్యకర్తలు మద్దతు తెలిపారు. హేట్ స్పీచ్‌పై చట్టం అవసరమే అయినప్పటికీ, మీడియా స్వేఛకు భంగం కలగకుండా, నిజమైన ప్రజాహిత విమర్శలను కట్టడి చేయకుండా స్పష్టమైన మార్గ దర్శకాలతో చట్టం అమలవ్వాలని వారు సూచించారు. అలాగే, హేట్ స్పీచ్ అండ్ హేట్ క్రైమ్స్ నివారణ దిశగా ముందడుగు వేసిన సిద్ధరామయ్య నేతృత్వంలోని కరా?టక ప్రభుత్వ చర్యలు దేశవ్యాప్తంగా చర్చకు దారి తీశాయని వక్తలు పేర్కొన్నారు. అదే స్ఫూర్తితో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం కూడా ఈ అంశాన్ని గంభీరంగా పరిగణించి ప్రభుత్వ ఉత్తర్వు (జిఓ) తీసుకురావడం అభినందనీయమన్నారు. ర్యాలీ మొత్తం “షుక్రియా షుక్రియా” నినాదాలతో మార్మోగింది. రాజ్యాంగ పరిరక్షణకు, దేశ హితం కోసం తీసుకునే బాధ్యతాయుత నిర?యాల పట్ల ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని ఈ నినాదాలు ప్రతిబింబించాయని నిర్వాహకులు పేర్కొన్నారు. సమైక్యతే లక్ష్యంగా, రాజ్యాంగమే దారిగా సాగిన ఈ శాంతియుత ప్రజా ర్యాలీ ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక పాలేరు నియోజకవర్గం బాధ్యులు నజురుద్దీన్ తిరుమలాయపాలెం మండల అధ్యక్షులు సైదా కూసుమంచి మండల అధ్యక్షులు ఖలీమ్ కొండపల్లి అధ్యక్షులు సుభాని ఖమ్మం రూరల్ అధ్యక్షులు గౌస్ పాషా మత పెద్ద ఇమామ్ .అబ్దుల్ ఘని రాజ్యాంగ పరిరక్షణ వేదిక గౌరవ సలహాదారులు సయ్యద్ ఇస్మాయిల్ పెంటూ సాహెబ్. ఇబ్రహీం. అబ్దుల్ ఘని. హుస్సేన్. తదితరులు పాల్గొన్నారు.














## తొమ్మిది రేకుల గ్రామంలో భగవద్గీత పారాయణం - క్యాలెండర్ ఆవిష్కరణ



కేశంపేట, నేటి శుభోదయ : మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామంలో గురువారం కిషన్ ప్రభు గీతా ధర్మ ప్రచార సమితి ఆశ్రమంలో ప్రతి నెలా జరిగే ఒకటవ తారీఖు కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి గంగాపురం ఆశ్రమం, తెలంగాణ-ఆంధ్ర రాష్ట్రాల సాధు పరిషత్ అధ్యక్షులు పరమాత్మ నందగిరి స్వాముల వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉమ్మంతాల మహేశ్వర్ , అయ్యప్ప రెడ్డి, హరికిషన్ రెడ్డి, శివరాములు, కిషన్ జీ, చెన్నంపల్లి లక్ష్మయ్య (జిల్లా అధ్యక్షులు), గురుబోధ రంగదాసు , శ్రీరాములు, నరసింహారెడ్డి, గుత్తి రంగయ్య, తొమ్మిది రేకుల సర్పంచ్ కరా?కర్ రెడ్డి పాల్గొన్నారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో గీతాభక్తులు, మహిళా భక్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా భగవద్గీత పారాయణం, లక్ష్మీ అష్టోత్తరాలు, విష? సహస్రనామాలు, గోవింద నామాలు, హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు.అనంతరం కిషన్ ప్రభు గీతా ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను పరమాత్మ నందగిరి స్వాముల వారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. తదుపరి సభలో స్వామివారు అందరూ ఆయురారోగ్యాలతో, నిండు సౌభాగ్యాలతో వర్ధిల్లాలని ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో గీతా ప్రచార సమితి మహిళా అధ్యక్షురాలు జూలపల్లి అనసూయ ముదిరాజు, మహిళా టీం సభ్యులు ప్రేమ, అలివేలమ్మ, మహాలింగమ్మ, రాములమ్మ, లక్ష్మమ్మ, స్వాతి, అండాలు, పుష్పమ్మ తదితరులు పాల్గొన్నారు.



నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



# మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన

## టిడిపి ఎస్సీ నాయకులు మరియు ప్రజా సంఘాల నాయకులు



మాచర్ల: ఆర్ సి ఇన్చార్జి జనవరి 1బీ నేటి శుభోదయ: ఈ నూతన సంవత్సరం అంతా అందరికీ మంచి జరగాలని,భగవంతుడు ఆయురారోగ్యాలు సుఖసంతోషాలు కలగజేయాలని, జీవితంలో సంతోషం, ఆనందం, సమాధానం విజయం నింపాలని, అన్ని రంగాలలో సంక్షేమ అభివృద్ధి జరగాలని తెలుగుదేశం పార్టీ ఎస్సీ నాయకులు, దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కుక్కమూడి ప్రసాద్ భగవంతుని కోరారు. గురువారం పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం మాచర్ల పట్టణంలోని వివిఎన్ గార్డెన్ నందు మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన సంవత్సర వేడుకలలో కుక్కమూడి ప్రసాద్, దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి,టిడిపి కార్యకర్త గుత్తివందనం పాల్గొని ఆయన చేతులకు నోట్ బుక్స్ అందజేస్తూ ఎమ్మెల్యే బ్రహ్మానంద రెడ్డికి నూతన సంవత్సర సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



# నూతన పుట్టు వస్త్రలంకరణ మహోత్సవంలో, శ్రీనివాస్ యాదవ్

## వెల్జాల్ 3వ వార్డు సభ్యుడు వట్టెల శేఖర్,శ్రీవాణి దంపతుల కూతురు, కుమారుడు ల నూతన పుట్టు వస్త్రలంకరణ మహోత్సవం



జనవరి1తలకొండపల్లి: నేటిశుభోదయ:: తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ 3వ వార్డు సభ్యుడు వట్టెల శేఖర్,శ్రీవాణి దంపతుల కూతురు వర్షిక,కుమారుడు హర్షవర్ధన్ యాదవ్ ల నూతన పుట్టు వస్త్రలంకరణ మహోత్సవం మిడ్జిల్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తలకొండపల్లి మాజీ ఎంపీపీ. సిఎల్ శ్రీనివాస్ యాదవ్, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు హాజరరై వర్షిక, హర్షవర్ధన్ యాదవ్ ను ఆశీర్వదించడం జరిగింది.కార్యక్రమంలో తలకొండపల్లి మండల పత్రిక రిపోర్టర్లు,శంకర్, వెంకట్ రెడ్డి,విష?వర్ధన్ యాదవ్,విజయ్ కుమార్ యాదవ్,బాలరాజు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,వానరాశి వెంకటేష్,శివవిజయ్ కుమార్,నరేందర్ గౌడ్,రాజు గుప్తా,యాదయ్యా, తిరుపతి, జంగయ్య, వెంకటయ్య, శంకరయ్య,మాజీ వార్డు సభ్యులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీ శ్రీవల్లీకి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిసిన ఎంపీడీఓ



నేటిశుభోదయ-గోకవరం.: నూతన సంవత్సర సందరరేగా గోకవరం ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు ని గురువారం పలువురు అధికారులు వైసీపీ నాయకులు పలువురు ప్రజలు కలసినూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందరరేగా గోకవరం మండల ఎంపీడీఓ ఎం. గోవిందు, డిప్యూటీ ఎంపీడీఓ, పలువురు సచివాలయ సిబ్బంది, పంచాయతీ అధికారులు, జట్టు కార్మిక సంఘాలు, వైసిపి కార్యకర్తలు నాయకులు ప్రజలు ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబును కలసి అభినందించడం జరిగింది. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఈ కొత్త సంవత్సరం గోకవరం మండల ప్రజలందరికీ మేలు జరగాలని ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు వచ్చిన వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

# సమిష్టిగా కృషి చేసి పార్టీని మరింత బలోపేతం చేయాలి

## గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్



గన్నవరం, జనవరి 1 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) గన్నవరం నియోజకవర్గంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు అందరూ సమిష్టిగా కృషి చేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పిలుపునిచ్చారు. గన్నవరం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గురువారం గన్నవరం మండల టిడిపి ఆధ్వర్యంలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో ఎమ్మెల్యే వెంకట్రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందరరేగా టిడిపి నాయకులతో కలిసి యార్లగడ్డ కేకు కోసి కొత్త సంవత్సర వేడుకలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలందరికీ ఎమ్మెల్యే యార్లగడ్డ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అధికారులు ఎమ్మెల్యేను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం పార్లమెంటరీ కమిటీకు గన్నవరం నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం పొందిన ఏడుగురు కమిటీ సభ్యులను ఈరోజు యార్లగడ్డ సన్మానించారు. అనంతరం గన్నవరం నియోజకవర్గం నుండి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎంపిక చేసిన 50 మంది ఉత్తమ కార్యకర్తలకు గౌరవ సూచకంగా సర్టిఫికెట్లను అందచేశారు. ఈ సందరరేగా యార్లగడ్డ మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో ఎన్ని ప్రతికూల పరిస్థితులు ఎదురైనా కార్యకర్తలు ఎదురొడ్డి నిలిచి తెలుగుదేశం పార్టీని నిలబెట్టారని కొనియాడారు. గత ఎన్నికల్లో వైసీపీ మెజార్టీ వచ్చిన గ్రామాల్లో పార్టీని మరింత బలోపేతం చేసి రాబోయే రోజుల్లో టిడిపి మెజార్టీ సాధించేలా కృషి చేయాలని నాయకులకు కార్యకర్తలకు సూచించారు. గన్నవరం నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా ముందుకు సాగుతున్నట్లు పునరుద్ఘాటించారు. నియోజవర్గంలో నాలుగు భవనాలు కట్టి పది రోడ్లు వేస్తే అభివృద్ధి అనుకోవటం భావ్యం కాదని చదువుకున్న ప్రతి ఒక్కరికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించినప్పుడే నియోజకవర్గం అభివృద్ధి చెందినట్లుగా భావించాల్సి ఉంటుందన్నారు. గన్నవరం నియోజకవర్గంలో అంకితభావంతో పనిచేసిన అన్ని వర్గాల నాయకులకు పార్టీ పదవుల్లో స్థానం కల్పించామని తెలిపారు. నామినేటెడ్ పోస్టుల్లో నియోజకవర్గానికి తీరని అన్యాయం జరిగిందని ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లినట్టు యార్లగడ్డ వివరించారు. బడుగు బలహీన వర్గాలకు ప్రతినిత్యం కల్పిస్తూ పేదవారిని సైతం మంత్రులు, ఎమ్మెల్యేలు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని ఎమ్మెల్యే వెంకట్రావు పేర్కొన్నారు. ఎస్సీ వర్గానికి చెందిన బాలయోగిని లోక్సభ స్పీకర్గా చేసిన సంగతిని సందరరేగా గుర్తు చేశారు. బుడమేరు ఆక్రమణలను తొలగించేందుకు నాయకులు, కార్యకర్తలు అధికారులకు సహకరించాలని ఎమ్మెల్యే సూచించారు. గడచిన ఏడాది కాలంలో ఎన్నో ప్రజా సమస్యల పరిష్కరించామని ఇదే స్ఫూర్తితో నూతన సంవత్సరం ప్రజా సమస్యల పరిష్కరిస్తూ ప్రజలకు మరింత చేరువకావాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ ఉద్యోగులు, పోలీస్ అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందరరేగా టిడిపి నాయకులు రూపొందించిన క్యాలెండర్ల డైరీలను ఎమ్మెల్యే యార్లగడ్డ ఆవిష్కరించారు.







# అనాథాశ్రమాల్లో పిల్లలకు నోట్ బుక్స్, పెన్నులు,పండ్లు పంపిణీ చేసిన పోలీస్ కమిషనర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 01 నేటి శుభోదయ: గురువారం నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య,ఐ.పి.ఎస్.,చిన్న పిల్లల అనాథాశ్రమాలను సందర్శించి,అక్కడి పిల్లలకు నోట్ బుక్స్,పెన్నులు,పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన పిల్లలతో మమేకమై,వారి భవిష్యత్తు లక్ష్యాలపై మాట్లాడారు.పిల్లలు విద్యలో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ,ఇలాంటి సేవా కార్యక్రమాలు ఇకనుండి కొనసాగుతాయని తెలిపారు.ఈ సందరరేగా చిల్డ్రన్స్ హోమ్ ఫర్ గర్ల్స్ (బాల సధన్),శిశు గృహ స్పెషలైజ్ అడాప్షన్ సెంటర్,హియరింగ్ ఎంపెయిర్ అనాథాశ్రమాలు పర్యవేక్షణ చేశారు.ఈ సందరరేగా అదనపు డీసీపీ (అడ్మిన్)జి.బస్వారెడ్డి,4వ టౌన్ ఎస్.హెచ్.ఓ సతీష్ కుమార్,3వ టౌన్ ఎస్.ఐ హరిబాబు,అనాథ ఆశ్రమాల సూపర్డెంట్లు వినోద,శోభారాణి,అనిత తదితరులు పాల్గొనడం జరిగింది.



# హైదరాబాద్ ప్రెస్ క్లబ్ నూతన డైరీ ఆవిష్కరించిన

## - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.



నేటి శుభోదయ హైదరాబాద్, జనవరి 1: : హైదరాబాద్ ప్రెస్ క్లబ్ 2026 సంవత్సరానికి రూపొందించిన నూతన డైరీ ని ముఖ్యమంత్రి ఏ .రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. సచివాలయంలోని ఆయన కార్యాలయంలో గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రెస్ క్లబ్ కార్యవర్గానికి రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జర్నలిస్టుల సంక్షేమానికి తమ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని, వారి సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తుందని ముఖ్యమంత్రి ఈ సందరరేగా చెప్పారు. జర్నలిస్టులను అన్ని విధాల ఆదుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎస్. విజయకుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేష్ వరికుప్పల, ఉపాధ్యక్షులు ఏ .రాజేష్, అరుణ అత్తలూరి, జాయింట్ సెక్రెటరీలు చిలుకూరి హరిప్రసాద్, వర్దేల్లిబాపూరావు, ఈసీ సభ్యులు ఎన్ .ఉమాదేవి, మర్యాద రమాదేవి, రాజేశ్వరి కళ్యాణం, శంకర్ సిగ, ముత్యాల సత్తిబాబు, నాగరాజు వనం, ఎన్. శ్రీనివాసరెడ్డి ,అశోక్ దయ్యాల, అమిత్ బట్టు సహా హైదరాబాద్ ప్రెస్ క్లబ్ పూర్వ ప్రధాన కార్యదర్శి ఆర్. రవి కాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఇదే సందరరేగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రెస్ క్లబ్ పక్షాన ఒక వినతి పత్రాన్ని బ పాలకమండలి సమర్పించింది. ముఖ్యమంత్రి దీనిపై సానుకూలంగా స్పందించారు. ఈ సందరరేగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధానకార్యదర్శులు విజయ కుమార్ రెడ్డి రమేష్ వరికుప్పల మొక్కను అందజేసి శాలువాతో ఈ సందరరేగా సత్కరించారు.



# మార్చి 31 వరకు పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల దరఖాస్తు గడువు పొడిగింపు

## జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి ఎం. రవీందర్

మంథని/పెద్దపల్లి జనవరి -01 నేటి శుభోదయ: పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు దరఖాస్తు గడువు మార్చి 31 వరకు పొడిగించడం జరిగిందని జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి ఎం. రవీందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న అర్హులైన ఎస్సీ, ఎస్టీ ,బీసీ , మైనారిటీ విద్యార్థిని, విద్యార్థులు, 2025 -2026 సంవత్సరానికి ప్రభుత్వం అందించే పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల కు దరఖాస్తులు గడువు ఉపయోగిస్తున్నట్లు కళాశాలల ప్రిన్సిపాల్స్ తమ కళాశాలల్లోనీ విద్యార్థులు అందరూ వారి అర్హతలను బట్టి ఉపకార వేతనాలను www.telanganaepass.cgg.gov.in వెబ్ సైట్ లో ప్రెష్, రెన్యువల్ దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులు దరఖాస్తు చేసుకునేలా ఆయా కళాశాల ప్రిన్సిపాల్ ప్రధానోపాధ్యాయులు బాధ్యత వహించాలని జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి ఎం. రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: భవిష్యత్తులో ఎదురైయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ కొత్త ఉత్సాహంతో ముందుకు సాగాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆకాంక్షించారు. నూతన సంవత్సర వేడుకలను సీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా పోలీస్ శాఖ తరపున పోలీస్ సిబ్బందికి, హోంగార్డ్, ప్రజలందరికీ ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో జిల్లా పోలీస్ యంత్రాంగం చేసిన సమిష్టి కృషి ఫలితమే నేడు సంతోషకరమైన వాతావరణంలో వేడుకలు జరుపుకుంటానమని అన్నారు. సమాజ శ్రేయస్సు కోసం జిల్లా పోలీసు యంత్రాంగం ఇదే స్ఫూర్తితో ముందుకు సాగలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం, ఏసీపీలు, అర్ఐలు, సిఐలు, ఎస్సైలు, పోలీస్ కమిషనర్ కార్యాలయ మినిస్ట్రీయల్ స్టాఫ్, పాల్గొన్నారు.



# శ్రీ లక్ష్మీనరసింహా స్వామిని దర్శించుకున్న, ఎస్సై శ్రీకాంత్



జనవరి 1 తలకొండపల్లి: నేటిశుభోదయం: తలకొండపల్లి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి,మరియు శివాలయంలో నూతన సంవత్సరం సందరరేగా దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తలకొండపల్లి ఎస్సై ఏ శ్రీకాంత్ స్వామివారిని దర్శనం చేసుకోవడం జరిగింది, ఎస్సై మాట్లాడుతూ ఈ ఆంగ్ల నూతన సంవత్సరంలో ప్రజలందరూ ఆనందంగా ఆర్థికంగా లాభపడి సుఖ సంతోషాలతో ఉండాలని, ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నూకం కోటీశ్వర్, వార్డు సభ్యుడు ఇటమోని వెంకటేష్, ఆలయ అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అధికారులతో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించిన పోలీస్ కమీషనర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 01 నేటి శుభోదయ: గురువారం నిజామాబాద్ ఏ.ఆర్ హెడ్ క్వార్టర్స్ నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు పరిధిలోని అధికారులతో నూతన సమత్సరం వేడుకలు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య,ఐ.పి.యస్ ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందరరేగా పోలీస్ కమీషనర్ సిబ్బంది అందరికి ఆంగ్ల నూతన సంవత్సర - 2026 శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కొత్త సంవత్సరంలో సిబ్బంది అందరూ నేరాల నియంత్రణకు కృషి చేయాలనిఅందుకోసంఒకప్రణాళికను రూపొందిచుకొని ,నేరాల నియంత్రణ కోసం ప్రతీ సిబ్బంది తమ పై అధికారులు సూచనలను తూ.చ తప్ప కుండా పాటించాలని తెలియజేశారు.ప్రధానంగా చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ప్రధాన దృష్టిసారించాలని,కోర్టు కేసుల విషయంలో సత్వరంగా స్పందించాలని, పెట్రోలింగ్ వ్యవస్థను పటిష్ట పర్చాలని,నిఘా వ్యవస్థను ముమ్మరం చేయాలని సూచించారు.ఈ సందర్భంగా నిజామాబాదు,ఆర్మూర్,బోధన్ డివిజన్ ల సిబ్బంది, ట్రాఫిక్ సిబ్బంది,అర్ముడ్ రిజర్వ్ సిబ్బంది,స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది,పోలీస్ కార్యాలయం సిబ్బంది, అలైట్ బ్రాంచ్ సిబ్బంది తదితరులు అందరూ పోలీస్ కమీషనర్ కి నోట్ బుక్స్,పెన్నులు ఇచ్చి కలవడం జరిగింది.ఈ సందర్భంగా నిజామాబాద్ అదనపు డీ.సీ.పీ (అడ్మిన్) జి.బస్వారెడ్డి,అదనపు డీ.సీ.పీ(ఏ.ఆర్)రామచంద్ర రావు,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఆసియా బేగం,నిజామాబాద్, ఆర్మూర్,బోధన్,సైబర్ క్రైమ్,ట్రాఫిక్ ఎ.సి.పిలు రాజ వెంకటరెడ్డి,వై.వెంకటేశ్వర రెడ్డి,పి.శ్రీనివాస్, వై.వెంకటేశ్వర్లు,మస్తాన్ అలీ,సూపరెండెంట్లు శంకర్,బషీర్ అహ్మద్,శ్రీనివాస్,రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్,తిరుపతి,సతీష్,ఎం టి ఓ శేఖర్ బాబు,సి.ఐలు,ఆర్.ఎస్.ఐ లు,సి.సి.ఆర్బి,స్పెషల్ బ్రాంచ్ ఎస్సైలు,అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్హెచ్వోలు,ఎస్.ఐ లు,ఐ.టీ కోర్ సిబ్బంది,పి.సి.ఆర్ సిబ్బంది,సి.పి.ఓ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.





# అవినీతి జీరో లెవల్ తీసుకురండి

## కలెక్టర్ స్నేహ శబరీష్ స్పష్టమైన సందేశం



హన్మకొండ, నేటి శుభోదయ ::: అవినీతి సొమ్ముతో సంతోషం ఉండదు, ఉన్నదాంట్లో సంతృప్తి నేర్చుకోండని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ప్రభుత్వ ఉద్యోగులకు స్పష్టమైన, కఠినమైన హెచ్చరిక చేశారు. నూతన సంవత్సర సందరరేగా జ్వాల, లోక్ సత్తా సంయుక్త ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆవరణలోని తెలంగాణ తల్లి విగ్రహం ముందు నిర్వహించిన అవినీతి వ్యతిరేక ప్రతిజ్ఞ కార్యక్రమంలో కలెక్టర్ స్నేహ శబరీష్ తొలి సంతకం చేసి అవినీతికి పాల్పడనంటూ అధికారికంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఇవ్వాల్సిన సాలరీకంటే ఎక్కువగానే ఇస్తోందని, అయినా లంచాలకు పాల్పడితే చర్యలు కఠినంగా ఉంటాయని ఆమె స్పష్టం చేశారు. అవినీతితో ఎంత సంపాదించినా శాంతి, సంతోషం ఇవ్వదు అని హితవు పలికారు. సీసీ కెమెరాల అమలు, పారదర్శక పాలనతో అవినీతిని నియంత్రిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలు అవుతున్నాయని ఆమె పేర్కొన్నారు. జ్వాల సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, లోక్సత్తా వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సుంకరి ప్రశాంత్ మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి 8 దశాబ్దాలు గడిచినా అవినీతి తగ్గకపోవడం బాధాకరం అన్నారు. క్యాలెండర్లలో అంకెలు మారుతున్నాయి గానీ, ప్రభుత్వ శాఖల్లో లంచాల సంస్కృతి ఇంకా మారలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అవినీతిపరులకు శిక్ష పడేలా పౌరులను చైతన్యం చేస్తామని, నిజాయితీ గల ఉత్తమ అధికారులను ప్రతి ఏటా సన్మానిస్తాం అని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, ఎల్.బి. కాలేజ్ ఎన్సీసీ ఆఫీసర్ కెప్టెన్ ముంద్రాటి సదానందం, ఎన్.ఎస్.ఎస్ ఆఫీసర్ శ్రీనివాస్, లోక్సత్తా అండ్ జ్వాల సభ్యులు బుర్రి కృష?మూర్తి, పొట్లపల్లి వీరభద్ర రావు, కామిడి సతీష్ రెడ్డి, బుద్దే సురేష్, శేషిదర్ రెడ్డి, శంకుమార్, ఎన్సీసీ, ఎన్. ఎస్. ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ నేతృత్వంలో హనుమకొండలో నిజాయితీకి బలమైన ముద్ర పడింది. ఇది మాటలకే పరిమితం కాకుండా, చర్యలతో అమలయ్యే అవినీతి వ్యతిరేక సంకల్పం అని ఈ కార్యక్రమం చాటి చెప్పింది.

# జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు ప్రారంభించిన పోలీస్ కమీషనర్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 01 నేటి శుభోదయ: జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలను పురస్కరించుకొని గురువారం జిల్లా రోడ్డు సేఫ్టీ కమిటీ ఆధ్వర్యంలో అవగాహన కరపత్రాలను పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐ.పీ.ఎస్,జి.దుర్గా ప్రమీల, జిల్లా ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ ల చేతుల మీదుగా పోస్టర్లనువిడుదల చేయడం జరిగినది. గురువారం జనవరి 1 నుండి జనవరి 31 వరకు జిల్లా వ్యాప్తంగా వివిధ రకాలుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.ఇట్టి కార్యక్రమంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ..ప్రజలందరూ రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ రహదారులపై ప్రయాణించాలి అని తెలిపినారు.ఇట్టి కార్యక్రమంలో అదనపు డీ.సీ.పీ(అడ్మిన్)బస్వరెడ్డి, అదనపు డి.సి.పి(ఎ.ఆర్)రామ్ చందర్ రావ్,జే.ఉమా మహేశ్వరరావు,జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారులు, బి.శ్రీనివాస్,కిరణ్ కుమార్,నాగలక్ష్మి,అజయ్ కుమార్ రెడ్డి,మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు,ట్రాఫిక్ ఏ.సి.పి మస్తాన్ అలీ,నిజామాబాద్,బోధన్,ఆర్మూర్,ఏ సీ.పి లు,ట్రాఫిక్ సి.ఐ పి.ప్రసాద్,రెడ్ క్రాస్ విభాగం వారు,ఈదార్ జిల్లా మేనేజరు ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అమర ఉద్యమ నాయకులు పాపగంటి శేఖర్, బూర్గుల యాదయ్యలకు లాల్ సలాం



కేశంపేట, నేటి శుభోదయ: కేశంపేట్ మండల ప్రాంతానికి చెందిన అమర ఉద్యమ నాయకులు పాపగంటి శేఖర్, బూర్గుల యాదయ్యలకు ఉద్యమ వందనాలు, లాల్ సలాం.ఉద్యమం కోసం తమ ప్రాణాలను అర్పించి అమరులైన ఈ వీరుల జ్ఞాపకాలు షాద్నగర్ పట్టణంలో నిర్మించిన అమరవీరుల స్తూపం ద్వారా శాశ్వతంగా నిలిచిపోతాయని నాయకులు పేర్కొన్నారు. అణచివేతకు ఎదురొడ్డి, ప్రజల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడిన పాపగంటి శేఖర్, బూర్గుల యాదయ్యల త్యాగాలు ఉద్యమ చరిత్రలో సువర? అక్షరాలతో లిఖించబడ్డాయని పలువురు నాయకులు, కార్యకర్తలు గుర్తుచేశారు.వారి పోరాటాలు నేటి ఉద్యమకారులకు మాత్రమే కాదు, రాబోయే తరాలకు కూడా గొప్ప స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు."అమరులైన అన్నలు మీరు ఎప్పటికీ మా హృదయాల్లో సజీవంగానే ఉంటారు. మీ త్యాగాలు మాకు దిశానిర్దేశం చేస్తాయి. మిమ్మల్ని మేమెప్పటికీ మర్చిపోలేం" అంటూ వారు నివాళులర్పించారు. వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి అని స్పష్టం చేశారు.

# రవిచంద్ర కి ఛీఫ్ సెక్రటరీ హొదా



అమరావతి, నేటి శుభోదయ ::: రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి, ప్రస్తుతం ముఖ్యమంత్రి ఆంతరంగిక కార్యదర్శిగా, సిఎంఓ అధిపతిగా వ్యవహరిస్తున్న ముద్దాడ రవిచంద్ర, ఛీఫ్ సెక్రటరీ పదోన్నతి పొందారు. ఆయన 1996 బ్యాచ్ ఐఎఎస్ అధికారి. నెల్లూరు జిల్లాలో కలెక్టర్‌గా పని చేశారు. ఐఎఎస్ అనే బేషజం వేషభాషలలో, నడవడికలో అణుమాత్రం వ్యక్తం చేయని నిరాడంబర అధికారి రవిచంద్ర. ఎంత వున్నత స్థానంలో పని చేస్తున్నా, స్నేహ భావనలు వీడని ఉత్తమ సంస్కారం ఆయన స్వంతం. అందువల్లే పని రాక్షసుడి వంటి చంద్రబాబు వద్ద, వివాదాలు లేకుండా నెగ్గుకొని రాగలుగుతున్నాడు. రవిచంద్ర ఉద్యోగ జీవితంలో మరిన్ని ప్రతిష్టాత్మక బాధ్యతలలో రాణించాలని మనసారా ఆశిద్దాం.

# చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

## సురంగల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు



చేవెళ్ల నేటి శుభోదయం జనవరి 01 ప్రతినిధి బేగరి రాజు: చేవెళ్ల గడ్డ చింటల్ పేట్ ముద్దుబిడ్డ చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య కు మొయినాబాద్ మున్సిపాలిటీ సురంగల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం నాడు చేవెళ్ల పట్టణంలో చేవేళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు



తెలియజేశారు ఈ సందరరేగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ 2026 సంవత్సరమంతా చేవెళ్ల నియోజకవర్గం వర్గ ప్రజలంతా ఆయురారోగ్యాలటి సుఖసంతోషాలతో జీవించాలని పేదల పక్షాన ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఏ కష్టమొచ్చినా నేను ఉంటానని కార్యకర్తలకు భరోసానిచ్చారు ఈ కార్యక్రమంలో మొయినాబాద్ మున్సిపాలిటీ సీనియర్ నాయకులు గడ్డం వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈగ రవీందర్ రెడ్డి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు, సురంగల్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కొత్తపల్లి విక్రమ్ రెడ్డి, సురంగల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కమ్మరి యాదగిరి చారి,ఉప్పరి సందీప్ తదితరులు పాల్గొన్నారు

# నగరంలో వృద్ధురాలు దారుణ హత్య

## భూవివాదాలే కారణం అంటున్న పోలీసులు



ఖమ్మం క్రైం, నేటి శుభోదయ ::: భూ వివాదాలతో వ ృద్ధురాలు హత్యకు గురైన ఘటన గురువారం ఖమ్మం నగరంలోని బొక్కల గడ్డ ప్రాంతంలో చోటుచేసుకుంది. వరుసకు పెద్దమ్మనే ఆస్తికోసం హతమార్చాడు మరిది కొడుకు. త్రీ టౌన్ పోలీసులు తెలిపే వివరాలు ఇలా ఉన్నాయి.. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం నాతాళ్లగూడెం



గ్రామానికి చెందిన మోటే రాములమ్మ (70), యాదగిరి దంపతులు బతుకు తెరువు కోసం ఖమ్మం వచ్చి బొక్కల గడ్డ ప్రాంతంలో జీవిస్తున్నారు. యాదగిరి సోదరులకు నా తాళ్ల గూడెం గ్రామంలో ఐదు ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. ఈ భూమిని యాదగిరి మరణానంతరం





ఆయన భార్య రాములమ్మ తన కుమార్తె పేరు మీద రాసింది. సోదరులలో యాదగిరి పెద్ద కుమారుడు కావడంతో ఆయన మరణానంతరం రాములమ్మ ఈ భూమిని తన కూతురు పేరున రాసినట్లు తెలుస్తోంది. ఈ విషయంలో యాదగిరి సోదరుల మధ్య కొంతకాలంగా గొడవలు కూడా



జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో రాములమ్మ కూతురు ఆ భూమిని సాగు చేసుకుంటుండటంతో యాదగిరి సోదరుల కుటుంబాల మధ్య వివాదం మరింత ముదిరింది. ఈ విషయంలో గ్రామ పెద్దల ఇటీవల పంచాయతీ చేసి వివాదం పరిష్కారమయ్యే వరకు భూమిని ఎవరు సేద్యం చేయవద్దని తీర్మానించారు. అయినప్పటికీ రాములమ్మ కూతురు భూమిని మరోసారి సేద్యం చేసింది. ఈ విషయంలో రాములమ్మ మరిది కొడుకు శేఖర్ కూడా పంచాయితీకి దిగాడు. ఈ విషయమై గురువారం సాయంత్రం రాములమ్మ ఇంటి ముందు కూర్చుని మిరపకాయల తొడిమలు తీస్తుండగా శేఖర్ అక్కడికి వచ్చి ఆమెతో వాగ్వాదానికి దిగాడు. ఈ క్రమంలో తన వెంట తెచ్చుకున్న కత్తితో ఆమె చాతిలో బలంగా పొడిచాడు. ఈ ఘటనలో రాములమ్మ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ఈ ఘటనలో అక్కడే ఉన్న మహేష్ అనే వ్యక్తి నిలువరించేందుకు ప్రయత్నించగా శేఖర్ అతనిపై దాడికి దిగి గాయపరిచి త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో లొంగిపోయాడు. నడిర?

# టీడబ్ల్యూజేఎఫ్ మీడియా డైరీని ఆవిష్కరించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



హైదరాబాద్, నేటి శుభోదయ ::: తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రూపొందించిన 2026 నూతన సంవత్సర మీడియా డైరీని రాష్ట్ర గవర్నర్ జిష?దేవ్ వర్మ గురువారం ఆవిష్కరించారు. హైదరాబాద్‌లోని లోక్ భవన్ లో జరిగిన ఈ కార్యక్రమంలో గవర్నర్ డైరీని విడుదల చేసి, ఫెడరేషన్ ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా గవర్నర్ మాట్లాడుతూ జర్నలిస్టులకు, సామాన్య ప్రజలకు అవసరమైన సమగ్ర సమాచారంతో ఈ డైరీని రూపొందించడం అభినందనీయమని అన్నారు. సమాచార రంగంలో ఉన్న వారికి ఈ డైరీ ఎంతగానో ఉపయుక్తంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య ఈ సందరరేగా సంఘం చేపడుతున్న కార్యక్రమాలను, డైరీ ప్రత్యేకతలను గవర్నర్‌కు వివరించారు.



### మంత్రి పొంగులేటి చేతుల మీదుగా ఆవిష్కరణ



అనంతరం సచివాలయంలో రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్పెషల్ కమిషనర్ సీహెచ్ ప్రియాంకలు టీడబ్ల్యూజేఎఫ్ మీడియా డైరీని వేర్వేరుగా ఆవిష్కరించారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అర్హులైన ప్రతి జర్నలిస్టుకు సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కో-కన్వీనర్లు పులిపలుపుల ఆనందం, వల్లాల జగన్, బండి విజయ్ కుమార్, తన్నీరు శ్రీనివాస్, కుడితాడు బాపురావు, నాయకులు పద్మనాభరావు, జె. ఉదయభాస్కర్ రెడ్డి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు. డైరీ ఆవిష్కరణ అనంతరం ఫెడరేషన్ ప్రతినిధులు గవర్నర్, మంత్రి ,స్పెషల్ కమిషనర్‌లకు పూల బొకేలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# 44 వ డివిజన్ లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల 44 వ డివిజన్‌లో గల రైతు మార్కెట్ రైతుల ఆహ్వానం మేరకు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 44 వ డివిజన్ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా రైతులు అందరు కలిసి కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో రైతు మార్కెట్ ఈ.ఓ శివరామకృష్ణ, డి.ఎం.ఓ అలీం, 44 వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజధానిలో మరో కొత్త జిల్లా?

## రంగారెడ్డి రెండు జిల్లాలుగా ఏర్పాటు
## గ్రేటర్ పరిధిలో జిల్లాల పునర్విభజనకు ప్రభుత్వం సన్నాహాలు
## హైదరాబాద్, మల్కాజిగిరి జిల్లాల బౌండరీలు మార్చేందుకు వివరాలు సేకరిస్తున్న రెవెన్యూ అధికారులు
## అబ్దుల్లాపూర్‌మెట్ మండలంపై నిర్ణయం పెండింగ్




హైదరాబాద్, నేటి శుభోదయ ::: హైదరాబాద్ మహానగర పాలక సంస్థను పునర్విభజించిన విధంగానే గ్రేటర్ పరిధిలో జిల్లాలను మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. నూతనంగా ఏర్పాటైన ఫ్యూచర్‌సిటీ పోలీస్ కమిషనరేట్, పునర్విభజించిన హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ల హద్దులు, జిల్లాల సరిహద్దులు ఒకే విధంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కొద్దిరోజుల క్రితం వరకు 3 పోలీస్ కమిషనరేట్లు, మూడు జిల్లాలున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిధి నాలుగు పోలీస్ కమిషనరేట్లుగా మార్చిన నేపథ్యంలో మూడు జిల్లాల పరిధిని కూడా మార్చాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించినట్లుగా సమాచారం. హైదరాబాద్, మల్కాజిగిరి జిల్లాల బౌండరీలను మార్చేందుకు రెవెన్యూశాఖ ఉన్నతాధికారులు వివరాలు సేకరిస్తున్నారని తెలిసింది. నూతనంగా ఏర్పాటైన ఫ్యూచర్‌సిటీ కమిషనరేట్ పరిధికి సమానంగా ఓ కొత్త జిల్లాను ఏర్పాటు చేయనున్నట్లుగా తెలిసింది. వీటికి సంబంధించిన ముసాయిదా నోటిఫికేషన్ కొద్ది రోజుల్లో విడుదల చేయనున్నట్లు సమాచారం. హైదరాబాద్ జిల్లాలో మార్పులు, చేర్పులు హైదరాబాద్ జిల్లాలో పలు మార్పులు చేర్పులు చోటుచేసుకోనున్నాయి. ప్రస్తుతం ఈ జిల్లాలో 16 మండలాలున్నాయి. ఇందులో తిరుమలగిరి, మారేడ్‌పల్లి మండలాలను మల్కాజిగిరి జిల్లాలోకి మార్చనున్నట్లుగా తెలుస్తోంది. అమీర్‌పేట మండలంలోని బేగంపేట ప్రాంతాన్ని మల్కాజ్గిరి ప్రాంతంలో భాగం చేయనున్నారు. హైదరాబాద్ జిల్లాల సరిహద్దు మండలాలుగా బండ్లగూడ, బహదూర్‌పురలు ప్రస్తుతం ఉండగా, ఇకపై రాజేంద్రనగర్, శంషాబాద్ మండలాలకు విస్తరించనుంది. ఈ మండలాల్లో జీహెచ్ఎంసీ(గ్రేటర్ హైదరాబాదా మున్సిపల్ కార్పొరేషన్) పరిధి ఎంత వరకు ఉంటుందో అంతవరకు మాత్రమే హైదరాబాద్ జిల్లా పరిధిలోకి రానున్నట్లుగా తెలుస్తోంది. అబ్దుల్లాపూర్‌మెట్ మండలంపై నిర?యం పెండింగ్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రస్తుతం సైబరాబాద్, మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ల పరిధిలో విస్తరించి ఉంది. పునర్విభజన అనంతరం మల్కాజిగిరి కమిషనరేట్ పరిధి ఎంతవరకు ఉందో జిల్లా అంతవరకు విస్తరించనున్నట్లుగా తెలుస్తోంది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో రంగారెడ్డి జిల్లాలోని హయత్‌నగర్, సరూర్‌నగర్ మండలాలు విలీనం కానున్నాయి. పునర్విభజన అనంతరం మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని ఎల్బీనగర్(రంగారెడ్డి జిల్లా), కంటోన్మెంట్(హైదరాబాద్ జిల్లా) శాసనసభ నియోజకవర్గాలు మేడ్చల్ జిల్లా పరిధిలోకి రానున్నాయి. మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో అబ్దుల్లాపూర్‌మెట్ మండలం ఉండగా అది జీహెచ్ఎంసీ పరిధి దాటి ఉండడం వల్ల ఈ మండలంపై ఇంకా నిర?యం తీసుకోలేదు.

### రంగారెడ్డి పరిధిలో మార్పులు

రంగారెడ్డి జిల్లా పరిధి విస్త ృతంగా ఉండడం, జిల్లా పరిధిలో పలు ఐటీ కంపెనీలు, పరిశ్రమలు, గేటెడ్ కమ్యూ నిటీలుండడం వల్ల అర్బన్, రూరల్ జిల్లాలుగా విభజించనున్నట్లుగా సమాచారం. సైబరాబాద్ పోలీస్ కమిషరేట్ పరిధి మొత్తాన్ని అర్బన్ జిల్లాగా, ఫ్యూచర్‌సిటీ కమిషనరేట్ పరిధిని రూరల్ జిల్లాగా విభజించనున్నారు. షాద్‌నగర్, శంషాబాద్ రూరల్ మండలం, చేవెళ్ల, ఆమనగల్లు, కేశంపేట, తలకొండపల్లి, మాడ్గుల, యాచారం, మంచాల, కందుకూరు, మహేశ్వరం మండలాలను రూరల్ జిల్లాగా ఏర్పాటు చేయనున్నట్లుగా తెలుస్తోంది. జనగణన(సెన్సస్)-2027లో భాగంగా వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి సెప్టెంబరు వరకు దేశవ్యాప్తంగా హౌసింగ్ సెన్సస్ నిర్వహించనున్నారు. వచ్చే ఏడాది జనవరి చివరలోపు పునర్విభజన ప్రక్రియను చేపట్టనున్నామని సీనియర్ ఐఏఎస్ అధికారి ఒకరు వెల్లడించారు. జీహెచ్ఎంసీలో 27 పట్టణ స్థానిక సంస్థలు హైదరాబాద్ మహానగరం బ ృహత్ నగరంగా మారిందనే విషయం తెలిసిందే. ఈ జీహెచ్ఎంసీ విస్తరణ ప్రక్రియను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేవలం వారం రోజుల వ్యవధిలోనే మొత్తం తంతు పూర్తి చేసింది. ఔటర్ రింగ్ రోడ్డును(ఓఆర్ఆర్) ఆనుకొని ఉన్న 20 పురపాలక సంఘాలు, 7 నగరపాలక సంస్థలను జీహెచ్ఎంసీలో (గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్) విలీనం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో హైదరాబాద్ మహానగర సరిహద్దులు అనేవి ఔటర్ రింగ్ రోడ్డు వరకు విస్తరించాయి.

### ఏకే గ్రూప్ రియల్ ఎస్టేట్ నూర్ బాయ్ కి ఘనంగా జన్మదిన వేడుకలు

వ్యాపారవేతలు సమాజాభివ ృద్ధి కోసం సహకరించాలి సేవకుడే నాయకుడిగా ఎదగాలి....

మొయినాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం వెంకట్ రెడ్డి

యండి ఏకే గ్రూప్ రియల్ ఎస్టేట్ చైర్మన్ ఎండి అన్వర్ ఖాన్





చేవెళ్ల నేటి శుభోదయ జనవరి 01 ప్రతినిధి బేగరి రాజు: సేవకుడే నాయకుడిగా వ్యాపారవేత్తలు సమాజాభివ ృద్ధి కోసం తోడ్పాటు కావాలని మొయినాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం వెంకట్ రెడ్డి ఏకే గ్రూప్ రియల్ ఎస్టేట్ చైర్మన్ ఎండి అన్వర్ ఖాన్ అన్నారు గురువారం నాడు మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో సురంగల్ గ్రామంలో ఆర్ పి ఎల్ గార్డెన్ లో ఏకే గ్రూప్ రియల్ ఎస్టేట్ డైరెక్టర్ ఎండి నూర్ భాయ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు, సురంగల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి విక్రమ్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ పానగారి వాసు, మల్లేష్ ముదిరాజ్, నరేష్, మొయినాబాద్ మండల రజక సంఘం అధ్యక్షులు చాకలి వినోద్ కుమార్, కొత్తపల్లి వెంకట్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కమ్మరి యాద గిరి చారి, ఉప్పరి సందీప్,యండి రాపిక్,సయ్యద్ యాహియా, ఎండి ఇనాయత్, షేక్ అలీ, షేక్ అమిత్,

## మావోయిస్టు టాప్ లీడర్ బార్సి దేవా అరెస్ట్..?

### తెలంగాణా పోలీసుల అదుపులో దేవాతో పాటు మరో 19 మంది మావోలు
### నేడు మీడియా ముందు ప్రవేశపెట్టే అవకాశం



**హైదరాబాద్ , నేటి శుభోదయ ::: మావోయిస్టు హిడ్మా ఎన్కౌంటర్ తర్వాత ప్లాటూన్ 1 కమాండర్ గా భాద్యతలు చేపట్టిన బార్సి దేవా ను తెలంగాణా పోలీసులు అరెస్ట్ చేసినట్లు తెలిసింది. డిసెంబర్ 28 న ములుగు జిల్లాలో దేవా తో పాటు మరో 19 మంది మావోయిస్టులను తెలంగాణా పోలీసులు అరెస్ట్ చేసినట్లుగా సమాచారం. అయితే ఈ విషయాన్ని పోలీసులు ధ్రువీకరించలేదు. శుక్రవారం మీడియా ముందు ప్రవేశపెట్టే అవకాశం ఉందని తెలుస్తుంది. ఈ విషయం పై మావోయిస్టు పార్టీ కూడా ఎటువంటి ప్రకటన విడుదల చేయలేదు.**

# కోటి ఆశల పల్లకి ..కొత్త ఏడాది

## ఉప్పల వెంకన్న, ఎంఏ, బీఈడీ రచయిత, కంటెంట్ రైటర్

కాలం ఎప్పుడూ ఆగదు. ఎవరి కోసం వేచి ఉండదనేది జగమెరిగిన సత్యం. క్యాలెండర్‌లో అంకెలు మారాయి. జీవితంలో మరో 365 రోజులు గడిచిపోయి ఒక సంవత్సరం ముగిసింది. నూతన ఆంగ్ల సంవత్సరాది ఆరంభమైంది. గతానికి గౌరవంగా వీడ్కోలు పలుకుతూ, భవిష్యత్తును హృదయపూర్వకంగా ఆహ్వానించే సమయం వచ్చింది. నిన్నటి తప్పిదాలను ఈ రోజుకు పాఠాలుగా, నిన్నటి ఓటములను రేపటి విజయాలకు పునాదిగా చేసుకొని కొత్త ఆశలు, సరికొత్త ఆలోచనలు, విజయాల ప్రారంభానికి ఈ సంవత్సరం వేదిక కావాలని కోరుకుంటూ అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు. మన అడుగులు మరింత దృఢంగా,మన లక్ష్యాలు మరింత విశాలంగా, వెలుగునిచ్చే దిశగా ప్రయాణం సాగాలి. మరింత అర్థవంతంగా మారాలి. నిరాశను నిరోధించే ధైర్యం, భయాన్ని జయించే విశ్వాసం, స్వార్థాన్ని విడిచే మనస్తత్వం, సమాజహితానికి తోడ్పడే చేతులుగా మారి మార్పుకు నాంది. విజయానికి బాట. భవిష్యత్తుకు ఆశ బాటగా వెలుగొందాలి. విజయం వ్యక్తిగతంగా కాదుడసమూహంగా మారినప్పుడే అది చరిత్ర అవుతుంది.

### ప్రత్యేకత ఏమిటి ?

గడిచిన కాలం తిరిగి రాదని, నడిచే కాలం ఆగిపోదని తెలుసు. అయినా గుండెలోతుల్లో అనేక సంఘర్షణలు, ఆలోచనలు మొదలవుతాయి. మనసులో ఎన్నో నిశ్శబ్ద ప్రశ్నలు వెంటాడుతుంటాయి. కొత్త సంవత్సరానికి ఉన్న ప్రత్యేకత ఏమిటి? ఒకవేలా వ్యక్తి ప్రయాణంలో అదే ప్రామాణికం అయితే ఎలా ముందుకు సాగాలి? లక్ష్యసాధనలో ఎలా విజయం సాధించాలనేది స్పష్టంగా నిర్దేశించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అందుకే ముందుగా గతాన్ని నెమరు వేసుకోవాలి. వర్తమానంలోకి అడుగుపెట్టాలి, భవిష్యత్ కు బలమైన పునాది నిర్మించుకోవాలి. అప్పుడే జీవితానికి నిజమైన సార్థకత లభిస్తుంది.

### నిన్నటి అనుభవాల వెలుగులో రేపటి ఆశలు.

నూతన సంవత్సరం అనేది కేవలం క్యాలెండర్‌లో తేదీ మార్పు మాత్రమే కాదు. మన ఆలోచనలను పరిశీలించుకుని దిశను సరిచేసుకునే సమయం. ప్రతి కొత్త సంవత్సరం మనకు ఒక అవకాశం ఇస్తుంది. గడిచిన కాలం నేర్పిన అనుభవాలు ,వర్తమానంలో నేటి బాధ్యతలు, భవిష్యత్ లో రేపటి ఆశలు ఇవన్నీ కలిసే కొత్త సంవత్సరానికి నిజమైన అర్థాన్ని ఇస్తాయి. వేగంగా మారుతున్న ఈ కాలంలో, సాంకేతిక పురోగతి ఒక వైపు ఆశను నింపుతుంటే, మరో వైపు సామాజిక అసమానతలు, పర్యావరణ సమస్యలు, మానవ విలువల పతనం వంటి ప్రశ్నలు మన ముందుకొస్తున్నాయి. నూతన సంవత్సరం ఒక హెచ్చరిక కూడా. సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోకపోతే, కొత్త సంవత్సరం కూడా పాత తప్పులనే మోస్తూ ముందుకు సాగుతుంది. అయితే ఆశావాదమే మన బలము. ప్రతి కొత్త సంవత్సరం తప్పులను సరిదిద్దుకునేందుకు, విలువలను పునరుద్ధరించేందుకు, భవిష్యత్తును మరింత బాధ్యతతో నిర్మించేందుకు మరో అవకాశం ఇస్తుంది.



### కొత్త సంవత్సరం - కొత్త బాధ్యతలు

గతం అనేది మోసుకెళ్లాల్సిన భారమా? లేక ముందుకు నడిపించే బోధనా? ఏమైనా తప్పిదాలు కుంగదీస్తాయా, లేక తీర్చిదిద్దుతాయా అన్నది మన ఆలోచన మీదే ఆధారపడి ఉంటుంది. మనం ఏ దిశగా సాగుతున్నాం? గత సంవత్సరం మనకు నేర్పిన పాఠాలు, ఇచ్చిన అనుభవాలు, విజయాలైనా, వైఫల్యాలైనా ఇవన్నీ కొత్త సంవత్సరానికి పునాది అవుతాయి. నిన్నటి అనుభవాలే నేటి వివేకంగా మారినప్పుడు మాత్రమే భవిష్యత్తుకు స్పష్టమైన దారి కనిపిస్తుంది. సంవత్సరం మారితే సరిపోతుందా? కానీ మన ఆలోచనలు, అలవాట్లు, విలువలు కూడా మారుతున్నాయన్నాదే కొత్త సంవత్సరం అసలైన అర్థం. అది బాహ్య మార్పులో కాదు, అంతర్గత పరివర్తనలో దాగి ఉంది. ప్రతి సంవత్సరం కొన్ని సంకల్పాలు తీసుకుంటాం. అవి జీవితంలో కొన్ని రోజులు మాత్రమే. మాటలుగా మొదలై మౌనంగా ముగిసే సంకల్పాలకన్నా, చిన్న ఆచరణతో మొదలయ్యే మార్పులే ముందుకు నడిపిస్తాయి. పెద్ద మార్పులకు చిన్న అడుగులే పునాది అవుతాయి. ఒక వ్యక్తి మారితే ఒక కుటుంబం మారుతుంది. ఒక కుటుంబం మారితే సమాజం మారుతుంది. సమాజం మారితే దేశం దిశ మార్చుకుంటుంది. కొత్త సంవత్సరం మనందరికీ ఇచ్చే సందేశం ఇదే . మార్పు ఎక్కడో కాదు, మన నుంచే మొదలవాలి. మనిషికి ఆశలు అవసరం. కానీ బాధ్యత లేకపోతే అవి కలలుగానే మిగిలిపోతాయి. కొత్త సంవత్సరం మనల్ని ఆశావహులుగా మాత్రమే కాకుండా, బాధ్యతాయుత పౌరులుగా కూడా మార్చాలి. ప్రశ్నించే ధైర్యం, స్పందించే మనసు, సహకరించే స్వభావం, ఇవే కాలానికి ఇవ్వాల్సిన నిజమైన సమయం.

### ముగింపు

నూతన సంవత్సరం అనేది ముగింపు కాదు, అది ఆరంభం. నూతన సంవత్సరం ఒక వెలుగు. అది చీకటిని తుడిచిపెట్టే దీపం మాత్రమే కాదు, చీకటిలో నడవడం నేర్పించే దారి. నిన్న చేసిన తప్పులను సరిదిద్దుకునే ధైర్యం, ఈరోజును నిజాయితీగా జీవించే సంకల్పం, రేపటి కోసం బాధ్యతగా కలలు కనే ఆశల రూపం. నూతన సంవత్సరం ఒక వేడుక మాత్రమే కాదు అది ఒక పరీక్ష. కాలం ఇచ్చే ఈ అవకాశాన్ని మనం ఆత్మపరిశీలనకు, దిశానిర్దేశానికి ఉపయోగించుకుంటామా? లేక మరొక సంవత్సరం కూడా సమాధానం లేని ప్రశ్నలతో ముగుస్తుందా అన్నది మన నిర్ణయాలపై ఆధారపడి ఉంటుంది. ఒక హెచ్చరిక. కాలం ముందుకు వెళ్తోంది, మనం కూడా ఆలోచనల్లో ముందుకు వెళ్లాల్సిన సమయం వచ్చింది. ఈ ఏడాది మీ అడుగులు దృఢంగా, మీ కలలు విశాలంగా, మీ ప్రయాణం విజయవంతంగా సాగాలనిడ నిన్నటిని మించిన నేటి కోసం, నేటిని మించిన రేపటి కోసం సాగే ప్రయాణం దిగ్విజయంగా పూర్తి చేసుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకోవాలి. ఇదే కొత్త సంవత్సరానికి ఇవ్వాలసిన నిజమైన స్వాగతం. ఇదే నూతన సంవత్సర సందేశం.

నేటి శుభోదయ
శుక్రవారం - 02 - జనవరి - 2026

# ఏఐపై అంబానీ ఫోకస్

## రిలయన్స్ ముసాయిదా మేనిఫెస్టో ఆవిష్కరణ
## ఉద్యోగుల ఉత్పాదకత పది రెట్లు పెంపు లక్ష్యం
## సమాజ శ్రేయస్సుపైనా దృష్టి

న్యూఢిల్లీ: ఆయిల్ నుంచి రిటైల్, టెలికం వరకు వివిధ రంగాల్లో విస్తృతంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న రిలయన్స్ ఇండస్ట్రీస్ రాబోయే రోజుల్లో అధునాతన తయారీ సామర్థ్యాలతో ఏఐ ఆధారిత డీప్ టెక్ దిగ్గజంగా రూపాంతరం చెందాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఆరు లక్షలకు పైగా ఉన్న ఉద్యోగుల ఉత్పాదకతను పది రెట్లు పెంచుకోవాలని, దేశ ఆర్థిక వ్యవస్థ, సమాజంపై పది రెట్లు సానుకూల ప్రభావం చూపేలా వ్యవహరించాలని నిర్దేశించుకుంది. ఈ లక్ష్య సాధనకు తోడ్పడేలా, కంపెనీ ఏఐ మేనిఫెస్టోను రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముకేశ్ అంబానీ మంగళవారం ఆవిష్కరించారు. 'మానవ చరిత్రలో అత్యంత ప్రభావవంతమైన సాంకేతిక పురోగతి'గా కృత్రిమ మేధను ఈ సందరరేగా అభివరి?ంచారు. దేశీయంగా డిజిటల్ పరివర్తనకు సారథ్యం వహించిన విధంగానే ఏఐ విప్లవానికి కూడా నేతృత్వం వహించాలని నిర్దేశించుకున్నట్లు చెప్పారు. భద్రత, విశ్వసనీయత, జవాబుదారీతనం హామీతో ప్రతి భారతీయునికి అతి తక్కువ వ్యయాలతో ఏఐని అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. 'అధునాతన తయారీ సామర్థ్యాలతో ఏఐ ఆధారిత డీప్ టెక్ కంపెనీగా మారే దిశగా రిలయన్స్ ముందుకు సాగుతోంది. రిలయన్స్ ఏఐ ముసాయిదా మేనిఫెస్టోను సిద్ధం చేసుకున్నాం. కార్యాచరణ ప్రణాళిక అమలుకు ఇది గైడ్‌గా పనిచేస్తుంది' అని అంబానీ పేర్కొన్నారు.

### ఐడియాలకు ఆహ్వానం..

టెలికం, రిటైల్, ఎనర్జీ, మెటీరియల్స్, లైఫ్ సైన్సెస్, ఆర్థిక సేవలు, మీడియా తదితర వ్యాపార విభాగాలతో పాటు దాతృత్వ కార్యకలాపాలవ్యాప్తంగా ఏఐని సమర్థవంతంగా వినియోగించుకునేందుకు ఉపయోగపడే ఐడియాలు ఇవ్వాలని ఉద్యోగులను అంబానీ కోరారు. జనవరి 10 నుంచి 26 వరకు కొత్త ఆలోచనలను తెలియజేయాలని సూచించారు. ఏఐ హార్డ్‌వేర్, రోబోటిక్స్‌లాంటి వాటితో సమర్థత, సుస్థిరత, సాంకేతిక స్వావలంబనను సాధించేందుకు గణనీయంగా అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

### మేనిఫెస్టో ఇలా..

మేనిఫెస్టో మొదటి భాగంలో అంతర్గత పరివర్తన, ఏఐని టెక్నాలజీ ప్రాజెక్టుగా కాకుండా కొత్త పని విధానంగా పరిగణించే అంశాలను చేర్చారు. రెండో భాగంలో దేశీయంగా ఏఐ పరివర్తనకు తోడ్పడే విజన్‌ని పొందుపర్చారు. కొనుగోళ్ల నుంచి చెల్లింపుల వరకు, నియామకాల నుంచి రిటైర్మెంట్ల వరకు, ప్లాంటు నుంచి పోర్టు వరకు కీలకమైన విధుల్లో మానవ ప్రమేయాన్ని తగ్గించే విధంగా, నిర?యాల ప్రక్రియకు తోడ్పడేలా సంస్థవ్యాప్తంగా ఏఐతో పని విధానాల్లో మార్పులను తొలి భాగంలో ప్రస్తావించారు. డేటా, సమన్వయం, భద్రత, వివిధ వ్యాపారాలవ్యాప్తంగా పర్యవేక్షణ మొదలైన వాటన్నింటికీ ప్రమాణాలు నిర్దేశించేలా పన్నెండు అంచెల డిజిటల్ ఫంక్షనల్ కోర్ (డీఎఫ్‌సీ) ఉంటుంది. తమ వ్యాపారాలు, దాతృత్వ కార్యకలాపాల ద్వారా ఏఐ ఆధారిత భారతదేశ పరివర్తనకి తోడ్పడాలనే రిలయన్స్ ఆకాంక్షలను ప్రతిఫలించేలా రెండో భాగం ఉంటుంది. ఆరోగ్య సంరక్షణ, విద్య, సమ్మిళిత ఆర్థిక సర్వీసులు మొదలైన వాటిల్లో ఏఐ దన్నుతో కొత్త సొల్యూషన్స్, కొత్త మెటీరియల్స్‌ను కనుగొనేందుకు అపార అవకాశాలు ఉన్నాయని అంబానీ చెప్పారు




# సోషల్ మీడియా వినియోగం.. ఇండియన్ ఆర్మీ కొత్త రూల్స్!




భారత సైన్యం.. తమ సిబ్బందికి సోషల్ మీడియా వినియోగంపై ఉన్న నిబంధనలను పాక్షికంగా సవరించింది. గతంలో ఉన్న కఠినమైన నిషేధాలను సడలిస్తూ, ఎంపిక చేసిన కొన్ని ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో నిష్క్రియాత్మక భాగస్వామ్యాన్ని అనుమతిస్తూ ఆర్మీ హెడ్ క్వార్టర్స్ కొత్త ఉత్తర్వులను జారీ చేసింది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఇంటెలిజెన్స్ (డీజీఎంఐ) రూపొందించిన ఈ నూతన మార్గదర్శకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది.

### ఏమిటీ నిష్క్రియాత్మక భాగస్వామ్యం?

కొత్త విధానం ప్రకారం.. సైనిక సిబ్బంది ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ (గతంలో ట్విట్టర్) వంటి ప్లాట్‌ఫామ్‌లను సమాచారం తెలుసుకోవడానికి లేదా కంటెంట్‌ను చూడటానికి మాత్రమే ఉపయోగించవచ్చు. అయితే.. ఈ ప్లాట్‌ఫామ్‌లలో ఎటువంటి యాక్టివ్ ఎంగేజ్‌మెంట్ ఉండకూడదు. అంటే..

పోస్ట్‌లు పెట్టడం, ఫొటోలు అప్‌లోడ్ చేయడం చేయకూడదు.

### ఇతరుల పోస్టులపై వ్యాఖ్యానించడం నిషేధం.

లైక్ చేయడం, షేర్ చేయడం లేదా పోస్టులకు రియాక్ట్ అవ్వడం వంటివి చేయకూడదు.

డైరెక్ట్ మెసేజ్‌లు పంపడంపై కూడా నిషేధం కొనసాగుతుంది.

### ఇన్‌స్టాగ్రామ్‌కు అధికారిక అనుమతి

ఈ అప్‌డేట్‌లో భాగంగా ఇన్‌స్టాగ్రామ్‌ను అధికారికంగా.. 'పరిమిత వినియోగ' సోషల్ మీడియా జాబితాలో చేర్చారు. కేవలం నిఘా, సమాచార సేకరణ ప్రయోజనాల కోసం మాత్రమే దీన్ని వాడాలని, వ్యక్తిగత అభిప్రాయాలను పంచుకోవడానికి వీల్లేదని ఉత్తర్వులు స్పష్టం చేస్తున్నాయి.

### కమ్యూనికేషన్, ప్రొఫెషనల్ ప్లాట్‌ఫామ్‌లు

వాట్సాప్, టెలిగ్రామ్, సిగ్నల్, స్కైప్ యాప్‌లను సాధారణ స్థాయి సమాచార మార్పిడికి ఉపయోగించవచ్చు. అయితే, గ్రహీత ఎవరో కచ్చితంగా తెలిసినప్పుడు మాత్రమే కమ్యూనికేట్ చేయాలి. దీనికి పూర్తి బాధ్యత సదరు సిబ్బందిదే. లింక్డ్‌ఇన్ వృత్తిపరమైన అవసరాల కోసం, అంటే రెజ్యూమ్‌లు అప్‌లోడ్ చేయడం లేదా ఉద్యోగ సమాచారం కోరడం వంటి పనులకు మాత్రమే దీన్ని అనుమతిస్తారు. యూట్యూబ్, కోరా వీటిని కేవలం జ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి, సమాచారాన్ని యాక్సెస్ చేయడానికి మాత్రమే వాడాలి.

### కఠినమైన హెచ్చరికలు

సౌలభ్యాలను కల్పిస్తూనే సైన్యం కొన్ని అంశాలపై అత్యంత కఠినంగా వ్యవహరిస్తోంది. క్రాక్డ్ సాఫ్ట్‌వేర్‌లు, ఉచిత మూవీ పోర్టల్స్, టొరెంట్, వెబ్ ప్రాక్సీలు, వీపీఎన్ సర్వీలకు వాడకూడదు. చాట్ రూమ్‌లు, ఫైల్ షేరింగ్ ప్లాట్‌ఫామ్‌ల జోలికి వెళ్లవద్దని సూచించింది. క్లౌడ్ ఆధారిత డేటా సేవల వినియోగంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది.

### 2020లో 89 యాప్‌లపై నిషేధం

జులై 2020లో చైనాతో సరిహద్దు ఉద్రిక్తతలు, సైబర్ భద్రతా ముప్పుల నేపథ్యంలో.. భారత సైన్యం ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ సహా 89 యాప్‌లను తక్షణమే తొలగించాలని తన సిబ్బందిని ఆదేశించింది. ఇందులో కేంద్ర ప్రభుత్వం నిషేధించిన 59 చైనా యాప్‌లు కూడా ఉన్నాయి. తాజా సవరణలు సైనిక భద్రతను కాపాడుతూనే మారుతున్న సాంకేతిక అవసరాలకు అనుగుణంగా సిబ్బందికి కొంత వెసులుబాటు కల్పించే ప్రయత్నంగా కనిపిస్తున్నాయి.

# సంవత్సరాంతంలో నూ ప్రపంచ రికార్డు నెలకొల్పిన విరాట్



టీమిండియా దిగ్గజ బ్యాటర్, రికార్డుల రారాజు విరాట్ కోహ్లి 2025వ సంవత్సరం చివరి రోజు కూడా ఓ ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. ఈ ఏడాది చివరి రోజు విడుదలైన ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో రెండు స్థానాలు మెరుగుపర్చుకొని, రెండో స్థానానికి ఎగబాకిన విరాట్.. చరిత్రలో అత్యధిక సార్లు (10) టాప్-2లో (ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో) సంవత్సరాన్ని ముగించిన ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. నేటికి ముందు ఈ రికార్డును విరాట్ మరో దిగ్గజ బ్యాటర్, విండీస్ యోధుడు వివ్ రిచర్డ్స్ (9), సౌతాఫ్రికా లెజండరీ ఆల్‌రౌండర్ షాన్ పొల్లాక్‌తో (9) కలిసి షేర్ చేసుకున్నాడు. తాజాగా సింగిల్‌గా ఈ ప్రపంచ రికార్డును కబ్జా చేశాడు. ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో వరుసగా 2017, 2018, 2019, 2020 సంవత్సరాలను టాప్-1 బ్యాటర్‌గా ముగించిన విరాట్.. 2013, 2014, 2015, 2016, 2021, 2025 సంవత్సరాలను రెండో నంబర్ బ్యాటర్‌గా ముగించాడు. డిసెంబర్ నెలలో సౌతాఫ్రికాతో జరిగిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో రెండు శతకాలు, ఓ అర్ధశతకం సాయంతో 302 పరుగులు చేసిన విరాట్.. ఐసీసీ వన్డే బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో రెండో స్థానానికి ఎగబాకాడు. 2025ను నంబర్ వన్ బ్యాటర్‌గా ముగించిన ఆటగాడు మరో భారత దిగ్గజం రోహిత్ శర్మ కావడం మరో విశేషం. రోహిత్‌కు విరాట్‌కు రేటింగ్ పాయింట్ల పరంగా కేవలం 8 పాయింట్ల వ్యత్యాసం మాత్రమే ఉంది. రోహిత్ ఖాతాలో 781 పాయింట్లు ఉండగా.. విరాట్ ఖాతాలో 773 పాయింట్లు ఉన్నాయి. ఈ ఏడాదే టెస్ట్‌లకు, అంతకుముందు ఏడాది టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించి వన్డేల్లో మాత్రమే కొనసాగుతున్న విరాట్.. వన్డేల్లో ఈ ఏడాది అదుతే ప్రదర్శనలు కనబర్చాడు. 13 మ్యాచ్‌ల్లో 3 శతకాల సాయంతో 651 పరుగులు చేశాడు. ఇందులో ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో పాక్‌పై శతకం ప్రత్యేకంగా నిలిచిపోతుంది.

# ప్రపంచకప్‌లు... ప్రతిష్టాత్మక ఈవెంట్లు...

జూనియర్, సీనియర్, మహిళల వరల్డ్ కప్‌లతో పరుగుల లెక్కలు... మెస్సీ, రొనాల్డోల మెరుపులను చివరిసారి చూసేందుకు ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురు చూపులు... భిన్న క్రీడాంశాల్లో సత్తా చాటి అందరి దృష్టినీ ఆటగాళ్లు తమ వైపు తిప్పుకున్టే కామన్వెల్త్, ఆసియా క్రీడల రూపంలో రెండు నెలల వ్యవధిలో రెండు చాన్స్‌లు... ఇక స్వదేశంలో మన షట్లర్ల స్థాయిని ప్రదర్శించేందుకు 17 ఏళ్ల తర్వాత వచ్చిన బ్యాడ్మింటన్ వరల్డ్ చాంపియన్ నిర్వహణావకాశం... ఇలా 2026లో పలు ప్రతిష్టాత్మక ఈవెంట్లు క్రీడాభిమానులను అలరించనున్నాయి. జనవరి నుంచి అక్టోబర్ వరకు నిరంతరాయంగా పది నెలల పాటు ఫుల్ స్పోర్ట్స్ జోష్ కనిపించడం ఖాయం.

### కామన్వెల్త్ క్రీడలు

**23 జులై-2 ఆగస్టు**

**(వేదిక: గ్లాస్గో, స్కాట్లండ్)**

అంతర్జాతీయ క్రీడా వేదికపై భారత ఆటగాళ్లు సత్తా చాటేందుకు కామన్వెల్త్ క్రీడలు సరైన వేదికగా నిలుస్తున్నాయి. పెద్ద సంఖ్యలో మన వర్ధమాన ఆటగాళ్లు ఈ క్రీడల ద్వారా గుర్తింపు దక్కించుకుంటున్నారు. 2022 క్రీడల్లో భారత్ 22 స్వరా?లు సహా మొత్తం 61 పతకాలు గెలిచి నాలుగో స్థానంతో ముగించింది. అయితే ఆర్థికపరమైన, నిర్వహణాపరమైన ఇతర సమస్యల కారణంగా 2026 పోటీలను కేవలం 10 క్రీడాంశాలకే పరిమితం చేశారు. భారత ఆటగాళ్లు కచ్చితంగా పతకం గెలిచే అవకాశం ఉన్న హాకీ, బ్యాడ్మింటన్, టి20 క్రికెట్, రెజ్లింగ్, టేబుల్ టెన్నిస్‌లను తప్పించడంతో ఈ సారి భారత్ పతకాల సంఖ్య తగ్గే అవకాశం ఉంది. అన్నీ కలిపి 215 ఈవెంట్లలో దాదాపు 3 వేల మంది ఆటగాళ్లు పాల్గొనే అవకాశం ఉంది.

2014లోనే కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇచ్చిన గ్లాస్గో తక్కువ వ్యవధిలో మరోసారి ఈ పోటీలకు వేదిక కానుండటం విశేషం. గతంలో బ్రిటీష్ సామ్రాజ్యంలో భాగంగా ఉన్న 74 దేశాలు తలపడే ఈ పోటీలు ఎలిజబెత్ మహరాణి-2 మరణించిన తర్వాత జరుగుతున్న తొలి గేమ్స్ కానున్నాయి.

### టి20 వరల్డ్ కప్

**7 ఫిబ్రవరి-8 మార్చి**

**(వేదిక: భారత్, శ్రీలంక)**

బౌండరీ వద్ద సూర్యకుమార్ యాదవ్ అత్యదుతే క్యాచ్... రోహిత్ శర్మ మెస్సీ స్టయిల్‌లో ట్రోఫీని అందుకున్న క్షణాలు ఇంకా మనసునుంచి చెరిగిపోక ముందే మరో టి20 వరల్డ్ కప్ వచ్చేసింది. ఈ సారి డిఫెండింగ్ చాంపియన్‌గా, అదీ సొంతగడ్డపై బరిలోకి దిగుతుండటం ఇప్పటికే బలంగా ఉన్న భారత జట్టు బలాన్ని రెట్టింపు చేసింది. ఈ ఏడాది క్రికెట్ అభిమానులను ఎక్కువగా అలరించే అవకాశం ఉన్న టి20 వరల్డ్ కప్‌కు భారత్‌తో పాటు శ్రీలంక ఆతిథ్యం ఇస్తోంది. గతంలో తరహాలోనే 20 జట్లు టోర్నీలో బరిలోకి దిగుతున్నాయి. ముంబై, ఢిల్లీ, చెన్నై, కోల్‌కతాలతో పాటు ఫైనల్ జరిగే అహ్మదాబాద్ కూడా మన దేశంలో వేదికలుగా ఉన్నాయి. 2024 వరల్డ్ కప్‌తో పోలిస్తే రోహిత్, కోహ్లిలాంటి స్టార్లు ఈ టోర్నీలో కనిపించరు కానీ అభిషేక్, తిలక్‌లాంటి యువ ఆటగాళ్లు సత్తా చాటేందుకు సిద్ధంగా ఉన్నారు. తొలిసారి ఇటలీ జట్టు వరల్డ్ కప్ ఆడే అవకాశం దక్కించుకోవడం విశేషం. ఇప్పటి వరకు జరిగిన 9 టి20 వరల్డ్ కప్‌లలో భారత్, వెస్టిండీస్, ఇంగ్లండ్ రెండేసి సార్లు విజేతలుగా నిలవగా... పాకిస్తాన్, శ్రీలంక, ఆస్ట్రేలియా ఒక్కో టైటిల్ గెలిచాయి.

### మహిళల టి20 వరల్డ్ కప్

**12 జూన్-5 జులై**

**(వేదిక: ఇంగ్లండ్)**

తొలిసారి వన్డే వరల్డ్ కప్ గెలిచి శిఖరాన నిలిచిన ఉత్సాహంలో ఉన్న భారత మహిళల జట్టు ఈ సారి టి20 వరల్డ్ కప్‌పై గురి పెట్టింది. 2020లో జరిగిన టోర్నీలో అత్యుత్తమంగా రన్నరప్‌గా నిలిచిన భారత జట్టు మిగతా 8 ప్రయత్నాల్లోనూ పేలవ ప్రదర్శనతో విఫలమైంది. అయితే ఇటీవల జట్టులో వచ్చిన మార్పులు, టి20 స్పెషలిస్ట్‌ల ప్రదర్శన మన టీమ్‌లో ఆశలు పెంచుతున్నాయి. దానికి తగినట్లుగా ఇప్పటినుంచి వరల్డ్ కప్ కోసం జట్టు సన్నాహకాలు కొనసాగుతున్నాయి. 2009లో తొలి టోర్నీని నిర్వహించిన తర్వాత ఇప్పుడు మరోసారి ఇంగ్లండ్ ఈ మెగా ఈవెంట్‌కు ఆతిథ్యం ఇస్తోంది. ప్రతిష్టాత్మక లార్డ్స్ మైదానంలో ఫైనల్ నిర్వహిస్తారు. టి20 వరల్డ్ కప్‌లో ఆస్ట్రేలియా ఏకంగా 6 సార్లు విజేతగా నిలవగా...ఇంగ్లండ్, న్యూజిలాండ్, వెస్టిండీస్ ఒక్కో సారి ట్రోఫీని అందుకున్నాయి. న్యూజిలాండ్ డిఫెండింగ్ చాంపియన్.

### పురుషుల అండర్-19 వరల్డ్ కప్

**15 జనవరి-6 ఫిబ్రవరి**

**(వేదిక: జింబాబ్వే, నమీబియా)**

యువ క్రికెటర్లు చెలరేగి భవిష్యత్తులో సీనియర్ జట్టుకు ప్రమోట్ అయ్యేందుకు అండర్-19 ప్రపంచ కప్ చక్కటి అవకాశం కల్పిస్తోంది. భారత జట్టులో అలాంటి యువ ఆటగాళ్లకు కొదవ లేదు. తమ ప్రతిభతో ఐపీఎల్‌లో ఇప్పటికే గుర్తింపు తెచ్చుకున్న వైభవ్ సూర్యవంశీ, ఆయుశ్ మాత్రే, భారత జట్టుకు వరల్డ్ కప్ అందించేందుకు అండర్-19 స్థాయిలో బరిలోకి దిగుతున్నారు. కొత్త ఏడాదిలో అన్నింటికంటే ముందుగా క్రికెట్ అభిమానులకు అలరించే సిద్ధమైన ఈ కుర్రాళ్ల పోరులో మొత్తం 16 టీమ్‌లు బరిలోకి దిగుతున్నాయి. 2024లో టైటిల్ సాధించిన ఆస్ట్రేలియా డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగుతుండగా... ఫైనల్లో ఓడిన భారత్ రన్నరప్‌గా నిలిచింది. అయితే మొత్తం 15 సార్లు జరిగిన అండర్-19 వరల్డ్ కప్‌లో 5 సార్లు కప్ గెలుచుకొని భారత్ తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించింది.

### ఆసియా క్రీడలు

**19 సెప్టెంబర్-4 అక్టోబర్**

**(వేదిక: నగోయా, జపాన్)**



కామన్వెల్త్ గేమ్స్ ముగిసిన రెండు నెలల లోపే మన భారత క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు ఆసియా గేమ్స్ రూపంలో మరో అవకాశం దక్కుతోంది. ముఖ్యంగా అథ్లెటిక్స్ విభాగంలో ఆసియా క్రీడల్లో సుదీర్ఘ కాలంగా భారత్ బలమైన ముద్ర వేసింది. కోవిడ్ కారణంగా ఏడాది కాలం వాయిదా పడటంతో 2022లో జరగాల్సిన గేమ్స్‌ను 2023లో నిర్వహించారు. ఇప్పుడు మళ్లీ నాలుగేళ్ల ఈవెంట్‌గా షెడ్యూల్ ప్రకారం 2026లో నిర్వహిస్తున్నారు. జపాన్‌లోని నగోయా నగరం ప్రధాన వేదిక కాగా, ఐచి రాష్ట్రంలోని ఇతర వేదికల్లో కూడా పోటీలు జరుగుతాయి. 41 క్రీడాంశాల్లో కలిపి 45 దేశాల నుంచి సుమారు 15 వేల మంది అథ్లెట్లు పాల్గొనే అవకాశం ఉంది. ఆసియా క్రీడలను జపాన్ నిర్వహించడం ఇది మూడో సారి. 2023 ఏషియాడ్‌లో 28 స్వరా?లు సహా 106 పతకాలు నెగ్గిన భారత్ నాలుగో స్థానంలో నిలిచింది.

### 'ఫిఫా' వరల్డ్ కప్

**12 జూన్-20 జులై**

**(వేదిక: అమెరికా, కెనడా, మెక్సికో)**

ప్రపంచవ్యాప్తంగా ఫుట్‌బాల్ అభిమానులను అలరించేందుకు ఈ ఏడాది వరల్డ్ కప్ వచ్చేసింది. మూడు దేశాలు కలిసి టోర్నీని నిర్వహిస్తుండటం ఇదే మొదటిసారి కాగా, మొత్తం 16 వేదికల్లో మ్యాచ్‌లు జరుగుతాయి. 'ఫిఫా' వరల్డ్ కప్ చరిత్రలో 2022 వరకు 32 జట్లతోనే టోర్నమెంట్‌ను నిర్వహించగా... తొలిసారి 48 జట్లు బరిలోకి దిగుతుండటం ఈ సారి అన్నింటికంటే పెద్ద విశేషం. కేప్ వెర్డె, క్యురాకో, జోర్డాన్, ఉజ్బెకిస్తాన్ తొలిసారి ప్రపంచ కప్ ఆడనున్నాయి. అర్జెంటీనా డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగుతోంది. ప్రపంచ ఫుట్‌బాల్ చరిత్రలో దిగ్గజ స్థాయి ఆటగాళ్లుగా గుర్తింపు పొందిన లయోనల్ మెస్సీ, క్రిస్టియానో రొనాల్డో చివరి సారిగా వరల్డ్ కప్ బరిలోకి దిగి అభిమానులను అలరించేందుకు సిద్ధమయ్యారు. 2026 వరల్డ్ కప్ మ్యాచ్‌లను మైదానంలో చూసేందుకు దాదాపు 70 లక్షల టికెట్లు అందుబాటులో ఉండగా...తొలి 15 రోజుల్లోనే 15 కోట్లకు పైగా టికెట్ దరఖాస్తులు రావడం ఈ టోర్నీ స్థాయికి చూపిస్తోంది. ఎప్పటిలాగే భారత్ మాత్రం ప్రపంచకప్ టోర్నీలో కనిపించదు. ఆసియా నుంచి క్వాలిఫై అయ్యేందుకు 9 జట్లకు అవకాశం ఉండగా... అతి పేలవమైన ఆటతో భారత్ అర్హతకు సుదూరంగా ఉండిపోయింది.

### వరల్డ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్

**ఆగస్టు 17-23**

**(వేదిక: న్యూఢిల్లీ)**

బ్యాడ్మింటన్‌లో గత కొన్నేళ్లుగా తమదైన ముద్ర వేసిన భారత్ రెండో సారి వరల్డ్ చాంపియన్‌షిప్‌కు ఆతిథ్యం ఇవ్వనుంది. ప్రపంచ టాప్ షట్లర్లంతా పాల్గొనే ఈ మెగా ఈవెంట్ ఢిల్లీలో జరుగుతుంది. గతంలో భారత్‌లో ఒకే ఒకసారి వరల్డ్ చాంపియన్‌షిప్ (2009లో హైదరాబాద్‌లో) జరిగింది. వాస్తవానికి 2023లో భారత్ సుదిర్మన్ కప్‌ను నిర్వహించాల్సి ఉండగా... కోవిడ్ కారణంగా ఏర్పడిన పరిస్థితుల నేపథ్యంలో పలు వేదికల్లో మార్పులు జరిగాయి. ఈ క్రమంలో భారత్‌కు వరల్డ్ చాంపియన్‌షిప్ అవకాశం దక్కింది. 2025లో పారిస్‌లో జరిగిన ఈ ఈవెంట్‌లో భారత్ తరఫున సాత్విక్-చిరాగ్ కాంస్యపతకం గెలుచుకున్నారు. స్వదేశంలో మన ఆటగాళ్లు ఈ సారి మరింత మెరుగైన ప్రదర్శన కనబర్చే అవకాశం ఉంది.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620